02-09Pg1exHMNWJQE GNT_02-09Pg1exHMNWJQE.qxd 9/2/2025 12:31 AM Page 1

సాహితీ గతి సంరంభంపై వెలుగు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు

fb.com/vaartha Digital

షాంఘై సహకార సదస్సులో నెగ్గిన భారత్ పంతం
రష్యా చమురు కొనుగోళ్లలో ఉల్లంఘనలు లేవు: భారత్ 9

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-9-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 212 పేజీలు: 12 వెల: 6.50

## భూ విలయం!



సోమవారం అఫ్ఘానిస్థాన్‌లోని కునార్ ప్రాంతంలో పెను భూకంపం ధాటికి ఇళ్లు నేలమట్టమైన దృశ్యం

## అఫ్ఘాన్‌లో తీవ్ర భూకంపం

- మృతులు 800మంది పైనే
- 3 వేల మందికి పైగా గాయాలు
- పలు గ్రామాల్లో ఇళ్లు నేలమట్టం
- నాలుగు ప్రావిన్స్‌లకు భారీ నష్టం
- తీవ్ర సంక్షోభానికి గురైన అఫ్ఘాన్‌ను ఆదుకుంటాం: ప్రధాని మోడీ

**కాబూల్,సెప్టెంబరు 1:** అఫ్ఘానిస్థాన్‌లో ఘోర ప్రకృతి విపత్తు సంభవించింది. గంటల వ్యవధిలో ఐదుసార్లు భూకంపం రావడంతో భారీగా ప్రాననష్టం సంభవించింది. ఆదివారం రాత్రి 11.47 గంటల ప్రాంతంలో పాకిస్థాన్ సరి హద్దుల్లో ఉన్న కునార్ ప్రావిన్స్‌లో 6.0 తీవ్రతతో భారీ భూకంపం వచ్చింది. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలా బాద్‌కు 27 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నదని ఎన్‌సీఎస్ వెల్లడించింది. దీంతో కునార్, లాఘ్ మన్ ప్రావిన్సుల్లో భూ ప్రకంపనలు సంభవించాయి. చాలా చోట్ల భవనాలు కుప్పకూలిపోయాయి. దీంతో ఇప్పటి వరకు 800 మందికి పైగా మరణించారని మరో



>>2



భూకంపంలో తీవ్రంగా గాయపడినవారిని ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

# ప్రజారోగ్యానికి 'సంజీవని'

## బిల్ గేట్స్, టిసిఎస్ సహకారంతో కొత్తపథకం

## మూడేళ్లలో గాలేరు-నగరి పూర్తి

## ప్రజల అండదండలతో 30యేళ్ల సేవ చేశా

## నా బలం, బలగం ప్రజలే: సిఎం చంద్రబాబు

**రాజంపేట, సెప్టెంబరు1 ప్రభాతవార్త:** రామాయణంలో లక్ష్మణుడు స్పృహతప్పి పడిపోతే సంజీవని మొక్క తెస్తేనే బతుకుతాడని చెప్పారు. హనుమంతుడు సంజీవని మొక్క ఏదో తెలియక ఏకంగా పర్వతాన్ని తెచ్చాడు. సంజీవని మొక్కతో వైద్యం చేస్తే లక్ష్మణుడు బతికాడు. నేను కూడా రాష్ట్రంలో ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం బిల్ గేట్స్, టిసిఎస్ సహకారంతో సంజీవని పథకాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సంజీవని పథకం సక్సెస్ అయితే రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి డోకా ఉండదు. తన జీవితంలో ఈ పథకం మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోతుందని ఇంతకంటే జీవితంలో ఇంకేమి కోరుకోనని పేర్కొన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం బోయినపల్లిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ నా బలం, బలగం ప్రజలే అన్నారు. రాష్ట్ర ప్రజల అండదండలతోనే సీఎంగా 30 ఏళ్లసేవ చేయగలిగానన్నారు. తన రాజకీయ జీవి తంలో నేను ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదు. రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు అందించాలనేదే నా ఆశయం అన్నారు. పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే మా లక్ష్యం. అభివృద్ధి జరగాలి, ఆదాయం పెరగాలి.సంపద సృష్టించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తేనే మార్పులు వస్తాయి. రాయలసీమ ఇకనుంచి రాళ్లసీమ కాదు.రతనాల సీమ సంపద సృష్టించడం చేతనైతే సంక్షేమ పథకాలు అమలు చేయ వచ్చు. అప్పులు చేసిన ఏ కుటుంబం కూడా బాగుపడదు. జగన్ ఐదేళ్ల పాలనలో 10లక్షల కోట్లు అప్పుచేసి వెళ్ళాడు. ఆదాయం పెంచుకున్నప్పుడే జీవితాల్లో మార్పుసాధ్యం. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు. ఉన్నతవిద్య, ఉపాధి, వ్యాపారాల కోసం విదేశాలకు వెళ్తున్నారు. రాష్ట్ర విభజన మనకు తర్వాత అనేక కష్టాలు వచ్చాయి 2014-19 మధ్య దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధిని చేసి చూపించామన్నారు. వైసిపి వచ్చి విధ్వంసం సృష్టించింది. నేను నిలబెట్టడం, ఎవడో ఒకడు వచ్చి పడగొడుతున్నారు. ఇక ఇలా కొనసాగకూడదు. ప్రజల్లో మార్పు రావాలి. పనిచేసేవారికి అండగా నిలవాలి. మంచి ప్రభుత్వం ఏదో తెలుసుకోవాలి. మంచిని మంచి అనాలి. చెడును చెడు అనాలి. తప్పు చేస్తే ఉపేక్షించకూడదు.అప్పుడే ప్రజలకు మేలు జరుగుతుంది. రాష్ట్రంలో మరొకసారి విధ్వంసం,అరాచకాలు చేసే ప్రభుత్వం రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలదే అన్నారు. ప్రజల కోసమే జనసేన, బిజెపిలతో చేతులు కలిపి రాష్ట్ర పునర్ నిర్మాణానికి ప్రతిన పూనామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మళ్లీ స్వేచ్ఛ వచ్చింది.మొన్నటి ఎన్నికల్లో ప్రజలు కూడా ఎంతో విజ్ఞత చూపించారు.దేశాభివృద్ధికి ప్రధాని మోడీ అనేక సంస్కరణలు తెస్తున్నారు. దేశాభివృద్ధిలో మన రాష్ట్రం కీలకపాత్ర పోషించాలి.గత పాలకులు అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నారు.మా పార్టీ ఎప్పుడూ ప్రజల కోసమే అధికారం ఉపయోగిస్తోంది. గత పాలకులు రాయలసీమలో రక్తంపారించారు. మేం వచ్చాక రాయలసీమలో సాగునీరు పారిస్తున్నాం.ఆడవాళ్లపై అఘాయిత్యాలు చేస్తే అదే మీకు చివరిరోజు అవుతుందని హెచ్చరించారు. కష్టాల్లో ఉన్న మామిడి రైతులను మేం ఆదుకున్నాం. కిలోకు నాలుగు రూపాయలు సబ్సిడీ ఇచ్చాం. అయితే మామిడికాయలు రోడ్డుపై పోసి వైసీపీ నేతలు డ్రామాలు ఆడారనిమండిపడ్డారు. మూడేళ్లలో గాలేరు నగరి ప్రాజెక్టును కడప, రాజంపేట



సోమవారం బోయినపల్లి ప్రజావేదిక సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

>>2

# కేన్సర్ రహిత రాష్ట్రం చేస్తాం

## విశాఖ కెజిహెచ్‌లో అత్యాధునిక వైద్య పరికరాలను ప్రారంభించిన మంత్రి సత్యకుమార్

## కర్నూలులో కేన్సర్ చికిత్సకు ప్రత్యేక చర్యలు

## వైద్యులు గిరిజన ప్రాంతాల్లో పనిచేయడానికి సిద్ధంగా ఉండాలి

**విశాఖపట్టం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌ను క్యాన్సర్ రహిత రాష్ట్రంగా మార్చటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. దానిలో భాగంగానే విశాఖలోని కేజీహెచ్ తో పాటు రాష్ట్రంలోని పలు ఆసుపత్రుల్లో అభివృద్ధి చర్యలు చేపడుతున్నామని, నిధులు కేటాయిస్తున్నామని, వైద్యులను, సిబ్బందిని నియమిస్తున్నామని పేర్కొన్నారు. కేజీహెచ్ క్యాన్సర్ చికిత్సా కేంద్రంలో సుమారు రూ.42 కోట్లతో సమ కూర్చిన అధునాతన వైద్య పరికరాలను, స్క్రీనింగ్ యంత్రాలను ఆయన సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. వాటిలో లీనియర్ యాక్సిలరేటర్ (రూ.25 కోట్లు), సిటీ సిమ్యులేటర్ (రూ.9.5 కోట్లు), బ్రాకీథెరపీ (రూ.7.5 కోట్లు) ఉన్నాయి. దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, డీఎంఈ డా. రఘునందన్, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. ఐ.వాణి, అడ్మినిస్ట్రేటర్ బీవీ రమణ, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. సంధ్యాదేవి, సీఎస్ ఆర్ ఎంవో డా. శ్రీహరి, ఆంకాలజీ విభాగం వైద్యాధికారులు డా.ఎం. శ్రీనివాస్, డా. శిల్ప, పాండురంగా కుమారి భాగస్వామ్యమయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ పలు అంశాలపై మీడియాతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందించేందుకు గాను రూ.45కోట్లతో, లీనియర్ యాక్సిలరేటర్, హెచ్.డి.ఆర్. బ్రాకీథెరపీ, సిటీ సిమ్యులేటర్లను అందుబాటు లోకి తీసుకొచ్చామన్నారు. దీంతో సర్జికల్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ విభాగాలలో సేవలు అందుతాయని, ఇప్పటి వరకు ఇక్కడ సరైన సదుపాయాలు లేకపోవడం వల్ల, క్యాన్సర్ రోగులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సి



సోమవారం కెజిహెచ్‌లో అత్యాధునిక కేన్సర్ వైద్యపరికరాలను ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్

>>2

## ఇక స్వచ్ఛాంధ్ర అవార్డులు ప్రదానం

## ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** పరిసరాల పరిశుభ్రత,చెత్త రీసైకిలింగ్ తదితరంశాల్లో ప్రజల్లో చైతన్యం పెంచేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధం అయ్యింది. స్వచ్ఛాంధ్ర పేరుతో ఇప్పటికే నగరాలు, పట్టణాలు, గ్రామాలను శుభ్రంగా మార్చే పనిలో ప్రభుత్వం ఉంది.ఈ క్రమంలో ఇప్పుడు స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలోస్వచ్ఛాంధ్ర ఆవార్డులు ప్రధానం చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యంపై శాఖల వారీగా తీసుకన్న రిపోర్టులు ఆధారంగా అవార్డుల ఎంపిక ఉటుందని ప్రభుత్వం ప్రకటించింది. 13 కేటగిరిలలో అవార్డులు ఇవ్వనున్నట్లు చెప్పుకొచ్చింది. ఎన్జీవోలు, స్వచ్ఛ రెసిడెన్సియల్ స్కూళ్లను గుర్తించి జిల్లా కలెక్టర్ నామినేషన్ మీద అవార్డులు అందజేస్తారని చెప్పింది. రాష్ట్ర స్థాయిలో 52అవార్డులు, జిల్లా స్థాయిలో 1421అవార్డులు అందించాలని భావిస్తున్నట్లు వివరించింది. స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను అక్టోబర్ 2న నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. అవార్డుల ప్రధానానికి, ఎంపికకు నోడల్ ఏజెన్సిగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఉంటుందని వెల్లడించారు.

# వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్తు

## పిఎం కుసుమ్ మొదటి దశలో 3లక్షల కనెక్షన్లు

## మినీ సౌర ప్రాజెక్టులతో రూ.81 కోట్లు ఆదా: సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ పంపుసెట్లు సౌరవిద్యుత్తు కనెక్షన్లు ఇస్తామని ఏపీ చంద్రబాబు ప్రకటించారు. దీని వలన ఇంధన ఆదాతో పాటు మిగులు సౌరవిద్యుత్తును ఉత్పత్తి చేసారు.ఈ దిశలో రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలన్నది సీఎం చంద్రబాబు ఇంధన శాఖకు ఆదేశాలు ఇచ్చారు. సీఎం ఆదేశాలను అనుసరించి పీఎం కుసుమ్ పథకం రెండో దశను 4 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు అమలు చేయాలని ఇంధన శాఖ నిర్ణయించింది. దీని ప్రతిపాదనను అధికారులు కేంద్రానికి పంపారు. పీఎం కుసుమ్ మొదటి దశలో 3 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఫీడర్ స్థాయిలో మినీ సౌర ప్రాజెక్టుల ఏర్పాటుకు ఇప్పటికే అధికారులు టెండరు ప్రక్రియను పూర్తి చేశారు. సంప్రదింపుల తర్వాత యూనిట్ తక్కువ ధరకు ఇచ్చేందుకు అంగీకరించిన కాంట్రాక్టర్లుకు అధికారులు ఎల్‌వోఏ ఇచ్చారు. మూడు డిస్కంల పరిధిలో కలిపి ఒక యూనిట్‌కు సగటున

>>2



సోమవారం టియాంగ్‌జిన్‌లో షాంఘై సదస్సుకు చైనా, రష్యా అధినేతలు జిన్‌పింగ్, పుతిన్‌తో కలిసి వస్తున్న ప్రధాని మోడీ

# ప్రపంచ పురోగతికి జిన్‌పింగ్ పంచ సూత్రాలు

## షాంఘై సదస్సుకు హాజరైన ప్రధాని మోడీ, రష్యా అధ్యక్షుడు పుతిన్

## మానవత్వ భవిష్యత్తుకోసం అన్ని దేశాలతో కలిసి పనిచేస్తామన్న చైనా అధ్యక్షుడు

**తియాంజిన్, సెప్టెంబరు 1:** షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ మాట్లాడారు. గ్లోబల్ గవర్నెన్స్ ఇన్సియేటివ్ కోసం ఆయన ప్రతిపాదన చేశారు. చైనాలోని తియాంజిన్‌లో ఎస్‌సిఒ సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా పరిపాలనా వ్యవస్థను సమాంతరంగా చేసేందుకు అన్ని దేశాలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు

>>2

# తొలి ఐబిఎం క్వాంటం కంప్యూటర్‌కు గ్రీన్ సిగ్నల్

## ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ఏక్యూసీసీ)లో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (AP Government) ఉత్తర్వులు జారీచేసింది. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుపై ఇప్పటికే 50 ఎకరాలు కేటాయించింది సీఆర్డీఏ. ప్రభుత్వ సంస్థగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ఏక్యూసీసీ) ఏర్పాటు చేసింది వివిధ రంగాల్లో పరిశోధనలు, యూనివర్సిటీలు, స్టార్టప్‌లు, పరిశ్రమలు వినియోగించుకునేందుకు వీలుగా క్వాంటం వ్యాలీ సేవలు ఉండనున్నాయి. 2 వేల చదరపు అడుగుల్లో 133 క్యూబిట్, 5కే గేట్స్ క్వాంటం కంప్యూటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది ఐబీఎం సంస్థ. భద్రమైన నెట్‌వర్కింగ్, అధునాతన కూలింగ్ వ్యవస్థ, నిరంతర విద్యుత్ సరఫరాను క్వాంటం వ్యాలీకి అందించనుంది ఏపీ ప్రభుత్వం. చదరపు అడుగుకు రూ.30కే అద్దె చెల్లించే ప్రాతిపదికన రాయితీపై ఐబీఎం సంస్థకు కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి బదులుగా నాలు

>>2



## విజయవాడ ట్రాఫిక్‌కు 'అస్త్రం' యాప్

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ వాసులునిత్యం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు చెక్‌ట్రాఫిక్ జామ్ పెట్టే దిశలో పోలీసు యంత్రాంగ చర్యలు చేపట్టింది. ట్రాఫిక్ చట్రంలో చిక్కుకున్నాక బయటకు వచ్చి వేరే మార్గంలో గమ్యస్థానం చేరాలన్నా సాధ్యంకాని పరిస్థితి. ఈ

>>2

# హైడ్రా తరహాలో ఆపరేషన్ 'స్వర్ణ'




## నదికి ఇరువైపులా అక్రమకట్టడాలు, కబ్జాలను తొలగిస్తాం

## తుడ నిధులు రూ.270కోట్లు ఎంపిడిఒ ఖాతాలకు మళ్లించి వైసిపి దోపిడీ

## వందరోజుల పాలనపై తుడ ఛైర్మన్ దివాకర్‌రెడ్డి

**తిరుపతి,సెప్టెంబరు 1ప్రభాత వార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ మహానగరం తరహాలో తిరుపతిజిల్లాలో ప్రధా నమైన 'స్వర్ణముఖినది' ప్రక్షాళనకు ఆపరేషన్ స్వర్ణ చేపడు తున్నామని తిరుపతి పట్టణా భివృద్ధి సంస్థ(తుడ)ఛైర్మన్ సి. దివాకర్‌రెడ్డి సంచలన నిర్ణయం వెల్లడించారు. తిరుపతి రూరల్ తొండవాడ నుండి శ్రీకాళహస్తి వరకు పవిత్రస్వర్ణముఖి నది పరిరక్షణకు కొత్త జిఒ తీసుకు వచ్చామన్నారు. ఆపరేషన్ స్వర్ణ తో నదికి పూర్వవైభవం తీసుకువస్తామని తెలిపారు. 130కిలోమీటర్లు పొడవున్న స్వర్ణముఖి వెంబడి గత వైసిపి హయాంలో భారీగా ఆక్రమణలు జరిగాయని వ్యాఖ్యానించారు. నదికి ఇరువైపులా భూములు కబ్జాచేసి అమ్మే శారని ఆరోపించారు. వంకలు, చెరువులను తప్పుడు పత్రాలు సృష్టించి దోచుకు న్నారన్నారు.గత వైసిపి పాలకమండలి ఐదేళ్ళలో తుడ నిధులు 270కోట్లు రూపాయలు ఎంపిడిఒ ఖాతాలకు మళ్ళించి దోచుకున్నారని పేర్కొన్నారు. 'ఆపరేషన్ స్వర్ణ' పేరుతో చేపడుతున్నప్రక్షాళన అభివృద్ధిపై,తుడ ఛైర్మన్‌గా వందరోజుల పరిపాలనపై సోమవారం ఉదయం ఛైర్మన్ సి.దివాకర్ రెడ్డి

>>2

# ఎపి బార్ లైసెన్స్‌కు మరో నోటిఫికేషన్

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లాలో బార్ల కేటాయింపు తొలి దశ ముగిసింది. ఇటీవల నిర్వహించిన డ్రాలో అధికారులు మొత్తం 130 బార్లకు గాను 62 బార్లను కేటాయించారు. అధిక ఫీజులు, మద్యం దుకాణాలతో పోటీ కారణంగా తీసుకునేందుకు చాలా మంది వెనకడుగు వేశారు. కేవలం 62 బార్ల మాత్రమే లాటరీ ద్వారా డ్రా తీశారు. మద్యం వ్యాపారులు ఒకరితో ఒకరు చేతులు కలిపి సిండికేట్ అయ్యారు.దాంతో అనుకున్నంతగా బార్ లైసెన్స్ లాటరీ ప్రక్రియకు అనుకున్నంత స్పందన రాలేదు.గవర్నర్‌పేట కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డులోని ఒక హోటల్‌లో బార్ల మేనేజర్లు గతవారం సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పోటీ చేయడం లాభ దాయకం కాదని వారు అంగీకరించారు. దీని కారణంగా 57 బార్లకు

>>2

02-09pg2exHMNWJQE 2ND_02-09pg2exHMNWJQE.qxd 9/2/2025 12:33 AM Page 1





సోమవారం గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును మర్యాదపూర్వకంగా కలిసిన పోలీసు అధికారి

## పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు

**విజయనగరం, సెప్టెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారిని గోవా రాష్ట్ర గవర్నర్,ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు సోమవారం సందర్శించుకున్నారు. గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన అశోక్‌గజపతి, అమ్మవారిని సతీసమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అధికారులు అధికార లాంఛనాలతో స్వాగతం పలికారు. పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం పలికి, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం అశోక్ గజపతిరాజును పలువురు ఉన్నతాధికారులు కలిశారు.

# కేన్సర్ రహిత రాష్ట్రం చేస్తాం

>> వచ్చేదని, ఇక నుంచి కేజీహెచ్ లో ఆధునిక చికిత్సలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. కేజీహెచ్ తో పాటు రాష్ట్రంలోని కర్నూలులో కూడా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, దీనికి గాను కేంద్రం ఇప్పటికే నిధులు కూడా కేటా యించిందని వివరించారు. క్యాన్సర్ లక్షణాలున్న వారిని గుర్తిచ్చేందుకు తరలో ప్రత్యేక సర్వే చేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ ఒక పెద్ద సవాలుగా మారిందని, 2022 ఐసీఎంఆర్ సర్వే ప్రకారం భారతదేశంలో 15 లక్షల కొత్త కేసులు నమోదయ్యాయని, 8.84 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని మంత్రి వెల్లడించారు. డబ్ల్యూ.హెచ్.వో. గణాంకాల (2022) ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 73వేల మంది క్యాన్సర్ బారిన పడ్డారని వివరించారు. దేశంలో రోజుకు 16వేల మంది క్యాన్సర్ వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని విచారం వ్యక్తం చేశారు. దీన్ని ఎదుర్కొనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తరఫున క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేశామని, ప్రధాని మోదీ ఆధ్వర్యంలో కర్నూలులో సమగ్ర క్యాన్సర్ చికిత్సా కేంద్రం ఏర్పాటు చేసుందుకు గతంలో నిధులు కేటాయించామని ఉద్ఘాటించారు.

**క్యాన్సర్ వల్ల ముగ్గురు కుటుంబ సభ్యులను కోల్పోయాను:** క్యాన్సర్ మహమ్మారి వల్ల మా కుంటుంబంలో ముగ్గురు వ్యక్తులను కోల్పోయానని వైద్య కళాశాల సెంటినరీ భవనంలో వైద్య విద్యార్థులు, వైద్యులతో జరిగిన మీట్ గ్రీట్ సమావేశంలో మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. అమ్మ, సోదరుడు, అక్క వేరువేరు సమయాల్లో ప్రాణాలు విడిచారని వివరించారు. ఈ ఘటనలు నన్నెంతగానో కలచివేశాయని, అందుకే క్యాన్సర్ మహమ్మారిపై ప్రజా ప్రతినిధిగా పోరాటం చేస్తున్నాని అన్నారు. ఈ రంగంలో నిష్ణాతులను తయారు చేసుందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకెళ్తామని, వైద్యులు, సిబ్బందికి సర్వేపై ప్రత్యేక శిక్షణా తరగతుల్ని నిర్వహిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. అయితే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించటంలో క్యాన్సర్ను జయించటంలో వైద్యులు, విద్యార్థులు అంకితభావంతో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అలాగే వైద్యులు మైదాన ప్రాంతాలతో పాటు, గ్రామీణ, గిరిజన గ్రామాల్లో కూడా పని చేయడానికి సిద్ధంగా ఉండాలని హితవు పలికారు. రోజువారీ మార్పులు, ఆధునిక పరిజ్ఞానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కొత్త విషయాలను నేర్చుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, విష్ణుకుమార్ రాజు, ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ వైద్య వృత్తి పవిత్రమని, ప్రజలకు నాణ్యమైన సేవ అందించడంలో అంకితభావం అవసరమని పేర్కొన్నారు.కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్ అప్పలరత్నం, ఆంకాలజీ విభాగం వైద్యాధికారులు పి. మాధురి, పవన్ కుమార్, పుష్ప, వైద్య కళాశాల పూర్వ విద్యార్థులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎపి బార్ లైసెన్స్‌కు మరో నోటిఫికేషన్

>>ఒక్కొక్కరే నాలుగేసి దరఖాస్తులు వేసి ఏకగ్రీవంగా పొందారు. అలాగే 5 బార్లకు మాత్రమే లాటరీ తీసి కేటాయించారు. బార్లను పొందిన మేనేజర్లు వెంటనే ప్రాథమిక రుసుములు చెల్లించాల్సి ఉంది. ఆదివారంతో గడువు ముగుస్తుండడంతో చాలా మంది వెంటనే డబ్బులు చెల్లించారు. అయితే 62 బార్లకు గాను 60 మంది ఒక్కొక్కరూ రూ.33 లక్షలు వరకు ప్రభుత్వానికి చెల్లించారు. బార్లు పొందిన వారు రూ.30 లక్షలు బ్యాంకు గ్యారంటీ ఇవ్వాల్సి ఉందని తెలిపారు. దీనికి ఇంకా 15 రోజులు మాత్రమే గడువు ఉండడంతో వాటిని సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.ఎన్టీఆర్ జిల్లాలో 55 బార్లకు ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. వీటికి మరోసారి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వనుంది. ఈ బార్లకు దరఖాస్తులు రాకపోవడంపై అధికారులు దృష్టి సారించారు.గత నెలాఖరులో నిర్వహించిన బార్ల కేటాయింపులో ఒక బార్‌కు రెండు మాత్రమే అప్లికేషన్‌లు రాగా ఒకే ఒక దరఖాస్తు వచ్చిన బార్లు 12 ఉన్నాయి. నిబంధనల ప్రకారం వీటికి లాటరీ తీయలేదు. వీటి కోసం దరఖాస్తుదారులకు మరికొంత గడువు ఇచ్చారు. రెండు దరఖాస్తులే వచ్చిన బార్‌కు మరో రెండు వచ్చాయి. దీంతో దీన్ని కేటాయించేందుకు మార్గం సుగమం అయింది. ఒకే దరఖాస్తు వచ్చిన మూడు బార్లకు కూడా నాలుగేసి దరఖాస్తులు రావడంతో వాటిని కూడా కేటాయిస్తారు. మిగిలిన 9 మందికి కూడా దరఖాస్తులు వస్తే వాటన్నింటినీ కేటాయిస్తామని అధికారులు ప్రకటించారు.

**ఆసక్తి చూపని వ్యాపారులు:** దీని ఫలితంగా సగానికి పైగా బార్లు తెరుచుకోవు. దీంతో లైసెన్స్ రూపంలో వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోతుంది.ఇకరాష్ట్రంలో నేటి నుంచి నూతన బార్ పాలసీ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉదయం 10.00 గంటల నుంచి అర్ధరాత్రి 12.00 గంటల వరకు బార్లు తెరచి ఉండనున్నాయి. ఈ విధానం సోమవారం నుంచి అంటే.. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. దీంతో దేశంలోని అన్ని ముఖ్య నగరాలలో దాదాపుగా ఇదే విధానం అమలు అవుతోంది. దాంతో ఆ యా నగరాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ సైతం చేరినట్లు అయింది.

## విజయవాడ ట్రాఫిక్‌కు 'అస్త్రం' యాప్

>> ఇబ్బందులను తగ్గించేందుకు నగర పోలీసు కమిషనర్ రాజశేఖర్ బాబు ఏఐ ఆధారిత టెలిగ్రామ్ యాప్ ను రూపొందిస్తున్నారు. త్వరలో దీనిని లాంఛనంగా ప్రారంభించనున్నారు. విజయవాడలో రహదారులపై వాహనదారులకు కష్టాలు తప్పటం లేదు. రద్దీ సమయాల్లో రహదార్లపై ట్రాఫిక్ జామ్ తో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పెరిగిన ట్రాఫిక్ కు అనుగుణంగా రోడ్ల విస్తరణ జరగకపోవడం, రోడ్లపై చిరువ్యాపారులు షాపులు పెట్టడం, రోడ్లపైనే వాహనాలు పార్కింగ్ చేయడం వంటి సమస్యలతో విజయవాడ ప్రజలు నిత్యం నరకం చూస్తున్నారు. గంటల తరబడి ట్రాఫిక్‌లో ఇరుక్కొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చోదకుల కష్టాలను తీర్చేందుకు సిటీ పోలీసులు వినూత్న ప్రణాళికను సిద్ధం చేశారు. ఇప్పటివరకు పోలీసు సిబ్బంది మాత్రమే ఉపయోగిస్తున్న ఖిఅస్త్రంఖి అనే ఏఐ టూల్ ఇకపై పౌరులకూ యాప్ రూపంలో అందుబాటులోకి రానుంది.

## జిన్‌పింగ్ పంచ సూత్రాలు

>> జిన్‌పింగ్ తెలిపారు. మానవత్వ భవిష్యత్తు కోసం ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆయన చెప్పారు. జిజిఐ ప్రతిపాదన కోసం ఆయన అయిదు సూత్రాలను తెలిపారు. సార్వభౌమ సమానత్వం కోసం కట్టుబడి ఉండాలన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. బహుళ జాతీయ వాతాన్ని అనుసరించాలన్నారు. ప్రజా కేంద్ర వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. వాస్తవమైన చర్యలను తీసుకోవడంపై ఫోకస్ పెట్టాలని జిన్‌పింగ్ అన్నారు. గ్లోబల్ గవర్నెన్స్ అంశంలో చైనా చేసిన ప్రతిపాదనకు రష్యా మద్దతు తెలిపింది. పక్షపాతం లేనటువంటి ప్రపంచ సుపరిపాలనా వ్యవస్థను రూపొందించే అంశంలో చైనాకు అండగా నిలవనున్నట్లు రష్యా చెప్పింది. ఈ ప్రయత్నంలో చైనాకు సహకరించనున్నట్లు పుతిన్ తెలిపారు. ఎస్‌సీవో సమావేశాలకు ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరయ్యారని, దీని ఆధారంగా అందరికీ నిజమైన ఆసక్తి ఉన్నట్లు అర్థమవుతోందని పుతిన్ పేర్కొన్నారు. 2001లో ఎస్‌సీవో ఏర్పాటు తర్వాత యురేసియన్ దేశాల్లో శాంతి, సామరస్యం వెల్లువిరిసిందన్నారు. గ్లోబల్ గవర్నెన్స్ వ్యవస్థ ఏర్పాటులో ఎస్‌సీవో ముఖ్య భూమిక పోషిస్తుందని ఆశిస్తున్నట్లు పుతిన్ తెలిపారు.

**భారత్‌ను దుమ్మెత్తిపోసిన ట్రంప్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్‌తో తమ దేశ వాణిజ్య సంబంధాల నేపథ్యంలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం 'ఏకపక్ష విపత్తు'గా మారిందని ఆయన సోమవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా కంపెనీలపై భారత్ అత్యధిక సుంకాలు విధిస్తుండడం, రష్యా నుంచి చమురు, ఆయుధాలు కొనుగోలు చేయడం వంటి అంశాలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలోని తియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లతో భారత ప్రధాని నరేంద్ర మోడీ సమావేశమైన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్ వేదికగా ఆయన భారత్‌పై విరుచుకుపడ్డారు. దశాబ్దాలుగా ఇలాంటి ఒక వైపు వాణిజ్యం కొనసాగుతోందని ట్రంప్ ఆరోపించారు. భారత్ మనకు భారీగా సరుకులు అమ్ముతుంది, కానీ మనం వారికి చాలా తక్కువగా విక్రయిస్తున్నాం. ఇది పూర్తిగా ఒకవైపు బంధం అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలను భారత్ విధిస్తోందని, దీనివల్ల అమెరికా కంపెనీలు భారత మార్కెట్‌లో నిలదొక్కుకోలేకపోతున్నాయని ఆయన విమర్శించారు. అమెరికా నుంచి కాకుండా రష్యా నుంచి భారత్ తన చమురు, సైనిక అవసరాలను తీర్చుకోవడంపై కూడా ట్రంప్ మండిపడ్డారు.

# అఫ్ఘాన్‌లో తీవ్ర భూకంపం

>> 3000 మందికిపైగా గాయపడ్డారని తాలిబన్ ప్రభుత్వం ప్రకటించింది. భూకంపం ప్రభావం కునార్ ప్రావిన్స్‌లో అత్యధికంగా ఉన్నది. మృతుల్లో 610 మంది ఈ ప్రావిన్స్‌కు చెందినవారే ఉన్నారు. నంగర్హార్ ప్రావిన్స్‌లో 12 మంది ఉన్నారని అధికారులు తెలిపారు. ఎనిమిది కిలోమీటర్ల లోతున కేంద్రీకృతం అయి ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటలప్రాంతంలో భూకంపం సంభవించినట్లు అధికారులు తెలిపారు. ఎక్కువగా కునార్‌ప్రావిన్స్‌కే అపారనష్టం వాటిల్లింది. భూకంపం ధాటికి పలు గ్రామాల్లోని ఇండ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్ఫారీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. విపత్తు ధాటికి కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్సులు తీవ్రంగా నష్టపోయాయన్నారు. ఇండ్లు కూలిపోవడంతో పలు కుటుంబాలు వీధిన పడ్డాయని చెప్పారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉందని, కునార్ ప్రజలకు సహాయం అవసరమని వెల్లడించారు. ప్రతి ఐదు నిమిషాలకు ఒకరు చొప్పున బాధితులు దవాఖానలో చేరుతున్నారని డాక్టర్ ములాదాద్ తెలిపారు. ఆయన కునార్ ప్రావిన్స్ రాజధాని అసదాబాద్‌లో ఉన్న ప్రావిన్సియల్ దవాఖానలో సేవలు అందిస్తున్నారు. ఇప్పటివరకు మహిళలు, చిన్నారులు సహా 188 మంది క్షతగాత్రులు దవాఖానలో చేరారరని వెల్లడించారు. ఇలాంటి పరిస్థితిని గతంలో తామెప్పుడూ చూడలేదని, హాస్పిటల్‌లో అత్యవసర పరిస్థితి విధించామని తెలిపారు. ప్రస్తుతం భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు తెలిపారు. కాగా, గతేడాది అఫ్ఘానిస్థాన్‌లో వరుసగా సంభవించిన భారీ భూకంపాల వల్ల 1000 మందికిపైగా మరణించారు.

**అఫ్ఘాన్‌ను అన్నివిధాలా ఆదుకుంటాం: మోడీ:** తీవ్రస్థాయి భూకంపంతో అన్నివిధాలా నష్టపోయిన అఫ్ఘానిస్తాన్‌ను ఆదుకుంటామని ప్రధానిమోడీ స్పష్టంచేసారు. 800 మందికిపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. విపత్తులో కుటుంబసభ్యులు, సన్నిహితులను కోల్పోయిన వారికి శక్తినివ్వాలని, గాయపడిన వారు సత్వరమే కోలుకోవాలని భగవంతుడినిప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భూకంపధాటికి తీవ్రంగా నష్టపోయిన అఫ్ఘాన్‌కు అనినక్రాల మానవతాసాయం అందించి ఆదేశాన్ని ఆదుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు.

**వందలమంది మృతి ఎంతో కలిచివేసింది...క్రికెటర్ రహ్మనుల్లా:** భూకంపం కారణంగా తమ దేశంలో



భూకంపం ధాటికి కుప్పకూలిన ఇళ్లు

వందలమంది మరణించినట్లు వార్త తెలిసి తాను చలించిపోయానని క్రికెటర్ రహ్మనుల్లా గుర్బాజ్ పోస్టుపెట్టారు. బాధితులకుటుంబాల కోసం ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. గాయపడిన వారు సత్వరమే కోలుకోవాలని ఆకాక్షించారు. క్షతగాత్రులకు సత్వర సాయం అందించేందుకు ప్రభుత్వ ప్రైవేటు రంగాలు ముందుకురావాలని ఆయన కోరారు.

### వారం - వర్జ్యం

**02-09-2025, మంగళవారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,**
**భాద్రపద మాసం, దక్షిణాయణం**
**వర్ష ఋతువు, శుక్లపక్షం**
దశమి రా.3.51
మూల రా.9.47
వర్జ్యం : ఉ.7.54-ఉ.9.35
దు.ఉ.8.24-9.14, 2) రా.11.19-12.09
శుభసమయం:ఉ.6.15-7.00, సా.4.30-5.15
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** ఇంటాబయటా అనుకూల వాతావరణం నెలకొంటుంది. నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**వృషభం:** ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు. అనుకోని ఆహ్వానాలు అందుకుంటారు.

**మిథునం:** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**సింహం:**భూములు, ఇల్లు కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కన్య :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ఋణాలు తీరుస్తారు.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. చర్చా గోష్ఠులలో పాల్గొంటారు.

**వృశ్చికం:**సకుటుంబంగా వివాహాది శుభకార్యాలకు హాజరవుతారు. బంధువుల కలయిక.

**ధనుస్సు:** ఎక్కువ అనుకూల వాతావరణం నెలకొని ఉండటం ఆనందానికి కారణం అవుతుంది.

**మకరం:** ఉద్యోగంలో నూతన బాధ్యతలు స్వీకరిస్తారు. ఇంటా బయట ప్రోత్సాహం.

**కుంభం:**ఇంటి యందు జరిగే శుభకార్యాలలో స్వల్ప విభేదాలు తలెత్తే సూచన.

**మీనం :** ముఖ్య విషయాలలో పెద్దల సలహాలు తీసుకుంటారు. క్రీడారంగం యందు ఆసక్తి కలిగియుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వ్యవసాయ పంపుసెట్లకు సౌరవిద్యుత్తు

>> రూ.3.17 చొప్పున గుత్తేదారులు కోట్ చేశారు. ప్రస్తుతం ఆ కనెక్షన్లకు ఉచిత విద్యుత్ పథకం కింద ప్రభుత్వం రాయితీగా చెల్లించే మొత్తంతో పోలిస్తే మినీ సౌర ప్రాజెక్టుల ద్వారా వచ్చే విద్యుత్ తీసుకోవడం వల్ల ప్రతీ సంవత్సరం రూ.81 కోట్లు ఆదా అవుతుందని అధికారులు లెక్కించారు.

పీపీఏ వ్యవధిలో 25 సంవత్సరాల్లో రూ.2,035 కోట్లు ఆదా అవుతుందని అంచనా. మూడు డిస్కంలలోనూ కలిపి 1,162.80 మెగా వాట్ల విద్యుత్ అందుబాటులోకి రానుంది. రెండో దశ ప్రాజెక్టును 2026 నుంచి కేంద్రం అమలు చేయనుంది. వీటి ద్వారా 2027- 28 నుంచి విద్యుత్ అందుబాటులోకి రానుందని వెల్లడించారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందం అమలులో ఉండే 25 సంవత్సరాల్లో సుమారు రూ.6,351 కోట్లు ఆదా అవుతుందని అధికారులు లెక్కలు తేల్చారు. ఈ ప్రాజెక్టు ప్రతిపాదనను అధికారులు కేంద్రానికి పంపించారు. ఫీడర్ స్థాయిలో మినీ సౌర ప్రాజెక్టుల ఏర్పాటు వల్ల విద్యుత్ పంపిణీ, సరఫరా, టెక్నాలజీ నష్టాలు భారీగా తగ్గుతాయని వారు తెలుపుతున్నారుపీఎం కుసుమ్ కింద మొదటిదశలో 3 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు సరిపడా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. దీని కోసం 1185 మెగావాట్ల ప్రాజెక్టుల ఏర్పాటుకు డీపీఆర్‌లను కేంద్రానికి సర్కార్ పంపింది. తర్వాత మరో 2 లక్షల కనెక్షన్లకు సరిపడా ప్రాజెక్టులకు అనుమతి తీసుకోవాలన్నది ప్రభుత్వ ఆలోచన. దశలవారీగా 3725 మెగావాట్ల మేర మినీ సౌర విద్యుత్ ప్రాజెక్టులు అందుబాటులోకి తేవాలని సర్కార్ భావిస్తోంది. మొదటిదశలో ప్రతిపాదించిన ప్రాజెక్టుల ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియ చేపట్టింది. ఈ పథకం కింద ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు కేంద్రం మెగావాట్‌కు రూ.1.04 కోట్లు రాయితీ కింద అందించనుంది.

## హైడ్రా తరహాలో ఆపరేషన్ 'స్వర్ణ'

>> కార్యాలయంలో మీడియాప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై, గత తుడ పాలకమండలి దోపిడీ, అక్రమాలపై వ్యాఖ్యలు చేశారు. తుడ ఛైర్మన్‌గా వందరోజుల్లో అనేక సంస్కరణలు చేపట్టానన్నారు. ఎన్నోఏళ్ళుగా పరిష్కారంకాని తిరుపతి రూరల్ శెట్టిపల్లి భూములకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందన్నారు. అక్కడ ప్లాట్ యజమానులకు 50-50నిష్పత్తిలో ,రైతులకు 30-70 నిష్పత్తిలో పంపకాలు జరుగుతాయన్నారు. తుడ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా దాదాపు 850మంది పంచాయతి కార్యదర్శులకు, మండల ఎంపిడిఒలకు తుడ లేఔట్స్ అప్రూవల్ భవనాలు అనుమతులపై శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని సగర్వంగా తెలిపారు. ఇప్పుడు ఆపరేషన్ స్వర్ణ పేరుతో నదిని ప్రక్షాళన చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు.ఈ సత్‌కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు, రాష్ట్రమంత్రి నారాలోకేశ్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ సహకారం అందించడం సంతోషకరమన్నారు. రెండు పుణ్యక్షేత్ర పట్టణాల మధ్య ఉన్న పవిత్రస్వర్ణముఖినది పరిరక్షణకు చర్యలు తీసుకుం టున్నామన్నారు. గత వైసిపి నేతలు స్వర్ణముఖి బఫర్‌జోన్‌కూడా పట్టించుకోకుండా కబ్జాచేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా నదిని అభివృద్ధిచేయడానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ ప్రణాళికలతో డ్రోన్ల ద్వారా నదిపై సమగ్ర సర్వేచేసి నదికి ఇరువైపులా అక్రమకట్టడాలు, కబ్జాలను తొలగిస్తామని, ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని దివాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. నది బఫర్‌జోన్‌లో స్థలాలు విక్రయించనవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. గత వైసిపి నేతల పాపంతోనే స్వర్ణముఖికి కష్టాలు వచ్చాయన్నారు. తుడ,నగరపాలిక ,ఇరిగేషన్‌శాఖల అధికారులతో కమిటీ వేసి ఆక్రమణలను తొలగిస్తామని తుడ ఛైర్మన్ ప్రకటన చేశారు. తుడ నిధులతో 40కోట్ల రూపాయలతో తుమ్మలగుంటలో స్పోర్ట్స్‌కాంప్లెక్స్ కట్టారని,ఆ నిధులు పూర్తిగా వృథం అయ్యాయన్నారు. గత ఐదేళ్ళలో తుడలో జరిగిన నిధుల అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తయిందని,ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మద్యం స్కామ్‌లో తుడ వాహనాలు వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. తుడలో జిరాక్స్‌కాపీల వద్దనుండి విమాన టిక్కెట్లు, వాహనాలు వినియోగం అంతా కుంభకోణమేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం తుడను నాశనం చేసిందని, ఒక్కపైసా కూడా నిధులు లేదన్నారు. ప్రభుత్వం నుండి నిధులు ఆశించకుండా తుడ స్వయంప్రతిపత్తిగా నిధుల సమీకరణకు ప్రయత్నాలు చేస్తున్నామని, తిరుపతి నగరంలో స్టార్ హోటళ్ళ నిర్మాణాలకు అనుమతులిచ్చామని దివాకర్‌రెడ్డి చెప్పారు. తిరుపతిలో పెట్టుబడులు పెట్టమని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. సూరప్పకశంలో తుడ ప్లాట్ల ధరలు తగ్గించి అమ్మకానికి వేలం నిర్వ హిస్తున్నామని ఛైర్మన్ చెప్పారు. తుడను రాబోయే రోజుల్లో మరింతగా అభివృద్ధిచేసేందుకు కృషి చేస్తున్నట్లు దివాకర్‌రెడ్డి తెలిపారు.



సోమవారం బోయినపల్లిలో లబ్ధిదారుని ఇంటి వద్ద పింఛను అందిస్తున్న సిఎం చంద్రబాబు

# ప్రజారోగ్యానికి 'సంజీవని'

>>మీదుగా కోడూరుకు నీళ్లు తీసుకెళ్తాం. రాజంపేటలో వ్యవసాయం తగ్గింది.తాను సీఎంగా బాధ్యత స్వీకరించి నేటికి 30సంవత్సరాలు అయిందని, ఈరోజు రాజంపేటలో ప్రజల మధ్యన గడపడం జీవితంలో మర్చిపోనని పేర్కొన్నారు. రాజంపేట అభివృద్ధి బాధ్యత తనదేనన్నారు. ఉద్యానపంటలు పెరిగాయి. ప్రపంచంలోనే రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. మొన్నటివరకు సిద్ధం.. సిద్ధం.. అని వైసీపీ నేతలు ఎగిరిపడ్డారు.అసెంబ్లీకి వచ్చేందుకు, అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? మొన్న జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు సిద్ధమా? వివేకా హత్య, కోడికత్తి డ్రామా, గులకరాయి నాటకాలపై చర్చకు సిద్ధమా. అసెంబ్లీకి రండి ఏ విషయమైనా తేల్చుకుందాం అంటూ సీఎం సవాల్ విసిరారు. అంతరం పి4 పథకం కింద దత్తత తీసుకున్న వారిని అభినందించి జ్ఞాపికలతో సత్కరించారు. అంతకుముందు రాజంపేట మండల పర్యటనకు వచ్చిన సీఎంకు హేలీపాడ్ వద్ద రాష్ట్ర మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,బీసీ జనార్దన్ రెడ్డి, అసెంబ్లీ ఇన్చార్జి జగన్మోహన్ రాజు, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి, రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నర్సయ్య, రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త జనసేన నేత ఎల్లటూరు శ్రీనివాసరాజు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

## తొలి ఐబిఎం క్వాంటం కంప్యూటర్

>>గేళ్ల పాటు ఏడాదికి 365 గంటల ఫ్రీ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వానికి కేటాయించనుంది ఐబీఎం సంస్థ. ప్రభుత్వ సంస్థలు, విద్య పరమైన అంశాలకుగానూ ఈ కంప్యూటింగ్ టైమ్‌ను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. విట్ యూనివర్సిటీ క్యాంపస్‌లో రూ.6 కోట్ల వ్యయంతో మరో చిన్న క్వాంటం కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనుంది బెంగుళూరుకు చెందిన స్టార్టప్ సంస్థ క్యూపై ఏఐ. ఈ మేరకు ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఐపిఎస్ సంజయ్‌కి 3 రోజుల ఎసిబి కస్టడీ

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** పలు నేరాల్లో నిందితునిగా ఉన్న ఐపిఎస్ అధికారి సంజయ్‌ను 3 రోజుల ఏసీబీ కస్టడీకి ఏసీబీ కోర్టు అనుమతించింది.సంజయ్‌పై నేరాభియోగాల రీత్యా ఆయన వెంటనే ఏసీబీ కోర్టులో లొంగిపోవాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.ఈ క్రమంలో ఆయన ఇటీవల విజయవాడ ఏసీబీ కోర్టులో లొంగిపోయారు.ఆయనకు ఏసీబి కోర్టు రెండు వారాలు రిమాండ్ విధించింది.ఈ క్రమంలో ఆయనను కస్టడీ అప్పగించాలని విచారణాధికారులు ఏసీబీ కోర్టును కోరారు.

### ప్రభుత్వ రహదారుల్లో నడపకపోతే మోటారు వాహనాల

## పన్ను చెల్లించక్కర్లేదు : సుప్రీం కోర్టు కీలక తీర్పు

**విజయవాడ.సెప్టెంరు 1,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ మోటారు వెహికల్ ట్యాక్సేషన్ చట్టం-1963 కింద మోటారు వాహనాల పన్నుపై సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది. పబ్లిక్ ప్లేసెస్ (ప్రభుత్వ మౌలిక సదుపాయాలైన)రహదారులు,జాతీయరహదారులు)లో వాహనాం నడపకుండా కేవలం ప్రైవేటు స్థలాలకు పరిమితమైతే సదరు వాహన యజమాని పన్ను చెల్లించనక్కర్లేదని పేర్కొంది.ఆంధ్రప్రదేశ్ లోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్(ఆర్ఐఎన్ఎల్)కు రవాణా సేవలు అందిస్తున్న సంస్థకు సంబంధించిన కేసిది.ఇందులో సదరు సంస్థ ఆర్ఎన్ఎల్ స్థలంలోనే వాహనాలను నడుపుతున్నామని, పబ్లిక్ పే ్లసెస్‌లో వినియోగించడం లేదని, కాబట్టి మోటారు వాహనాల పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని సంబంధిత ఆంధ్రప్రదేశ్ అధికారులను కోరింది. అనంతరం కేసు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు చేరింది. పబ్లిక్ ప్లేసెస్‌లో వాహనాలు నడపడం లేదన్న సంస్థ వాదనతో న్యాయస్థానం కూడ ఏకీభవించింది. సంస్థ కట్టిన రూ.22,71,700 పన్నును తిరిగి చెల్లించాలని ఆదేశించింది. దీంతో అధికారులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు.సర్వోన్నత న్యాయస్థానం కూడ హైకోర్టు తీర్పుతో ఏకీభవించింది. ప్రభుత్వ స్థలాల్లో వాహనాన్ని నడపకపోతే,ఆ కాలానికి సదరు వాహన యజమానిపై మోటారు వాహనాల పన్ను భారం మోపడం సరికాదంది. రోడ్లు,జాతీయ రహదారులు తదితర మౌలిక సదుపాయాలు వాడుకుంటేనే పన్ను చెల్లించాలని జస్టిస్ మనోజ్ మిశ్ర,జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఏపీ మోటార్ వెహికల్ ట్యాక్సేషన్ చట్టం 1963 లోని పబ్లిక్ ప్లేసెస్‌ను నిర్వచించే నిబంధన 3ను ఉటంకిస్తూ ఈ పదాన్ని ఆలోచించే చట్టంలో ఉంచారని ధర్మాసనం తెలిపింది.

## సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్

### 10న అనంతపురంలో మహాసభ

### రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి



**అనంతపురం, సెప్టెంబరు 1 ప్రభాత వార్త బ్యూరో :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అవుతున్నాయని, హామీ ఇవ్వకున్నా మత్స్యకార భరోసా పథకాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పయ్యా వుల కేశవ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు విజయవంతం అవుతున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఆధ్వ ర్యంలో ఈనెల పదో తేదీన అనంతపురంలో పెద్ద బహిరంగ సభలో నిర్వహి స్తున్నట్లు, ఈ సభకు రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజర వుతున్నట్లు ఆయన వెల్లడించారు. సోమవారం అనంతపురంలోని రహదారుల భవనాలు శాఖ అతిథి గృహంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నాయకులతో పదో తేదీ నిర్వహించబోయే సభ, ఇతర ఏర్పాట్ల గురించి సమీక్ష జరిగింది. సమీక్ష తర్వాత అనంతపురం జిల్లా ఇన్చార్జి టీజీ భరత్ , ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ విలేకరులతో మాట్లా డుతూ గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం నుంచి రాష్ట్రం కొలుకుంటుంది ప్రజలు తెలివైన నిర్ణయం తీసుకొని కూటమిని గెలిపించడమే ఇందుకు కారణం అన్నారు. రాష్ట్రంలో పింఛన్‌లు గత ప్రభుత్వంలో 42 లక్షల మందికి ఇస్తుంటే మేము 62 లక్షలకి ఇస్తున్నాం అని వెల్లడించారు. అనంతపురంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన జరిగే మహాసభ అనంతపురం లో రాంనగర్ 80 ఫీట్ రోడ్ ఎక్స్టెన్షన్లో జిఎంఆర్ ఇంద్రప్రస్థా వద్ద జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మంత్రి సవిత, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బికే పార్థసారథి, ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత, సురేంద్రబాబు, గుమ్మనూరు జయరాం, కందికుంట వెంకటప్రసాద్, దగ్గుబాటి ప్రసాద్ ,టిడిపి జిల్లా నేతలు వెంకట శివుడు యాదవ్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పరిటాల శ్రీరామ్, జనసేన జిల్లా అధ్యక్షులు అయిన అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్, బిజెపి జిల్లా నేతలు సంధింటి శ్రీనివాసులు, తదితర కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఏడుకొండలస్వామికి సాలకట్ల బ్రహ్మోత్సవాలు - 23న అంకురార్పణ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మాత్రమే నిర్వహిస్తున్నారు. ఏడుకొండలస్వామికి ప్రతిరోజూ అనేక రకాల సేవలు, కైంకర్యాలు జరుగుతుంటాయి. వీటిల్లో సంవత్సరానికోసారి జరిగే తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత వుంది. సాక్షాత్తు బ్రహ్మదేవుడే కలియుగానికి విచ్చేసి



దేవదేవునికి ఉత్సవాలు నిర్వహిస్తాడని ప్రతీతి. భక్తులు కూడా లక్షలాదిమంది ఈ తొమ్మిదిరోజులు తిరుమలలోనే వుండి తమ ఇష్టదైవం వాహన సేవల్లో పాల్గొంటూ ముక్తికోసం తపిస్తుంటారు. కన్యా మాసం (భాద్రపదంలో) సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 24వతేదీ నుండి అక్టోబర్ 2వతేద వరకు జరిపించేలా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి, ఆగమ సలహామండలి,అర్చకులు నిర్ణయించారు. సాలకట్ల బ్రహ్మోత్సవాలకు 23వతేదీ మంగళవారం సాయంత్రం అంకురార్పణం, 24న బుధవారం సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు.. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు అరంభమవుతుంది. తొలివాహనసేవగా 24వతేదీ రాత్రి పెద్దశేషవాహన సేవ ,అదేరోజురాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. వాహనసేవల్లో తొలిరోజు రాత్రి పెద్దశేషవాహనం, ఐదవరోజు రాత్రి గరుడవాహనం, 29న స్వర్ణరథం, అక్టోబర్ 2న చక్రస్నానం ప్రధాన ఘట్టాలు


## ఆంధ్ర ప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపిసిఆర్డిఏ)

లెనిన్ సెంటర్, గవర్నరుపేట్, విజయవాడ - 520002

### నోటీసు

ఫైల్ నెంబర్: MAU61-DPOAMRV(OTH)/39/2025-DP:

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టం 2014 నందు సెక్షన్ 39(1) మరియు 41(3) అధికారముల ప్రకారం, విజయవాడలో ఉన్న APCRDA కార్యాలయం, ప్రస్తుతం ఈ క్రింది గౌరవనీయులైన ఎన్. జి. టి. కి సంబంధించి పర్యావరణ క్లియరెన్స్, సి. ఎఫ్. ఇ. యొక్క షరతులను క్యాపిటల్ సిటీ ఉప చట్టాలలో చేర్చాలని ప్రతిపాదించింది. ప్రతిపాదిత ఈ ప్రకటన పబ్లిష్ అయిన తేదీ నుండి 30 రోజుల వ్యవధిలోగా ఏవైనా అభ్యంతరాలు/సూచనలు ఉన్న వ్యక్తులు లేదా సంస్థలు వాటిని రాతపూర్వకంగా క్రింది చిరునామాకు పంపవచ్చు:కమిషనర్, APCRDA, లెనిన్ సెంటర్, గవర్నర్ పేట్, విజయవాడ – 520002. అభ్యంతరాలు లేదా సూచనలు పంపే వారు వారి పేరు, చిరునామా, టెలిఫోన్/ఫ్యాక్స్ నంబరు మరియు ఈమెయిల్ చిరునామా తప్పనిసరిగా ఇవ్వాలి. సంప్రదించడానికి అవసరమైన వివరాలు లేకపోతే, అభ్యంతరాలు లేదా సూచనలు పరిగణనలోకి తీసుకోబడవు. ఈ క్రింది వివరములు క్యాపిటల్ సిటీ ఉప చట్టాలలో చేర్చాలని ప్రతిపాదించిడమైనది.

**పర్యావరణ క్లియరెన్స్ పరిస్థితి-:**

| పరిమితి | పరిస్థితి | అమరావతి క్యాపిటల్ సిటీ జోనింగ్ రెగ్యులేషన్లకు ప్రతిపాదిత సవరణ |
|---|---|---|
| నీటి నిర్వహణ | ఇసి యొక్క షరతు 6-ప్రతిపాదకుడు వర్షపునీటి సేకరణ నిర్మాణాల నిర్మాణాన్ని నిర్ధారించాలి మరియు ఆ ప్రాంతంలో భారీ వర్షాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా వర్షపునీటి నిల్వ మరియు వినియోగ వ్యవస్థను ప్రోత్సహించాలి. AP-CRDA & CA యొక్క ఉప చట్టాలలో చేర్చడం ద్వారా ప్రతిపాదకులు వీటిని తప్పనిసరి చేస్తారు. | రూల్ 606 (1) AP బిల్డింగ్ రూల్స్ 2017 తో సర్దుబాటు చేయండి. రూల్ 606 (1) ను ఈ క్రింది విధంగా చదవవచ్చు "1. జల వనరులు, రైల్వేలు, విద్యుత్ లైన్లు, విమానాశ్రయం, చమురు/గ్యాస్ పైప్లైన్లు, వారసత్వ నిర్మాణాలు, మతపరమైన నిర్మాణాలు మరియు ఈఐఏ నోటిఫికేషన్ సమీపంలో అభివృద్ధి కార్య కలాపాలను పరిమితం చేస్తూ ఎన్జీటీ జారీ చేసిన అన్ని ప్రస్తుత చట్టాలు/ నియమాలు మరియు ఆదేశాలు అన్ని జోన్లలో అనుసరించబడతాయి, ఉదాహరణకు ఎ) వర్షపునీటి సేకరణ నిర్మాణం వినియోగం మరియు ప్లాట్ పరిమాణంతో సంబంధం లేకుండా అన్ని భవనాలకు అందించ బడుతుంది. G.O.Ms. No.119, dt: 28/03/2017 మరియు దాని ఉప-తదుపరి సవరణల ద్వారా జారీ చేయబడిన AP బిల్డింగ్ రూల్స్, 2017 ను చూడండి. బి) ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి మరియు చెట్ల చట్టం, 2002 లోని నిబంధనలు వర్తించే చోట అటువంటి సైట్లు మరియు పథకాలలో పాటించబడతాయి. సి)రాజధాని నగరం మరియు AGC ప్రాంతంలో అభివృద్ధి అనుమతి దరఖాస్తులు IGBC/ECBC/GRIHA/ EDGE నిబంధనలకు అనుగుణంగా ఉండాలి, ఇది శక్తి సామర్థ్యం, వనరులను సముచితంగా వి ని యో గిం చు కో వ డం లో సహాయపడుతుంది మరియు MAU61-DPOAMRV(OTH)/39/2025-DP 1/4275324/2025 స్థిరమైన పునరుత్పాదక శక్తిని ప్రోత్సహిస్తుంది. దీనికి సంబంధించి ఒక సర్టిఫికెట్ దరఖాస్తు సమర్పణ సమయంలో సర్టిఫైడ్ నిపుణుడి నుండి అధికారానికి సమర్పించబడుతుంది. డి) 200 చదరపు మీటర్లు మరియు అంతకంటే ఎక్కువ వర్షపాతం ఉన్న ప్లాట్లోని అన్ని నివాస, వాణిజ్య, సంస్థాగత అభివృద్ధి పునర్వినియోగం కోసం నీటి నిల్వ ట్యాంకులు. G.O.Ms.No.119, dt:28/03/2017 ద్వారా జారీ చేయబడిన AP భవన నియమాలు, 2017 మరియు దాని తదుపరి సవరణలను చూడండి. రోజుకు కనీసం 15,000 లీటర్లు మరియు అంతకంటే ఎక్కువ నీటిని విడుదల చేసే అన్ని భవనాలు లేదా 25 నివాస యూనిట్లు మరియు అంతకంటే ఎక్కువ ఉన్న ప్రాంగణాలు వ్యర్థ జలాల రీసైక్లింగ్ వ్యవస్థను కలిగి ఉండాలి. రీసైకిల్ చేసిన నీటిని ఉద్యానవన ప్రయోజనాల కోసం మరియు ఫ్లషింగ్ ప్రయోజనాల కోసం ఉపయోగించాలి. దీనికి సంబంధించి ఒక సర్టిఫికెట్ను ఎంప్యానెల్ సర్టిఫైడ్ నిపుణుడు సమర్పించాలి. |
| | EC యొక్క 8వ నిబంధన - ప్రతిపాదకుడు తక్కువ ప్రవాహ ప్లంబింగ్ను ప్రోత్సహించాలి సమర్థ వంతమైన ఫిక్చర్లు, సెన్సార్లు, ఆటో వాల్వ్లు, పీడనాన్ని తగ్గించే పరికరాలు టాయిలెట్లు, కుళాయిలు ఎరేటర్లు మరియు నీటిని సంరక్షించడానికి షవర్ హెడ్లు ఇవి. ప్రతిపాదకుడు ఈ మార్గదర్శకాలను బైలాస్లో చేర్చాలి. | నియమం 606 (2) కు జోడించు: NBC మరియు AP భవన నియమాలతో సమ్మతి నియమం 606 (2) ని ఇలా చదవవచ్చు "2. ఈ నిబంధనలలో చేర్చబడని భవనం అవశ్యకతలు మరియు ప్రమాణాలు ఆంధ్ర ప్రదేశ్ భవన నియమాలు, 2017 ద్వారా నిర్వహించబడతాయి మరియు జాతీయ భవన నియమావళికి అనుగుణంగా ఉండాలి. "3. డెవలపర్ వాష్ బేసిన్ కుళాయిలు, బాత్ మరియు ఇతర కుళాయిలు, షవర్ హెడ్లు మొదలైన వాటిలో తక్కువ ప్రవాహ ప్లంబింగ్ సమర్థవంతమైన ఫిక్చర్లు,సెన్సార్లు, పీడనం తగ్గించేవి స్థాపించాలి. ఈ విషయంలో సర్టిఫికెట్ను ఎంప్యానెల్ సర్టిఫైడ్ నిపుణుడు సమర్పించాలి. |
| గాలి & శక్తి | EC యొక్క షరతు 11 - ప్రతిపాదకుడు DG సెట్లు MoEF & CC ద్వారా పర్యావరణ (రక్షణ) నియమాలలో సూచించబడిన శబ్దం మరియు ఉద్గార నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలి. | నియమం 606: EP నిబంధనల ప్రకారం MoEFCC నిబంధనలకు కట్టుబడి ఉండటం ఇన్కార్పొరేషన్ నియమం 606.10ని ఈ క్రింది విధంగా చదవవచ్చు "DG సెట్లు ఇన్స్టాల్ చేయబడినవి పర్యావరణంలో (రక్షణ) నియమాలులో MoEF & CC సూచించిన శబ్దం మరియు ఉద్గార నిబంధనలకు అనుగుణంగా ఉండాలి. OC కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు GoI యొక్క అధీకృత ఏజెన్సీలచే ఆమోదించబడిన DG సెట్లను సమర్పించాలి. |
| | EC యొక్క షరతు 13 - ప్రతిపాదకుడు అన్ని భవనాల ద్వారా సౌర ఫలకాలను ఏర్పాటు చేయాలని నిర్ధారించుకోవాలి, దీని కోసం పైకప్పు పైభాగంలో కనీసం 1/3 వంతు కేటాయించాలి. ఇది సౌర హీటర్ల సంస్థాపనకు అదనంగా ఉంటుంది. ప్రతిపాదకుడు ఈ మార్గదర్శకాలను ఉప-చట్టాలలో చేర్చాలి. | నియమం 606: EP నిబంధనల ప్రకారం MoEFCC నిబంధనలకు కట్టుబడి ఉండటం ఇన్కార్పొరేషన్ నియమం 606.11ని ఈ క్రింది విధంగా చదవవచ్చు "సోలార్హీటర్ల సంస్థాపనతో పాటు భవనాల పైకప్పులో కనీసం 1/3 వంతు కేటాయించడం ద్వారా డెవలపర్ సౌర ప్యానెల్లను ఇన్స్టాల్ చేయాలి" అనేది 300 చదరపు మీటర్ల కంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్న వ్యక్తిగత నివాస భవనాలు తప్ప అన్ని భవనాలకు తప్పనిసరి. |
| | EC యొక్క షరతు 14 – ప్రతిపాదకుడు శక్తి సామర్థ్య మార్గదర్శకాలను (శక్తి పరిరక్షణ నిర్మాణ కోడ్) చేర్చాలి. అన్ని మూలధన సముదాయాలు, వాణిజ్య, సంస్థాగత మరియు ప్రధాన నివాస సముదాయాలు గ్రీన్ భవన భావనలను అనుసరించి నిర్మించాలి మరియు శక్తి సామర్థ్యం, తక్కువ కార్బన్ పాదముద్ర, వనరుల పరిరక్షణ మొదలైన వాటిని నిర్ధారించాలి. ప్రతిపాదకుడు శక్తి యొక్క అన్ని పెద్ద వినియోగదారులు పునరుత్పాదక శక్తి ద్వారా వారి డిమాండ్లో ఎక్కువ భాగాన్ని తీర్చాలని మరియు శిలాజ ఇంధనాల వాడకాన్ని నివారించాలని నిర్ధారించుకోవాలి; ప్రతిపాదకుడు వీటిని ఉప-చట్టాలలో చేర్చాలి. | నియమం 606(1)లో ప్రతిపాదించబడిన సవరణ మరియు ఈ క్రింది విధంగా చదవబడింది "CC మరియు AGC ప్రాంతంలోని అభివృద్ధి అనుమతి దరఖాస్తులు IGBC/ECBC/GRIHA/EDGE ని పాటించాలి ఇది శక్తి సామర్థ్యంసామర్థ్యం, వనరుల యొక్క వాంఛనీయ వినియోగం మరియు స్థిరమైన పునరుత్పాదక శక్తిని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. భవన నిర్మాణ అనుమతిని ఆమోదించే సమయంలో ధృవీకరించబడిన నిపుణుడి నుండి ఈ విషయంలో ఒక సర్టిఫికెట్ను అధికారానికి సమర్పించాలి." నియమం 606: MoEF పై యాష్ నోటిఫికేషన్లకు అనుగుణంగా నిర్మాణం. ఈ విషయంలో దరఖాస్తుదారుడు OC సమయంలో దరఖాస్తుదారుడు దీనికి సంబంధించిన సర్టిఫికెట్ను సమర్పించాలి |
| ఘన వ్యర్థాలు | EC యొక్క షరతు 20 ప్రతిపాదకుడు ఫ్లై యాష్ను ఉపయోగించాలని నిర్ధారించుకోవాలి. నిర్మాణ ప్రయోజనాల కోసం ఫ్లై యాష్ ఇటుకలు, PPC సిమెంట్, కాంక్రీట్ మొదలైన వాటితో సహా లోతట్టు ప్రాంతాలు, రోడ్డు కట్టలను సమం చేయడం / పునరుద్ధరించడం, వరదలు పడిన ప్రాంతాలలో ప్లాట్ఫారమ్లను పెంచడం మరియు ఫ్లై యాష్ ఆధారిత ఉత్పత్తులను ఉపయోగించడం వంటివి ఫ్లై యాష్కు అనుగుణంగా ఉండాలి. పర్యావరణ (రక్షణ) చట్టం కింద MoEF జారీ చేసిన నోటిఫికేషన్. ప్రతిపాదకుడు నిర్మాణ సంస్థలు బై-చట్టాలలో ఫ్లై యాష్ వాడకాన్ని చేర్చాలి. | నియమం 606: MoEF ఫ్లై యాష్ నోటిఫికేషన్లకు అనుగుణంగా నిర్మాణం. ఈ విషయంలో దరఖాస్తు దారుడు OC సమయంలో దరఖాస్తుదారుడు దీనికి సంబంధించిన సర్టిఫికెట్ను సమర్పించాలి. |
| జీవావరణ శాస్త్రం & వారసత్వం | EC యొక్క షరతు 13 - అమరావతి రాజధాని నగరం మరియు చుట్టుపక్కల ఉన్న అన్ని పురావస్తు, సాంస్కృతిక మరియు పర్యావరణపరంగా సున్నితమైన ప్రాంతాలు (అనగా నదీముఖద్వారాలు, మడ అడవులు, రాతి తీరాలు, గుహలు మొదలైనవి) తగినంతగా రక్షించబడి సంరక్షించబడాలి. ఉండవల్లి గుహల రక్షణ కోసం ప్రతిపాదకుడు తగిన చర్యలు తీసుకోవాలి. ASI నిబంధనల ప్రకారం ఉండవల్లి గుహల చుట్టూ 100 నుండి 300 మీటర్ల వరకు అభివృద్ధి కార్యకలాపాలు లేని జోన్గా ప్రతిపాదకుడు ప్రకటించాలి. | నియమం 606: ASI నోటిఫికేషన్ AMASR చట్టం కింద సమ్మతి విలీన నియమం 606.13 ను ఈ క్రింది విధంగా చదవవచ్చు పురాతన స్మారక చిహ్నాలు మరియు పురావస్తు ప్రదేశాలు మరియు అవశేషాలు చట్టం, 1958 కు విరుద్ధంగా ఎటువంటి అభివృద్ధి కార్యకలాపాలు జరగకూడదు |
| | EC యొక్క షరతు 15 & 26 - గ్రీన్ బెల్టుల అభివృద్ధి, గ్రీన్ కారిడార్లు, అవెన్యూ ప్లాంటేషన్లు మొదలైనవి బహుళ ఉపయోగాలు కలిగిన స్థానిక జాతులతో మాత్రమే చేయాలి మరియు నాటకంస్థానిక జాతుల వైవిధ్యాన్ని ప్రభావితం చేయకూడదు మరియు కార్బన్ నిల్వలను పెంచడానికి సహాయపడుతుంది రోడ్డ పక్కన మరియు బహిరంగ ప్రదేశాలలో లోతుగా పాతుకుపోయిన పెద్ద ఆకులను నాటడం వాయు కాలుష్య కారకాలను సింక్లుగా పనిచేసేలా అభివృద్ధి చేయాలి. | నియమం 606: తోటల పెంపకం పచ్చదనంపై APCRDA సలహా కమిటీ మార్గదర్శకాల ప్రకారం లక్షణాలు ఇన్కార్పొరేషన్ నియమం 606.14 ను ఈ క్రింది విధంగా చదవవచ్చు "పచ్చదనంపై APCRDA సలహా కమిటీ మార్గదర్శకాల ప్రకారం డెవలపర్లు బహిరంగ ప్రదేశాలలో స్థానిక మరియు లోతుగా పాతుకుపోయిన చెట్లతో పచ్చదనాన్ని అభివృద్ధి చేయాలి. |
| విపత్తు నిర్వహణ | EC యొక్క షరతు 2 - ప్రతిపాదకుడు నగరం యొక్క స్థానం (క్లాస్ III భూకంప జోన్) ను పరిగణనలోకి తీసుకొని భూకంప ప్రతిస్పందన నిర్వహణ ప్రణాళికను సిద్ధం చేయాలి. ప్రతిపాదకుడు ఉప-చట్టాలలో (సైస్మిక్ జోన్ III) భవనాల నిర్మాణ రూపకల్పన అవసరాలను చేర్చాలి | నియమం 606: రాజధాని నగర జోన్ను భూకంప నిరోధక జోన్ IIIగా పరిగణించడం నిర్మాణ విశ్లేషణ. నియమం 606.4ని ఇలా చదవవచ్చు "భవనం మరియు నిర్మాణాలు భూకంప నిరోధకతకు అనుగుణంగా రూపొందించబడాలి రాజధాని నగరాన్ని భూకంప నిరోధక జోన్ III మరియు గాలి భారంగా పరిగణించాలి. నిర్మాణ ఇంజనీర్ ఇచ్చిన నిర్మాణ స్థిరత్వ ధృవీకరణ పత్రం భవనాలను భూకంపం మరియు గాలి భారాలకు నిరోధకతను కలిగి ఉండేలా చేయడానికి భవనాల రూపకల్పన మరియు నిర్మాణంలో నిబంధనలను పాటించారని పేర్కొనాలి (వర్తించే నిర్మాణాల విషయంలో)". |
| నిర్మాణం దశ యంత్రణలు | EC యొక్క షరతు 2 - ప్రతిపాదకుడు నిర్మాణ దశలో కాలుష్య సమస్యలను తగ్గించడానికి కట్టుబడి ఉన్న విధంగా కింది ఉపశమన చర్యలను నిర్ధారించాలి. పేర్చబడిన లేదా రవాణా చేయబడిన అన్ని వదులుగా ఉన్న పదార్థాలకు టార్పాలిన్లు వంటి తగిన కవరింగ్ అందించాలి. దుమ్ము ఉత్పత్తి అయ్యే అవకాశం ఉన్న ప్రదేశంలో నీటిని చల్లాలి. ఈ పరికరాల నుండి వాయు ఉద్గారాలు డిజైన్ స్పెసిఫికేషన్లలో నిర్వహించబడేలా నిర్మాణ పరికరాలను క్రమం తప్పకుండా నిర్వహించాలి మరియు సర్వీస్ చేయాలి. యంత్రాలపై ఇన్సులేటింగ్ క్యాప్లు మరియు శబ్ద మూలం నుండి నిష్క్రమణ వద్ద సహాయాలు. కంప్రెసర్లు, జనరేటర్ మొదలైన పని ప్రదేశాలను చుట్టడానికి సన్నని రబ్బరు / సీసం షీట్ వంటి డంపింగ్ పదార్థాలను ఉపయోగించడం. ఇన్లెట్ మరియు అవుట్లెట్ మఫ్లర్లను అందించాలి. ఇయర్మఫ్లు కార్మికులకు అందించాలి మరియు కార్మికులు వాటిని ఉపయోగించుకునేలా చేయాలి. రాత్రి సమయంలో శబ్దం కలిగించే కార్యకలాపాలను సాధ్యమైనంత వరకు పరిమితం చేయాలి, దీనివల్ల కార్మికులపై మరియు పొరుగువారిపై పర్యావరణ ప్రభావం తక్కువగా ఉంటుంది | నియమం 606: పర్యావరణ నిర్వహణ చర్యలు నియమం 606.15 ని ఇలా చదవవచ్చు నిర్మాణ దశలో కాలుష్యాన్ని డెవలపర్ తగ్గించాలి ధూళి అణచివేత మరియు పలాయన ఉద్గార నియంత్రణ చర్యలు, శబ్ద నియంత్రణ అడ్డంకులను ఉపయోగించి చర్యలు, మఫ్లర్లు, నీటి కాలుష్య నియంత్రణ తాత్కాలిక మురుగునీటి శుద్ధి కోసం STP లను ఏర్పాటు చేయడం ద్వారా చర్యలు కార్మిక శిబిరం మరియు బురద నుండి అధీకృత సౌకర్యం వద్ద పారవేయడం, సంబంధిత నిర్వహణ నియమాల ప్రకారం ఘన వ్యర్థాల నిర్వహణ మరియు నీటిని అధీకృత సౌకర్యాలకు అప్పగించడం, భద్రత మరియు సైట్లోని కార్మికులకు ప్రాథమిక సౌకర్యాల కోసం పని-నిర్దిష్ట PPE అనుసరించి, పూర్తి చేసిన ధృవీకరణ పత్రంతో పాటు ఆధారాలతో నివేదించాలి. దీనికి సంబంధించి ఒక సర్టిఫికెట్ను ఎంప్యానెల్ సర్టిఫైడ్ నిపుణుడు సమర్పించాలి. |
| జనరల్ EC షరతులు | EC యొక్క సాధారణ షరతు 2 - పర్యావరణ సమస్యల ఉల్లంఘనకు ప్రతిపాదకుడు ఉప-చట్టాలు/ నిబంధనలలో శిక్షా నిబంధనను చేర్చాలి. అన్ని వాటాదారులలో నిరంతర పర్యావరణ అవగాహనను నిర్ధారించడానికి ప్రతిపాదకుడు సరైన అంతర్ దృష్టి యంత్రాంగాన్ని కూడా సృష్టించాలి. | నియమం 606: EC వయోలేషన్లకు చట్టపరమైన అమలు సామర్థ్యం నియమం 606.17 ను క్రింది విధంగా చదవవచ్చు పర్యావరణ పరిస్థితులను ఉల్లంఘించినందుకు శిక్షా నిబంధనలు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ చేయబడకపోవడానికి దారితీస్తుంది |
| **నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ షరతులు** | | |
| **పరామితి** | **NGT షరతు** | **ప్రతిపాదిత సవరణ** |
| ఘన వ్యర్థాలు | షరతు సంఖ్య 5: ప్రతిపాదిత నిర్మాణాలలోని అన్ని బల్క్ మున్సిపల్ ఘన వ్యర్థాల జనరేటర్లు, నివాస మరియు నివాసేతర నిర్మాణాలు, తప్పనిసరిగా వ్యర్థాలను మూలం వద్ద వేరు చేసి, ప్రాంగణంలో కంపోస్టింగ్ లేదా బయో-మిథనేషన్ ద్వారా మొత్తం బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను ప్రాసెస్ చేయాలి. | నియమం 606: ఘన వ్యర్థాల నిర్వహణ బల్క్ జనరేటర్ల ద్వారా నియమం 606.16 ని ఇలా చదవవచ్చు బల్క్ జనరేటర్లు (రోజుకు 100 కిలోల ఉత్పత్తి చేసేవి) - వాణిజ్య సముదాయాలు, సంస్థలు మరియు నివాస సముదాయాలు 50 కుటుంబాలు ప్రాంగణంలో ప్రాసెస్ చేయడానికి తగిన సేంద్రీయ వ్యర్థాల ప్రాసెసింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలి |
| **CFE షరతులు** | | |
| ద్యూయల్ ప్లంబింగ్ వ్యవస్థ | షరతు సంఖ్య 4: డ్యూయల్ ప్లంబింగ్ వ్యవస్థను అవలంబించాలి మరియు మంచినీటిని నిల్వ చేయడానికి మరియు శుద్ధి చేసిన వ్యర్థ జలాలను నిల్వ చేయడానికి ప్రత్యేక ట్యాంకులు అందించాలి. | నియమం 606: ద్వంద్వ ప్లంబింగ్ వ్యవస్థ నియమం 606.18ని ఇలా చదవవచ్చు 50 నివాస యూనిట్లు, సంస్థాగత మరియు వాణిజ్య ప్రాజెక్టులు కలిగిన అన్ని నివాస భవనాలలో ద్వంద్వ ప్లంబింగ్ మంచినీరు మరియు శుద్ధి చేసిన వ్యర్థ జలాల సరఫరా కోసం వ్యవస్థను డెవలపర్ ప్రత్యేక నిల్వ ట్యాంకులతో పాటు ఏర్పాటు చేయాలి. డెవలపర్ NBC నిబంధనలు మరియు CPHEEO మాన్యువల్ ప్రకారం ద్వంద్వ ప్లంబింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి |
| గృహ నీటి నియోగాన్ని అంచనా వేయడానికి మరియు ఫ్లషింగ్ కోసం ప్రత్యేక మీటర్లు | షరతు నెం.6: గృహ మరియు ఫ్లషింగ్ ప్రయోజనాల కోసం ఉపయోగించే నీటి పరిమాణాన్ని అంచనా వేయడానికి అవసరమైన పైప్లైన్తో ప్రత్యేక మీటర్లు అందించబడతాయి. | నియమం606.18 (i) ని ఇలాచదవవచ్చు గృహ మరియు ఫ్లషింగ్ ప్రయోజనాల కోసం నీటి వినియోగాన్ని అంచనా వేయడానికి ద్వంద్వ ప్లంబింగ్ వ్యవస్థలో ఫ్లో మీటర్లను ఏర్పాటు చేయాలి. |
| మురుగు నీటి శుద్ధి పునర్వి నియోగం నిబంధనలు | షరతు సంఖ్య 8: ఆన్సైట్ మురుగునీటి శుద్ధి వ్యవస్థలు పునర్వినియోగ నిబంధనలకు అనుగుణంగా తాజా CPHEEO నిబంధనల ప్రకారం శుద్ధిని నిర్ధారించాలి మరియు శుద్ధి చేయబడిన వ్యర్థ జలాలను ప్రాంగణంలోనే తిరిగి ఉపయోగించాలి. | నియమం 606.18 (ii) ని ఇలా చదవవచ్చు స్థాపించబడిన అన్ని STPలు తాజా CPHEEO పునర్వినియోగ నిబంధనలకు అనుగుణంగా తగిన ద్వితీయ మరియు తృతీయ శుద్ధి వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. శుద్ధి చేయబడిన వ్యర్థ నీటిని ప్రాంగణంలో ఫ్లషింగ్, ఉద్యానవనం మరియు ఇతర ప్రయోజనాల కోసం తిరిగి ఉపయోగించాలి. |
| టాప్ నేల సంరక్షణ | షరతు సంఖ్య 20: నిర్మాణ కార్యకలాపాల సమయంలో తవ్విన అన్ని పై మట్టిని ప్రాజెక్ట్ సైట్లోని ఉద్యానవన/ప్రకృతి దృశ్యం అభివృద్ధిలో ఉపయోగించడానికి నిల్వ చేయాలి. | నియమం 606: పైన నేల సంరక్షణ నియమం 606.19 ని ఈ క్రింది విధంగా చదవవచ్చు డెవలపర్ పై మట్టిని 30 సెం.మీ లోతు వరకు సంరక్షించి, తోటపని ప్రయోజనాల కోసం తిరిగి ఉపయోగించుకోవాలి. దరఖాస్తుదారు సమర్పించిన సమయంలో దరఖాస్తుదారు నుండి ఒక సర్టిఫికేట్ సమర్పించాలి |
| సందర్శకుల వాహనాల పార్కింగ్ | షరతు సంఖ్య 49: ప్రతిపాదకుడు సందర్శకుల వాహనాలకు తగినంత పార్కింగ్ స్థలాన్ని అందించాలి. | షరతు సంఖ్య 49: ప్రతిపాదకుడు సందర్శకుల వాహనాలకు తగినంత పార్కింగ్ స్థలాన్ని అందించాలి. |

Sd/- **కమీషనర్, ఏ.పి.సి.ఆర్.డి.ఏ.,** విజయవాడ.


## నిర్మల సిబిఎస్ఈ హైస్కూల్లో పదవ తరగతి సర్టిఫికెట్ల గల్లంతు

మంగళగిరి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త: మంగళగిరి మండలం ఆత్మకూరులోని నిర్మల సీబీఎస్ఈ సిలబస్ కు సంబంధించిన పదో తరగతి విద్యార్థుల సర్టిఫికెట్ల గల్లంతు వ్యవహారం వెలుగు చూసింది 20242025. సి బి ఎస్ ఈ . సిలబస్ పదవ తరగతి పరీక్షలు రాసిన సుమారు 100 మంది




విద్యార్థిని విద్యార్థులకు సంబంధిం చిన పదవ తరగతి సర్టిఫికెట్లు స్కూల్ నుండి మాయమయ్యాయని విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారుఈ నేపథ్యంలో మంగళగిరిలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్దకు చేరుకొని తమకు న్యాయం చేయాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు ఈ ఏడాది ఇంటర్మీడియట్ విద్యా సంవత్సరం తరగతులు మొదలయి మూడు నెలలు గడుస్తున్నా తమ పిల్లలను కాలేజీలలో జాయిన్ చేసేందుకు కాలేజీల యాజమా న్యాలు, పదవ తరగతి సర్టిఫికెట్ లేకుండా అడ్మిషన్ ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని.. నిర్మల స్కూల్ యాజమాన్య నిరక్ష్య ధోరణి కారణంగా తమ పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు

విలువైన సర్టిఫికెట్ల మాయం ఘటనలో పాఠశాలలోని ఆఫీసు సిబ్బంది హస్తం ఉందని.. ఆఫీసు సిబ్బంది పాఠశాల ప్రతిష్టను దెబ్బతీసేలా ఏదైనా దురుద్దేశంతో కుట్ర పన్నారా? .. లేదా నిరక్ష్యం తోనే ఈ నిర్వాకానికి ఒడిగట్టారా? అని విద్యార్థుల తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు

విద్యాశాఖ అధికారులు స్పందించి తమ భవిష్యత్తును అయోమయానికి గురిచేసిన పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకుని, సర్టిఫికెట్లు అందించి న్యాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు

## నకిలీ పత్రాలతో భూమి రిజిస్ట్రేషన్ పై గ్రీవెన్స్ లో ఫిర్యాదు

గుంటూరు–ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్1: కడప జిల్లా పోరుమామిళ్ల గ్రామానికి చెందిన యక్కంటి లక్ష్మమ్మ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో కార్యాలయ వర్గాలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.34లో 0.95 సెంట్లు భూమి కలదు. తన భర్త కొంతకాలం క్రితం



ఇంటి నుంచి వెళ్ళిపోయారని ఇద్దరు ఆడపిల్లలను పోషించుకునేందుకు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని చెప్పారు. ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకుని ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం వేములపాడు గ్రామానికి చెందిన కర్నాటి బలరామిరెడ్డి, కర్నాటి రంగమ్మ అనే వ్యక్తులు మోసం చేసి, దొంగ పత్రాలతో భూమిని రిజిస్టర్ చేయించుకుని మరో వ్యక్తికి రూ. 24 లక్షలకు అమ్మేందుకు ప్రయత్నించారు. ఈ విషయంపై కోర్టును ఆశ్రయించగా, కోర్టు తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని అయినప్పటికీ ఆ వ్యక్తులు తనను చంపుతామని బెదిరిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని కార్యాలయ వర్గాలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**పంచాయతీరాజ్ శాఖ**
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ప్రకటన

నెం.08/టి1/2025-26, నిట్ నెం.30 నుండి 33, తేది: 26.08.2025

గుంటూరు జిల్లా పరిధిలోని ప్రత్తిపాడు నియోజకవర్గములో యం.పి.యల్.యస్ (గల్లా జయదేవ్) నిధుల క్రింద మంజూరైన 4 పనులకు అంచనా విలువ: రూ.33.00 లక్షలకు టెండర్లు తేది: 01.09.2025 నుండి ఇ-ప్రొక్యూర్మెంట్ ప్లేస్ www.apeprocurement.gov.in ద్వారా కోరబడుచున్నవి. సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (పి.ఆర్) పి.ఐ.యు డివిజన్, గుంటూరు

DIPR.No.17414/CL/Advt/1/1/2022-23, తేది: 01.09.2025



BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(08-10-25) అక్కయ్యపాలెం జీఎల్; PI90SGL13040063, 13075299, 13181375, 13209284, 13394299. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్: PBV8SGL12851211, 12879964, 12912650, 13040643, 13169663, 13159200, 13161805, 13160365, 13344117, 13370295, 13387859. అనంతపుర్ కల్యాణ్దుర్గ్ రోడ్ I; PIV9SGL12909280, 13229396, 13270710, 13292384. అనంతపుర్ సుభాష్ రోడ్ I; PGA7SGL12601431, 12860782, 12859890, 12939330, 12936017, 12996536, 13158520, 13162316, 13181590, 13253418, 13246075, 13272637, 13356650. బద్వేల్ ఫోర్ రోడ్ సర్కిల్ I; PJU6SGL12490693, 13031877, 13343050. బొబ్బిలి పెద్ద బజార్ మైన్ రోడ్ I; PKI4SGL12906083, 13068162, 13268882, 13269366. చిరాల సంత బజార్ I; PEJ9SGL13058146, 13179683, 13254450. దాబాగార్డెన్స్ జీఎల్; PI55SGL13299516. (09-10-25) ద్వారకానగర్ జీఎల్; PI52SGL12898394, 12954574, 13016941, 13066305, 13104983, 13104573, 13165249, 13258391, 13300295, 13290595, 13315917, 13325245, 13353854. ఏలూరు వసంత్ మహల్ స్ట్రీట్ జీఎల్; PEG8SGL13347830. గుడివాడ బిజిఎల్; P563SGL13337796. గూడూర్; P5N7GOL5498224, 11077555. గుంటూర్ అరుండేల్ పేట్ జీఎల్; PEK1SGL13344997. హెచ్బీ కాలోనీ జీఎల్; PI58SGL12852671, 13162467, 13210345, 13311269. హిందూపూర్ లక్ష్మి ఎన్క్లేవ్ జీఎల్; PEG4SGL12932577, 12960028, 12951259, 12998117, 13012179, 13035476, 13101846, 13182913, 13225217, 13321570. జంగారెడ్డిగూడెమ్ ఏలూరు మైన్ రోడ్ జీఎల్; PGH1SGL13010784, 13143850, 13289348, 13392092. కదిరి ఎన్టీఆర్ సర్కిల్ I; PIW8SGL12859767, 13159411, 13167173, 13338781, 13363840, 13370520, 13370276. (10-10-25) కాకినాడ జగన్నాయిక్పూర్ జీఎల్; PBW1SGL13034276, 13128283. కంచర పాలెం జీఎల్; PI54SGL12912628, 12910063, 12955734, 12987786, 13141503, 13158353, 13272750, 13288398, 13379798. కాశీబుగ్గ కేటీ రోడ్ జీఎల్; PEG5SGL12646890, 12833220, 12892596. కొత్తపేట గుంటూర్; P73FSGL12853276, 13031588, 13229816. కూర్మన్నపాలెం జీఎల్; PI57SGL12908622, 13083048, 13093596, 13126417, 13116525, 13116243, 13281039, 13335379, 13355859, 13362350. కర్నూల్ గాంధీ నగర్ జీఎల్; PBW2SGL13208313, 13255371. మదనపల్లె ఎన్టీఆర్ సర్కిల్ I; PEG6SGL11857664, 12961411, 12979701, 13000344, 13000536, 13068931, 13068448, 13167442, 13181826, 13257462, 13259250, 13296645, 13335311. మధురవాడ జీఎల్; PI93SGL13076828, 13145850, 13211270. (13-10-25): మర్రిపాలెం జీఎల్; PI94SGL12970477. నంద్యాల్ శ్రీనివాస్ నగర్ జీఎల్; PEO1SGL13000476, 13206190, 13229880, 13374245. నరసారావుపేట్ అరుండేల్ పేట్ జీఎల్; PEO2SGL13190099, 13288322, 13369931. నర్సీపట్నం మైన్ రోడ్ I; PIW7SGL12941386, 13063733, 13117207, 13249680. నెల్లూర్ బీజీఎల్; P468SGL13158528, 13157677, 13321695. నెల్లూర్ జీఎల్; PI91SGL12859085, 12932978, 13076797, 13391950. నెల్లూర్ స్టోన్హౌస్పేట్ జీఎల్; PXB4SGL12939992, 12974312, 13084664, 13085954, 13315207, 13358061. నెల్లూర్ వేదయపాలెం జీఎల్; PXB5SGL12430358, 12430770, 12953871, 12994794, 13123172, 13124676, 13270526. కొత్త గాజువాక జీఎల్; PI53SGL12889537, 12890462, 13098964, 13122964, 13122657, 13135230, 13162415, 13225195, 13345111. (14-10-25) పాత గాజువాక జీఎల్; PB47SGL13059359, 13159002, 13185919, 13357745. ఒంగోలె కర్నూల్ రోడ్ జీఎల్; PEJ8SGL11930110, 12853886, 12873178, 12890373, 12896817, 13054126, 13096076, 13158045, 13177588, 13182919, 13257286, 13354160, 13373376. పెద్దవాల్టెర్ జీఎల్; PI56SGL12936985, 13029094, 13103190, 13205441, 13360660, 13389584. పెందుర్తి జీఎల్; PI92SGL12861205, 12872567, 12870809, 12881330, 12936970, 12928070, 13228340, 13313358, 13370402. పీలేరు కడప రోడ్ జీఎల్; PEG3SGL12374557, 12382044, 12673275, 12669504, 12875942. రైల్వే కోడూరు నేతాజీ రోడ్ జీఎల్; PGC5SGL12853957, 12853457, 12870542, 12890785, 12904880, 13029368, 13026007, 13080783, 13093926, 13100529, 13205535, 13200980, 13229649, 13249427, 13248907, 13290823, 13313798. రాజమండ్రి దేవీ చౌక్ జీఎల్; PBW3SGL13145020. రవీంద్ర నగర్ జీఎల్; PI95SGL12889910, 12911642, 12993672, 12997703, 13122837, 13161230, 13189940, 13294690, 13374456. (15-10-25) రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; PBW4SGL12663024, 12716834, 12834504, 12970338, 12996691, 12994769, 13041762, 13057275, 13073201, 13073150, 13183016, 13225529, 13296202, 13324548, 13341902, 13360848, 13372849, 13371472. శ్రీకాకుళం రాము లక్ష్మణ జీఎల్; PBW5SGL13205070, 13361051. శ్రీకాళహస్తి మైన్ రోడ్ I; PGC6SGL12854963, 12874090, 12932440, 13268081, 13359762, 13395358. శృంగవరపు కోట కస్పా వీధి జీఎల్; PBW6SGL12547455, 13095248. సూళ్లూర్పేట పాండు రంగ స్ట్రీట్ జీఎల్; PBW7SGL12855012, 12853789, 12977183, 13010450, 13038918, 13064298, 13073455, 13159573, 13318625, 13317193, 13317766, 13314321, 13353780, 13360925. తాడిపత్రి కృష్ణ పురం జీఎల్; PBW8SGL12940338, 12933578, 12949647, 12978201, 12979614, 12992748, 13059273, 13097622, 13124359, 13138500, 13143074, 13186858, 13182734, 13271578, 13377692. తణుకు వేలుపురు రోడ్; PLH8SGL13014776, 13158164. తగరపువలస భీమిలి రోడ్ I; PIW6SGL13107045. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8SGL12804645. (16-10-25) తిరుపతి బీజీఎల్; P442SGL12960389, 13018377, 13117979, 13185582, 13205702, 13206791, 13206184, 13207079, 13206470. తిరుపతి లీలమహల్ జీఎల్; PNB1SGL12853666, 12928975, 12980860. తిరుపతి ఆర్సీ రోడ్ జీఎల్; PNB2SGL13123747. తిరుపతి తిలక్ రోడ్ జీఎల్; PMB9SGL12909940. తుని సినిమా రోడ్ జీఎల్; PBW9SGL12914315, 13191276. విజయవాడ అజీత్ సింగ్ నగర్ జీఎల్; PLB9SGL12856541, 12872565, 12935412, 13097905, 13189156, 13238095, 13235799, 13271079. విజయవాడ భవానీపురం జీఎల్; PMB1SGL12898331, 12898875, 12958332, 12958299, 13036877, 13062021, 13093782, 13227566, 13280197. విజయవాడ ఎలూరు రోడ్ జీఎల్; PMB2SGL12794290. విజయవాడ గవర్నర్పేట్ జీఎల్; PMB7SGL13254171. (17-10-25) విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6SGL12853932, 12858228, 12906067, 12939225, 12931843, 12949652, 13012405, 13105218, 13237365. విజయవాడ లబ్బీపేట్ జీఎల్; PGA8SGL12860336, 12888128, 13100517, 13156704, 13279639, 13274608, 13271182, 13369177. విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3SGL12868502, 12914314, 13077702, 13184505, 13253672. విజయవాడ రామవరపాడు జీఎల్; PMB5SGL13097094. విజయవాడ సత్యనారాయణపురం జీఎల్; PMB4SGL12780406, 12956171, 12972068, 13142489, 13163807, 13163330, 13238094. వైజాగ్ బీజీఎల్; P408SGL12858104, 12857728. వైజాగ్ గోపాల్పట్నం జీఎల్; PB91SGL12529939, 12552004, 12609386, 12689404, 12879067, 13035689, 13093507, 13122397, 13166540, 13187084, 13187526, 13278941, 13341300, 13394388. విజయనగరం ఏ జీ రోడ్ జీఎల్; PBX1SGL12876766, 13138303, 13192903, 13214871, 13215527, 13236265, 13295983, 13317944, 13317807, 13318192, 13316528, 13316842, 13317392, 13335062, 13374039. విజయనగరం ఎంజీ రోడ్ జీఎల్; PCZ4SGL12892579, 12990234, 13063406, 13086183, 13246581, 13316357.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

ఎత్తైన పర్వతాలను ఎక్కేందుకు ఎలా వంగి నడుస్తామో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కొంత అణుకువతో మెలగాలి.

- ఎమర్సన్

# ప్రజారోగ్యాన్ని పీలుస్తున్నదెవరు?

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి లక్షలాదికోట్ల రూపా యలు ఖర్చుచేశాం, చేస్తూనే ఉన్నాం.అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్య్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా నేటికీ అందరికీ ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై దాడులు కొనసాగుతున్నాయి. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతికి ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూవీరు అనితేడా లేకుండా అందరూ బలైపోతున్నారు.ఆ శక్తి ముందు మానవుడు ఎప్పుడూ తల దించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. కొత్త కొత్త మందులు, చికిత్సలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సంపాదించుకుంటున్నా అంతకు రెట్టింపు స్థాయిలోకొత్తకొత్త వ్యాధులు వస్తున్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. ఏరోగం ఎవరిని కబళిస్తుందో చెప్పలేని వింత పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మొన్న చెన్నైలో 39యేళ్ల వైద్యనిపుణుడు ఆస్పత్రిలో రోగులను పరిశీలిస్తూ గుండెపోటుతో మరణించాడు.ఆయన గుండెకు సంబంధించిన వైద్యనిపుణుడే. అలాంటి రోగులకు సేవలు అందిస్తూనే ఆయనే కన్నుమూశారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో చోటు చేసుకుం టున్నాయి. కారణాలు ఎన్నో చెబుతున్నారు. మొన్నటివరకు ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా బారినపడినవారు వాడిన మందుల ప్రభావం నుండి ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. ఇవికాక దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీ కావు. గత రెండు నెలలుగా దేశంలో కొన్ని ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు కుంభవృష్టి, వరదలతో జనజీవనం అతలాకుతలం అవుతున్నది. వ్యాధులు విజృంభించిపోతున్నాయి. దోమలను నియంత్రించడం సాధ్యం కావడంలేదు. శ్రీకాకుళం, విజయనగరం తదితర జిల్లాల్లో వస్తున్న విషజ్వరాలు దోమల వల్లనే సోకుతున్నాయని చెబుతున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తదితర రాష్ట్రాల నుంచి వస్తున్న దోమలను నియంత్రించలేకపోతున్నారు. వాటిపై పిచికారి చేస్తున్న మందులు అంతగా పనిచేయడం లేదని, ఆ దోమల్లో రెసిస్టెంట్స్ పెరిగిపోయిందని వైద్యవర్గాలే చెబుతున్నాయి. ఇక గతంలోవచ్చిన స్వైన్‌ఫ్లూ, ఎబోలా, చికెన్‌గున్యా, అన్నింటికంటే మించి డెంగ్యూ ఇలా ఒకటేమిటి రకరకాల విషజ్వరాలు విస్తరిస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధక శక్తి ఉన్నవారు బయటపడే అవకాశా లున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లేకాదు,ఆయుర్వేద, హోమియో,తదితర అన్నిరంగాల డాక్టర్లు, వైద్యరంగ నిపుణులు శరీరంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఈ విషయం ఇప్పుడు కొత్తగా చెప్పడంలేదు. ఏనాటి నుంచో చెబుతున్నారు. అయితే ప్రజలకు వాస్తవాలు తెలిసి కూడా రోగనిరోధక శక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు. రోగాలకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్క రోజులోనో,వారంలోనో, నెల రోజుల్లోనో పెరిగేదికాదు.బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందించాలి.ఏ మేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్ధాకలితో అలమటిస్తున్న వారు భారత్‌లో కోట్ల సంఖ్యలో ఉన్నారు.వారిలో రోగ నిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుంచి వస్తుంది? మరొకపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది.కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాయు, నీటి కాలుష్యాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వర్ష, చలికాలాలు వస్తున్నాయంటే ప్రజలు భయపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం అదుపు తప్పిపోవడంతో పాఠశాలలకు సెలువులు ఇవ్వాల్సిన పరిస్థితులు యేటా చూస్తూనే ఉన్నారు. ఎందరో అనారోగ్యానికి బలైపోతున్నారు. చలికాలంలో ఈ కాలుష్యాన్ని భరించలేక ఏకంగా నగరాన్ని వదిలి దూరప్రాంతాలకు వెళ్తున్న కుటుంబాలు ఇటీవల పెరిగిపోతున్నాయి. ఒక ఢిల్లీయే కాదు. భారతదేశంలో దాదాపు వంద నగరాలకుపైగా ఈ కాలుష్యపు కోరలో చిక్కుకొని అతలాకుతలం అవుతున్నాయి.కాలుష్యాన్ని తగ్గించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడంలేదు.మరొకపక్క వాహనాలు వదులుతున్న పొగ దీనికి తోడవుతున్నది. ఇంకొకపక్క ధూమపానం కూడా ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నది. భారత్‌లో ఇరవైకోట్ల మందికిపైగా పొగాకు అలవాటు పడ్డారు. ఇందులో బీడిలు తాగేవారే ఎక్కువ. బీడిలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల మైనర్లు కూడా ఈ బీడిలకు అలవాటుపడడం ఆందోళన కలిగిస్తున్నది. బీడి, చుట్టా, సిగరెటు, హుక్కా, రూపేరేఖలు, విలాసాల్లో తేడాలే కానీ వాటన్నిటికి మూలం పొగాకు. ప్రపంచవ్యాప్తంగా అనారోగ్య కారణాల్లో ధూమపానం ఇప్పుడు రెండోస్థానానికి చేరింది.ఇలాంటివెన్నో ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి. రోగనిరోధక శక్తి తగ్గిపోతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో రోగనిరోధక శక్తి ఎలా పెరుగుతుందో, ఎలా పెంచుకోవాలో పాలక పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి.

అంధుని చేతికి ఆసరాగా ఊతకర్ర ఎంత అవసరమో, ఆపదలో ఉన్న వారికి ధైర్యం అంత అవసరం.



రామకృష్ణ పరమహంస

అధికారం ఉంటేనే గొప్పవారు కారు. దాన్ని వినియోగించే తీరును బట్టి గొప్పవారు అవుతారు.



ఆస్కార్‌వైల్డ్

# ఆర్థిక అగ్నిపరీక్షలు ఎదుర్కొనక తప్పదు!

**చైనాతో సంబంధాలు ఇనుమడింప చేసుకోవటం కూడా కత్తిమీద సాము లాంటిదే. పాకిస్థాన్‌కు లాభం ఎల్లప్పుడూ చేకూర్చాలనే చైనా ఎత్తుగడను భారత దేశం నిజాయితీగా వ్యవహరిస్తూ ఎదుర్కోక తప్పదు.అదేవిధంగా అమెరికా దూరంగా జరగడంతో వచ్చే నష్టాన్ని పూడ్చుకోడానికి చైనాకు మరింత దగ్గరయినా ప్రమాదమేనని గత అనుభవాలు చెప్పకనే చెప్తున్నాయి. అందువల్లనే ప్రధాని మోడీ రష్యా, జపాన్‌లతోపాటు ఈస్ట్, వెస్ట్ ఆసియా దేశాలతో కూడా అన్నిరకాల సంబంధాలను మెరుగుపర్చే దిశలో అడుగులు వేస్తున్నారు. దేశ సరిహద్దుల చుట్టూ ఉన్న ఇరుగుపొరుగు దేశాలను కూడా మరింత స్నేహభావంతో చూడకతప్పదు. అమెరికన్ సుప్రీంకోర్టు తీర్పు,కాంగ్రెస్ విధానం, ట్రంప్‌కు వ్యతిరేకంగా ఉంటే ట్రంప్ ప్రచండ వేగానికి కళ్లెం పడ్డట్లే.అంతర్జాతీయ వ్యవహారాలు ఒక పట్టున తేలేవికావు కానీ స్వలాభపేక్ష లేని భారత్ విధానాలకు అంతిమంగా విలువలతోపాటు విజయం కూడా దక్కాలని ఆశించటం తప్పేమీ కాదు.**



రావులపాటి సీతారాం రావు

యుయస్‌లోని కోర్టులు 'చెక్స్ అంటే బాలెన్సెన్సు' సూత్రాన్ని కచ్చితంగా పాటిస్తున్నాయని అక్కడి హైకోర్టు తీర్పు డొనాల్డ్ ట్రంప్ వివిధ దేశాల మీద విధించిన టారిఫ్ విషయంలో చెప్పకనే చెబుతున్నది.ప్రజాస్వామ్యం సక్రమ రీతిలో పాటించడానికి అధికారాలను లెజిస్లేచర్, జ్యూడిషియరీ, పాలనా వ్యవస్థ మధ్య విభజించి దేశాన్ని పాలించాలనేసూత్రాన్ని ఫెడరల్ వ్యవస్థలో తు.చతప్పకుండా పాటించడానికి అమెరికా ప్రయత్నిస్తున్నందుకు, (అమెరికా అనుసరిస్తున్న విదేశాంగ విధానాలు ఏ విధంగా ఉన్నా) తప్పకుంగా భారత్ లాంటి దేశాలు గుర్తించాలి. సుంకాలు విధించడంలో అమెరికా ప్రసిడెంట్ తన పరధులు దాటారని కోర్టు స్పష్టపర్చిన నేపథ్యంలో, పై కోర్టులో ఈ విషయంలో అప్పీలు చేస్తున్నందువల్ల,తన నిర్ణయం యధావిధిగా పాటించకతప్పదు అని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్న ట్రంప్‌ను చూసి జాలిపడక తప్పదు. నాయకుడికి ప్రజలు విధానాల విషయంలో పట్టువిడుపులు ఉండక తప్పదని విజ్ఞులు చెబుతున్నా వినకుండా మొండిగా ఉన్న ట్రంప్‌ను అసమర్థ నాయకుడిగా వేలెత్తి భవిష్యత్తులో చూపిస్తుంది. ప్రధాని మోడీ దిగ్విజయంగా బలంగా ఉన్న చైనా, జపాన్, రష్యా దేశాలతో సంబంధాలు అనుకూల రీతిలో పునరుద్ధరించుకొనే ప్రయత్నాలను దేశవాసులు హర్షించకతప్పదు. మోడీ ప్రజానాయకుడిగా భేషజాలకుపోకుండా ఈ విషయాలలో అమోఘమైన ప్రజ్ఞాపాటవాలను వెలికితీయడం గమనార్హం. ఇప్పటి వరకూ ట్రంప్ విధించిన 50 శాతం టారిఫ్ విషయంలో భారత్, నిర్మాణాత్మక పరిణితిని ప్రదర్శించింది. యు.యస్. అధికారులు, పాలకులు రెచ్చగొట్టే విధంగా నప్రకటనలు చేస్తున్నప్పటికిని, తొణకని రీతిలో భారత్ తన సహజ రీతి నిబ్బరాన్ని ప్రదర్శిస్తూ టారిఫ్ విధానంలో దేశానికి మేలు చేకూర్చే విధంగా నిర్ణయాలు తీసుకోటానికి సిద్ధంగా ఉండటం విదేశాలు కూడా గమనించి, అదే రీతిలో తాము కూడా ట్రంప్‌కు లొంగకుండా నిర్ణయాలు తీసుకొనేందుకు సిద్ధంగా ఉండటం భారత్ స్థితిప్రజ్ఞతను గుర్తించినట్లయింది. అదే విధంగా అమెరికాలో ఇదివరకు తలపెట్టిన ఆర్థిక ఒడంబడికలను కాదనటం లేదు. ఇంకా అవి పరిగణనలోనే ఉన్నాయన్న అభిప్రాయాన్ని కలుగచేయడం వల్ల అమెరికా ఆ ట్రేడ్ డీల్‌ను ఏ విధంగా పరిష్కరించాలో తెలియక కుడితిలో పడ్డ ఎలుకలా కొట్టుమిట్టాడుతున్నది. 25 శాతం పెనాల్టీని సుంకాలపై విధించినా, ట్రేడ్ డీల్‌ను అధికారికంగా భారత్ కాదనకుండా ప్రాప్తకాలజ్ఞతను ప్రదర్శిస్తున్నది. ఒక విధంగా రానున్న కాలంలో భారత్‌ను ఆర్థికంగా నష్టపరిచేట్లు ఉన్నా, ఆచరణాత్మక విధానాలు పరిగణనలోకి తీసుకుంటూ నష్టం కలగకుండా ఏ విధంగా ఈ టారిఫ్ సమస్యను అధిగమించాలో నిగూఢంగా అనేక ప్రతిపాదనలను ఆలోచిస్తున్నది. ఆ క్రమంలోనే చైనా,రష్యా, జపాన్‌లతో ఆర్థిక, వాణిజ్య సంబంధాలను మెరుగుపర్చుకొనేందుకు ఆ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుతున్నది. టారిఫ్‌ల రూపంలో నష్టపోయే వ్యాపార సంస్థలను భారత ప్రభుత్వం నిరుత్సాహపర్చకుండా ప్రభుత్వం తలపెట్టున్న విధానాలు నష్టాలు లేకుండా, మేలు చేకూరుస్తాయన్న ఆశావహ దృక్పథాన్ని కల్పించడానికి ప్రయత్నిస్తుం




డడం విశేషం. డొనాల్డ్ ట్రంప్‌ను ఫెడరల్ అప్పీల్స్ కోర్టు ప్రసిడెంట్‌కు అడ్డగోలుగా అపరిమితమైన టారిఫ్‌లు ప్రతి దేశం మీద విధించే న్యాయసమ్మతమైన హక్కు లేదని చెప్పటం, టారిఫ్ విధింపబడ్డ దేశాలకు ఒక విధంగా ఊరట లభించే విషయమే! ప్రసిడెంట్‌కు ఉన్న అత్యవసర అధికారాలను అతిక్రమించటమే ఈ విధమైన టారిఫ్‌లు విధించటాన్ని కాంగ్రెసు ఒప్పుకుంటుందని మేము భావించటం లేదు అని ఫెడరల్ కోర్టు ఇచ్చిన రూలింగ్‌లో చెప్పటం గమనార్హం! పదకొండు మందితో కూడిన ఫెడరల్ కోర్టు బెంచి 7-4 తేడాతో ఈ తీర్పు ఇవ్వటం జరిగింది. అయితే మిడ్ అక్టోబర్ వరకూ ప్రసిడెంట్ సుప్రీం కోర్టుకు అప్పీలుకు వెళ్లేంతవరకూ ఈ సుంకాల చెల్లింపు విధానం ఆచరణలో ఉంటుందని భావించవచ్చు. సుప్రీం ఈ జడ్జిమెంట్‌ను అంగీకరిస్తే అమెరికా పూర్తిగా నాశనం అవుతుందని ట్రంప్ భావిస్తూ సుప్రీంకోర్టు తన విధానాలనే ఒప్పుకొనే తీర్పు వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఏదిఏమైతేనేం ఈ గడ్డు సమస్యను భారత్ ఏ విధంగా ఎదుర్కొంటుందో అని దేశంలోనూ, బయటా చర్చనీయాంశంగా మారింది.ప్రధానిమోడీ నిజానికి డొనాల్డ్ ట్రంప్‌తో అంతకు మునుపు టర్మ్‌లోచాలా ఆత్మీయంగా వ్యవహరించారు. వారిద్దరి వ్యక్తిగత సంబంధాలు ఇతర దేశాలు అసూయ చెందే విధంగా ఉండేవి. రెండవసారి ట్రంప్ ప్రసిడెంట్‌గా కావాలని ప్రధాని మోడీతోపాటు భారతీయులు అందరూ అభిలషించారు. వైస్‌ప్రసిడెంట్‌గా తెలుగు వనిత ఉషా చిలుకూరిని చేసుకున్న జె.డి వాన్స్ ఎంపిక కావటంతో తెలుగు వారికి ట్రంప్ మరింత దగ్గరయ్యారు. అందుకనే తెలుగువారే కాకుండా అమెరికాలో ఉన్న ఎక్కువ మంది భారతీయులు ప్రసిడెంట్‌గా ట్రంప్ కావాలని కోరుకోవటంతోపాటు అనేక రకాలుగా ఆయనఎన్నికలో సహాయపడ్డారని చెప్తారు. ఎన్నికల తర్వాత కారణాలు ఏవైనా ట్రంప్ కావాలనే భారత్‌ను చిన్నచూపు చూస్తున్నారని ఒక విధంగా మోడీని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారని దౌత్యవర్గాలు భావిస్తున్నాయి. ఈ సుంకాల విధింపును తట్టుకొని దేశ ఆర్థిక విధానాలను, వాణిజ్యపరంగా లాభాలు తగ్గకుండా ఏవిధంగా తీర్చిదిద్దాలో అని భారత్ నిర్మాణాత్మకంగా ఆచరణాత్మకంగా తొణక్కుండా వ్యవహరిస్తున్నది. మన దేశ ఎగుమతులు దేశ జిడిపి 1బై5 భాగాన్ని పూరిస్తాయి. యు.యస్ ఎగుమతులు కూడా దాదాపు ఆ విధంగానే ఉండొచ్చు. అందువల్లే భారత్ 40 శాతం ఎగుమతులపై (యు.యస్‌కు చేసేవి) 50శాతం టారిఫ్‌ప్రభావం పడకపోవచ్చు. కొన్ని విధానాల్లో మాత్రం వాణిజ్యపరంగా ఘోరమైన ప్రభావం ఉండక తప్పదు. మైక్రో ఎకనామిక్ ప్రభావం పరిమితంగానే ఉంటుందని ఆర్థిక నిపుణుల అంచనా. అందువల్లే భారత్ చైనాతో రష్యాతో ఆర్థికపరంగాకూడా సంబంధాలు పెంచుకోవడం ఈ పరిస్థితులలో అవసరంగా కనపడుతున్నది. చైనా లాంటి దేశాలకు దగ్గరవటంతోపాటు జిఎస్టీ రేట్స్‌లో మార్పులు చేసి అంతర్గత వాడకాలను అదుపు చేసుకోవటం వల్ల భారీ నష్టాలను చాలావరకు పూడ్చుకొనే అవకాశం ఉంది. చైనాతో సంబంధాలు ఇనుమడింప చేసుకోవటం కూడా కత్తిమీద సాము లాంటిదే. పాకిస్థాన్‌కు లాభం ఎల్లప్పుడూ చేకూర్చాలనే చైనా ఎత్తుగడను భారత దేశం నిజాయితీగా వ్యవహరిస్తూ ఎదుర్కోక తప్పదు. అదే విధంగా అమెరికా దూరంగా జరగడంతో వచ్చే నష్టాన్ని పూడ్చుకోడానికి చైనాకు మరింత దగ్గరయినా ప్రమాదమేనని గత అనుభవాలు చెప్పకనే చెప్తున్నాయి.అందువల్లనే ప్రధాని మోడీ రష్యా, జపాన్‌లతోపాటు ఈస్ట్, వెస్ట్ ఆసియా దేశాలతో కూడా అన్ని రకాల సంబంధాలను మెరుగుపర్చే దిశలో అడుగులు వేస్తున్నారు. దేశ సరిహద్దుల చుట్టూ ఉన్న ఇరుగుపొరుగు దేశాలను కూడా మరింత స్నేహభావంతో చూడక తప్పదు. అమెరికన్ సుప్రీంకోర్టు తీర్పు, కాంగ్రెస్ విధానం, ట్రంప్‌కు వ్యతిరేకంగా ఉంటే ట్రంప్ ప్రచండ వేగానికి కళ్లెం పడ్డట్లే. అంతర్జాతీయ వ్యవహారాలు ఒక పట్టున తేలేవి కావు కానీ స్వలాభపేక్ష లేని భారత్ విధానాలకు అంతిమంగా విలువలతోపాటు విజయం కూడా దక్కాలని ఆశించటం తప్పేమీ కాదు. ●

# గాజాలో మానవతా సంక్షోభం


సి.హెచ్. ప్రతాప్

గాజాపై ఇజ్రాయెల్ దాడులు మొదలై 22 నెలలు పూర్తవుతున్నాయి.హమాస్‌ను శిక్షించాలనే ఉద్దేశంతో ప్రారంభమైన ఈ యుద్ధం, కాలక్రమేణా మానవతా విలువలను పూర్తిగా చిదిమేసింది. లక్ష్యం ఎప్పటికి నెరవేరుతుందో తెలియదు, కానీ గాజా ప్రజలు ఎదుర్కొంటున్న దుస్థితిమాత్రం ప్రతిరోజూ మరింత విషాదంగా మారుతోంది. రెండు మిలియన్లకు పైగా ప్రజలు ఆహార కొరత, నీటి దుర్భిక్షం, వైద్య సదుపాయాల లేమితో జీవనపోరాటం చేస్తున్నారు. తాజా గణాంకాల ప్రకారం ఇప్పటివరకు 69,000 మందికి పైగా మృతి చెందగా, 1,20,000 మందికి పైగా గాయపడ్డారు. మరణించిన వారిలో మహిళలు, చిన్నపిల్లలు అధిక సంఖ్యలో ఉన్నారు. గాజాలోని 85 ప్రజలు (దాదాపు 1.9 మిలియన్లు) నిరాశ్రయులై శిబిరాలలో జీవిస్తున్నారు. నగరాలు బూడిద కుప్పలుగా మారి, శిధిలాల మధ్య చిన్నారులు, వృద్ధులు తలదాచుకునే స్థితికి చేరుకున్నారు. ఆహార సరఫరా దాదాపు పూర్తిగా నిలిచిపోయింది. వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ సంస్థ అంచనాల ప్రకారం, 95శాతం ప్రజలు ఆహార భద్రతలేకుండా ఆకలితో అలమటిస్తున్నారు. తల్లులు తమ శిశువులకు పాలివ్వలేని స్థితిలో, ఉప్పు కలిపిన నీరు ఇచ్చే దృశ్యాలు హృదయాలను కలచివేస్తున్నాయి. ప్రపంచఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, గాజాలోని 70 ఆసుపత్రులు, 65 క్లినిక్స్ పనిచేయలేని స్థితిలో ఉన్నాయి. ఇది కేవలం యుద్ధపు నష్టం కాదు పౌరజీవితంపై మోపబడిన ఉద్దేశపూర్వక శిక్షగా కనిపిస్తోంది. అంతర్జాతీయ చట్టాలప్రకారం, యుద్ధంలో పౌరులను, ముఖ్యంగా మహిళలు, పిల్లలను రక్షించడం తప్పనిసరి. కానీ గాజా పరిస్థితి చూస్తే ఈ నిబంధనలు పూర్తిగా పక్కన పడిపోయాయి. మౌలిక సదుపాయాల ధ్వంసం, వైద్య సహాయం అడ్డుకోవడం, ఆహారాన్ని ఆయుధంలా వినియోగించడం మొదలైనవి ఇవి మానవ హక్కుల ఘోర ఉల్లంఘనలు. ఐక్యరాజ్యసమితి, ప్రపంచ ఆరోగ్య సంస్థ , వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ పునరావృతంగా మానవతా మార్గాలను తెరవాలని విజ్ఞప్తి చేస్తున్నా, ఇవి కార్యరూపం దాల్చడం లేదు. శాంతి చర్చలు ప్రయత్నమైనా, పరస్పర అనుమానం, ఆరోపణలు, భద్రతా హామీల లోపం సమస్య పరిష్కారాన్ని దూరం చేస్తున్నాయి. ప్రపంచ సమాజం తరచూ ఖండన ప్రకటనలు చేస్తోంది. కానీ ఖండనలతో ఆకలితో అలమటిస్తున్న వారికి అన్నం అందదు. ఈ దుస్థితిని ముగించాలంటే, యుద్ధాన్ని తక్షణమే నిలిపివేసి మానవతా సహాయమార్గాలను నిర్బంధ రీతిలో తెరవాలి. ఆసుపత్రులు, పాఠశాలలు, శరణార్థి శిబిరాలను సురక్షిత ప్రాంతాలుగా గుర్తించి, దాడులను పూర్తిగానిషేధించాలి.ఇది కేవలం రాజకీయ లేదా మతపరమైన వివాదం కాదు ఇది మానవత్వానికి ఒక పరీక్ష. ఆకలితో విలవిలలాడుతున్న పిల్లల ముఖాలను చూసి మౌనంగా ఉండటం మన నాగరికతపై మచ్చ వేసే చర్య. ఎవరు సరిగా ఉన్నారు, ఎవరు తప్పు చేశారు అనే తర్కం తరువాత జరగవచ్చు. కానీ ముందుగా జీవించే హక్కు కల్పించడం అత్యవసరం. గాజాలో ఆకలి కేకలు ఆగాలంటే, ప్రపంచ దేశాలు మాటలకే పరిమితం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో ఈ కాలం, చరిత్రలో మానవ హృదయం విఫలమైన నల్ల పుటగా నిలుస్తుంది. రాబోయే తరాలు గాజా బాధను మన నిర్లక్ష్యానికి నిదర్శనంగా గుర్తుంచుకుంటాయి. ●

# మరువలేని నేత.. జన హృదయ విజేత

చంద్రశేఖర్ రావు

దశాబ్దాలు, శతాబ్దాలు గడిచినా చెరగని, చెదరని కీర్తి సముపార్జించి మరణానంతరం కూడా మన ముందు మంచి పనుల రూపంలో సజీవులైన ధన్యజీవులు ఎందరో ఉన్నారు. అరుదైన ఈ అవకాశం అందరికి దక్కదు. కీర్తి శేషులు రాజశేఖర్‌రెడ్డి మరణించి ఒకటిన్నర దశాబ్దం అవుతున్నా నేటికీ పేద ప్రజలు మరిచిపోలేకపోతున్నారంటే ఆ జాబితాలో ఆయన కూడా చేరిపోయారనే అభిప్రాయం కలుగుతుంది. కుటుంబ పరంగా, పార్టీ పరంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో వర్ధంతులు, జయంతులు జరగడం సహజమే. ఎన్నో జరుగుతున్నాయి, చూస్తున్నాం. కానీ వైఎస్‌ఆర్ చనిపోయి పదిహేనేళ్లు పూర్తయినా ప్రజలు మరిచిపోలేకపోతున్నారనే విషయం విస్మరించలేం. కుటుంబ సభ్యులు చనిపోతేనే ఏమిచ్చిపోయారు వెక్కివెక్కి ఏడ్వడానికి అనుకునే రోజులు. భౌతిక కాయం అక్కడ ఉండగానే ఆస్తికోసం, వాటాల కోసం కొట్లాడుకునే దౌర్భాగ్యపు రోజులు. ఈ రోజు చనిపోతే మరుసటి రోజుకు మరిచిపోయే ఈ దురదృష్టపు రోజుల్లో ప్రజలు వైఎస్‌ఆర్‌ను ఇంతగా గుర్తుపెట్టుకున్నారంటే ఆయన లోటును పూడ్చలేదని బాధపడుతున్నారంటే ముఖ్యమంత్రిగా ఆరేళ్లలో ఆయన అందించిన సేవలు కారణమనేది కాదనలేని వాస్తవం. ముఖ్యమంత్రిగా ఆయన చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలు ఆయనను ప్రజలకు అంతగా సన్నిహితం చేశాయి. మూడు దశాబ్దాలకు పైగా ఆయన రాజకీయ జీవితం ఒక ఎత్తైతే ఆరేళ్ల ముఖ్యమంత్రిత్వం మరొక ఎత్తు. అధిష్టానం అడుగులకు మడుగులొత్తి మెప్పు పొంది ఢిల్లీ నుంచి దిగుమతి అయిన ముఖ్యమంత్రి కాదు ఆయన. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడుదుడుకులు, చీకటి వెలుగులు, విషాద వియోగాలు చవిచూశారు. ఆ స్థాయికి ఎదగడం వెనుక ఎంతో సుదీర్ఘ పోరాటంఉంది. మరెంతో చరిత్ర ఉంది. వీటన్నింటిని మించిన శ్రమ ఉంది. యమునికి, శివునికి వెరవని ధీరత్వం ఉంది. గుల్బర్గా మెడికల్ కాలేజీలో చదువుతున్నప్పుడే కాలేజీ విద్యార్థి సంఘంలో పోటీ చేసి గెలుపు పొంది రాజకీయాల పట్ల ఆసక్తి కనబరిచారు. డాక్టరుగా పులివెందులలో కొంత కాలం వైద్య సేవలు అందించినా అందులో ఇమడలేకపోయారు. 1978లో పులివెందులలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆరుసార్లు పులివెందుల నుండి శాసనసభకు, నాలుగుసార్లు కడప నుండి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. జీవితంలో ఓటమి అనేదే ఎరుగని నాయకుడాయన. ఎందుకో ఏమో కానీ ఇన్నిసార్లు ఎన్నికైనా, ప్రజా మద్దతు ఎంత ఉన్నా, ఎన్ని అవకాశాలు వచ్చినా అధిష్టానం పక్కకు పెట్టింది. అసమ్మతివాది అనే నిందను భరించారు. ఇందుకు కారణం ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌ను అభిమానించే వారి కంటే అసూయపడేవారే ఎక్కువ అనిచెప్పొచ్చు.మంత్రిత్వం, పదవులు,తమకు ఇచ్చినా, ఇవ్వకపోయినా వైఎస్సార్‌కు మాత్రం ఇవ్వొద్దని హస్తినకు చేరి అధిష్టానం చెవిలో ఇల్లు కట్టుకొని చెప్పేవారు.అందుకే 2004 వరకు ఎమ్మెల్యేగా, ఎంపిగా ఎంతో అనుభవం ఉన్నా ఒక్క అంజయ్య మంత్రివర్గంలో కొద్ది కాలం తప్ప మంత్రి అయ్యే అవకాశం దక్కలేదు. 2004లో పాదయాత్ర ఆయన రాజకీయ జీవితాన్నిమలుపు తిప్పించింది. చేవెళ్ల నుంచి శ్రీకాకుళం వరకు దాదాపు పధ్నాలుగు వందల కిలోమీటర్లకు పైగా ఎర్రటి ఎండలో ఆయన చేసిన పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో మార్పుతెచ్చింది. కాళ్లవాచి పుండ్లు అయినా జ్వరంతో లేవలేని పరిస్థితి ఎదురైనా ఆరోగ్యరీత్యా పాదయాత్ర విరమించుకోమని ఎందరు ఎన్నివిధాలుగా చెప్పినా వినకుండా తన లక్ష్యసాధనకు కొనసాగించారు.2004లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీని ఒంటిచేత్తో గెలిపించారనే ఘనత వైఎస్సార్ దక్కించుకున్నారు. అప్పుడు కూడా ముఖ్యమంత్రి పీఠాన్ని ఆయనకు ఇచ్చేందుకు హస్తినలోని కొందరు పెద్దలు మోకాలొడ్డే ప్రయత్నం చేశారు. వైఎస్సార్ కాక మరెవరినైనా అధిష్టానం దిగుమతి చేస్తే ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎదురు తిరిగే పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణం నుంచి ఆయన పదవిని సద్వినియోగం చేసుకునేందుకు అన్నిరకాల ప్రయత్నాలు ఆరంభించారు. అందులో భాగంగానే లాల్‌బహదూర్ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేయగానే ఉచిత విద్యుత్‌తోపాటు అంతవరకు ఉన్న రైతుల విద్యుత్ బకాయిల రద్దు చేసే ఫైలుపై సంతకం చేసి రైతుల్లో విశ్వాసం పెంచారు. ఇంత కాలానికి రైతుల గూర్చి ఆలోచించే నాయకుడు వచ్చాడని రైతాంగంలో ఒక ఆశ ఏర్పడింది. సంక్షేమ కార్యక్రమాలవైపు దృష్టిసారించారు.ప్రధానంగా అప్పట్లో కేన్సర్,గుండె, కిడ్నీ వంటి వ్యాధులు సోకితే యముని పిలుపు కోసం ఎదురు చూడడం తప్ప ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేద నిర్భాగ్యులెందరికో 'ఆరోగ్య శ్రీ' వంటి పథకం ప్రవేశపెట్టి తమకు ఆపదలో సహాయపడేందుకు ప్రభుత్వం ఒకటుందని నమ్మకం కలిగించారు. అర్ధరాత్రి అయినా వైద్యసేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన 108 తదితర పథకాలు వైఎస్సార్‌ను పేద ప్రజల గుండెల్లో నింపాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా లక్షలాదిమంది విద్యార్థులకు ఊరట కలిగించడంతో ముఖ్యంగా పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో చేయూతనిచ్చింది. 'న భూతో న భవిష్యత్' అన్నట్లుగా రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనట్లుగా లక్ష కోట్లకు పైగా వెచ్చించి చేపట్టిన జలయజ్ఞనం కూడా కొంత మేరకు ఆయన ప్రతిష్టను ఇనుమడింపచేసింది. పడకేసిన పోలవరానికి రాజశేఖర్‌రెడ్డే తిరిగి ప్రాణంపోశారని చెప్పొచ్చు. గోదావరి నుండి సముద్రంలోకి వృధాగాపోతున్న వేలాది టిఎంసిల నీటిని కొంతలో కొంతయినా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఆనాటి బ్రిటిష్ పాలకులు 1941 లోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఏదో ఒక ఆటంకంతో ఆ పథకం ఆనాటి నుంచి నత్తనడక నడుస్తున్నది. ఒక దశలో వందలాదికోట్ల రూపాయల వ్యయంతో తాడిపూడి, పుష్కర, ఎత్తిపోతల పథకాల నిర్మాణం జరిగిన తర్వాత పోలవరం కథ ముగిసిపోయిందనుకున్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రి అయిన తర్వాత స్వయంగా ఢిల్లీలోని ఆఫీసుల చుట్టూ తిరిగి చాలా వరకు క్లియరెన్స్ తెప్పించి అడ్డంకులు దాటించి మళ్లీ ప్రాణం పోశారు. ఇక తన అనుచరులకు సహాయం అందించడంలో ఏమాత్రం వెనుకడుగు వేసేవారు కాదు. ఎలాంటి ఇబ్బందుల్లో ఇరుక్కున్నా వైఎస్సార్ ఉన్నారులే, ఆయన చూసుకుంటారనే ధీమా వారిలో ఉండేది. తాను నమ్మినవారినే కాదు తనను నమ్మినవారికి కూడా ఆపన్న హస్తం అందించేవారు.వైఎస్సార్ ఆకస్మిక మరణాన్ని జీర్ణించుకోలేక అసువులు బాసిన వారెందరో ఉన్నారు.ఇప్పటికి కూడా నిరుపేదలకు కష్టమొస్తే అధికారులు ఇబ్బంది పెడితే వైఎస్సార్ ఉంటే ఇలా జరిగేదా అని అంటూ ఆవేదన చెందేవారు గ్రామాల్లో కోకొల్లలు. మొత్తం మీద అటు పేదలు, ఇటు పెద్దలు ఆయనపై ఎంతో అభిమానం పెంచుకున్నారు. ఆయన ఒక్కసారిగా కనుమరుగైపోయేసరికి జీర్ణించుకోలేకపోతున్నారు. ఏదిఏమైనా ఇన్ని కోట్ల మందితో ఒక వ్యక్తి జీవితం ముడిపడి ఉండడం అరుదైన అసాధారణ విషయమే. సార్థకమైన జీవితం ఆయనది. రాజశేఖర్ రెడ్డి తనువు చాలించగా తరాలు అంతరించినా ఆయన చేసిన పనులు, చేపట్టిన పథకాలు ఆయన్ను ప్రజల హృదయాల్లో సజీవంగా ఉంచుతాయి. ●



నేడు రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి

# ప్రజావాక్కు



## పెరుగుతున్న సైబర్ నేరాలు

ఇటీవలి కాలంలో సాంకేతికత విస్తృతంగా అందుబాటులోకి రావడంతో స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్, డిజిటల్ చెల్లింపులుపెరిగినప్పటికీ, వాటితోపాటు సైబర్ నేరాలు కూడా ఆందోళనకర స్థాయికి చేరాయి. జాతీయ సగటు సైబర్ క్రైమ్ రేటు 4.8 శాతం కాగా, తెలంగాణలో ఇది 40.3 శాతానికి పెరిగి దేశంలో అగ్రస్థానంలో నిలవడం గంభీరమైన సమస్య. సైబర్ నేరాల ధోరణులు మరింత దారుణంగా మారాయి. హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగి క్రిప్టో పెట్టుబడుల పేరుతో 2.8 కోట్లు కోల్పోవడం, కర్ణాటకలో రిటైర్డ్‌ఉద్యోగి 50లక్షలు దోచేయబడడం,ఢిల్లీలో విద్యార్థిని వ్యక్తిగత సమాచారం కోల్పోవడం వంటి సంఘటనలు దీనికి నిదర్శనాలు. బిఎస్‌ఎన్‌ఎల్ డేటా లీకులు మన సైబర్ భద్రతా లోపాలను బహిర్గతం చేశాయి.

- సి.సాయిరుత్విక్, శ్రీకాకుళం

## యూరియా కొరతతో ఇబ్బందులు

యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యం రాష్ట్రవ్యాప్తంగా ఉన్నది. ఎందుకు ఈ పరిస్థితి దాపురించింది. అంటే ప్రణాళిక లోపం అని చెప్పక తప్పదు. యూరియా స్టాక్ పాయింట్స్ నిర్మించుకుంటే ఆ సమస్య రాకపోయేది. వర్షాకాలంలో రైతులకు అవసరం అయిన వస్తువులలో యూరియా ఒకటి. మరి ఎందుకు అవసరానికి యూరియా లేకపోతే ఏమి లాభం అని రైతులు చెపుతున్న మాటలు విచారం కలిగిస్తున్నాయి. గత దశాబ్ద కాలంలో ఎన్నడూ ఈ పరిస్థితి దాపురించలేదు అని రైతులే చెపుతున్న పరిస్థితి ఉంది. ఇప్పటికైన ఒక ఐఎఎస్ సారథ్యంలో కమిటిని ఏర్పాటుచేసి సమస్య పరిష్కారం చెయ్యాలి.

- భారత అవినాష్, జనగామ

## పెంచుడేనా తగ్గింపు లేదా?

దేశంలో నిత్యావసర వస్తువుల సరుకుల ధరలు పెంచుడే గాని తగ్గింపు లేదు. సిలిండర్, పెట్రోల్, డీజిల్, బంగారం, కూరగాయలు, వస్తువులు, ఆహార పదార్థాలపై జీఎస్టీ, చార్జీలు, బ్యాంక్ రుణాల వడ్డీ రేట్లు ఒకటేమిటి అన్నీ పెరిగి సామాన్యుడు,మధ్యతరగతి ప్రజలు అవస్థలు పడు తున్నారు. కావున ప్రభుత్వం ధరల నియంత్రణ మార్గం వెతకాలి. సామాన్యులకు ఊరట కల్పించాలి.

- డి.చాంద్ బాషా, కర్నూలు

## మోడీ చైనా పర్యటన

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, భారత్‌పై విధించిన 50 శాతం టారిఫ్‌లు మన దేశ ఆర్థికవ్యవస్థపై కొంత మేరకు ప్రతికూల ప్రభావం పడేది. కొంతమేరకు వాస్తవమే అయినా కూడా ఇలాంటి సంక్షోభ సమయంలోనే మన సత్తా ఏంటో చాటాలి. ముఖ్యంగా మనం అమెరికాకు ఎగుమతి చేసే వస్త్ర పరిశ్రమ, ఆక్వా పరిశ్రమలఎగుమతులను రీరూట్ చేసుకోవాలి. అమెరికా పొగరు అణచటానికి త్వరలో చైనాలో తీయంజిన్ వేదికగా జరగనున్న షాంఘై సహకారం సదస్సు (ఎస్.సి.ఓ ) లో చైనా ప్రధాని జిన్‌పింగ్‌తో పాటు భారత ప్రధాని మోడీ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో పాటు వర్తమాన దేశాలు పాల్గొంటున్నాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడుతున్న వేళ మోడీ చైనా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

-వెగ్గళం శ్రీనివాస్, హైదరాబాద్

## స్టడీ సర్కిల్ ఎంతో చేయూత

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలలోని నిరుద్యోగ పట్టభద్రులు ఎందరో తెలివైన వారున్నారు. ఉన్నత స్థాయి ప్రవేశ పరీక్షలకు దూరంగా ఉన్న నగరాలలో కోచింగ్ కోసం, ప్రస్తుతం లక్షలో ఖర్చు భరించే స్తోమత లేదు. ఈ క్రమంలో అటువంటి కుటుంబాల పిల్లలకు ప్రభుత్వం నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్స్ ఎంతో చేయూత. వాటిని ఇంకా అభివృద్ధి చేయడం అవసరం. ఉత్తరాంధ్రకు ఉన్న సెంటర్‌ను బలోపేతం చేయుటకు అభ్యర్థులు విన్నపం ఇవ్వడం ఎంతో సమంజసం. రాష్ట్ర సంక్షేమ శాఖ వీటికి ప్రాధాన్యం ఇచ్చి ఔత్సాహిక విద్యార్థులకు మంచి ఆఫీసర్లుగా తీర్చి దిద్దగలడు. ఈ ఘనత ప్రభుత్వానికి సహాయం చేసే వ్యక్తులకు చెందుతుంది. కృషిని ప్రోత్సహించే ఆలోచనే ఉపాధిని సృష్టిస్తుంది.

-బొల్లోజు మేఘనాధం, విశాఖపట్నం

## లడ్డూను వేలం వేయొద్దు

ఈ మధ్యన అనేకులు గణేశ నవరాత్రులలో భాగంగా దేవునికి సమర్పించిన లడ్డూ ప్రసాదాన్ని బహిరంగంగా వేలం వేయటం వెనుక ఆధ్యాత్మిక అంశం కన్నా వ్యాపార, ప్రచార ధోరణి కనిపిస్తోంది. అసలు దేవుడి ప్రసాదాన్ని బహిరంగంగా వేలం వేయటం అన్నది ఎంతవరకు సబబు. లడ్డూను వేలంలో కొనుకున్న సదరు వ్యక్తి ఆ లడ్డూను తన మిత్ర పరివారానికి పంచుకుంటాడు తప్ప నిమజ్జనం రోజున దర్శించుకున్న భక్తుడికి అందకుండా పోతోంది. భక్తులకు పంచాలి.

-కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గుంటూరు వార్త

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష

గుంటూరు–ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 1: జిల్లాలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నిర్దేశించిన 11,049 ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి సెప్టెంబరు 15వ తేదిన లబ్దిదారులు గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ మినీ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ తో కలసి హౌసింగ్, డిస్ట్రిక్ట్ వాటర్ ప్లాన్, గ్రామ,వార్డు సచివాలయం, ఉపాధి హామీ పథకం, స్వామిత్వ, అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా సెప్టెంబరు 15వ తేదిన 3 లక్షల ఇళ్ళు ఒకేసారి గృహప్రవేశాలు చేయాలని నిర్ణయించారని, దీనిలో



జిల్లాకు 11,049 ఇళ్ళు లక్ష్యం నిర్దేశించారన్నారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యంలో ఇప్పటికే దాదాపు 7,000 ఇళ్ళు పూర్తి అయ్యాయని, మిగతావి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. హౌసింగ్ అధికారులను సమన్వయం చేసుకుంటూ అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ఇళ్ళనిర్మాణాల పెండింగ్ పనులు పూర్తి అయ్యేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఇటీవల కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ హౌసింగ్ నిర్వహించిన సమీక్షలో పలు సూచనలు అందించారని, నిర్మాణాలు పూర్తి అయిన ఇళ్ళలో లబ్దిదారులు నివసించేలా అవగాహన కల్పించాలన్నారు. లే అవుట్లలో అవసరమైన మౌలిక సౌకర్యాలపై ప్రతిపాదనలు అందించాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం ద్వారా ఇళ్ళు నిర్మించుకోవటానికి ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. భూగర్భ జలాల పెంపుదలకు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం విలేజ్ వాటర్ యాక్షన్ ప్లాన్ ను అందించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డులను ఈటీపీఎస్ లో ప్రతి రోజు నిర్దేశించిన లక్ష్యాల మేరకు నమోదు చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు సంబంధించి కౌసలం సర్వే ను పూర్తి చేయాలని, వాట్సప్ గవర్నన్స్ పై ప్రజలకు అవగాహన కోసం ర్యాలీలు నిర్వహించాలన్నారు. స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీని పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటటం, అవెన్యూ ప్లాంటేషన్, ఫొడర్ ప్లాంటేషన్, పశువుల పాకలు నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. స్వామిత్వ ద్వారా గ్రామాల్లో జరుగుతున్న సర్వే పనులను వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో సీపీఓ శేషశ్రీ,డీఆర్డీఏ పీడీ టీవీ విజయలక్ష్మి, హౌసింగ్ పీడీ ప్రసాదు, డ్వామా పీడీ శంకర్, డీపీఓ సాయికుమార్, భూగర్భజలవనరుల శాఖ ఉపసంచాలకులు వందనం పాల్గొన్నారు.

## 9న 'నూటా' ఎన్నికలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు1, ప్రభాతవార్త: వర్సిటీలో అధ్యాపక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక కోసం నిర్వహించే నూటా ఎన్నికలు ఈనెల 9న జరుగనున్నాయి. ఈమేరకు ఎన్నికల అధికారి ఆచార్య ఎస్.మురళీమోహన్ నోటిఫికేషన్ విడుదల చేశారు. సోమ, మంగళ, బుధ వారిల్లో అభ్యర్థుల నామినేషన్, 4వ తేదీన నామినేషన్‌ల ఉపసంహరణ, 9న ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రెసిడెంట్–1, వైస్‌ప్రెసిడెంట్–1, సెక్రటరీ–1, జాయింట్ సెక్రటరీ–1, ట్రెజరర్–1, సైన్స్ కోర్సుల ప్రతినిధిలు–2, ఆర్ట్స్ కోర్సుల ప్రతినిధులు–2 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారు.

**11న వ్యవస్థాపక దినోత్సవం**

వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం ఈనెల 11న నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈమేరకు సోమవారం అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశం ఏర్పాటుచేశారు. ప్రతీ ఏడాది 11మంది విశిష్ట వ్యక్తులను గుర్తించి వారిని వ్యవస్థాపక దినోత్సవం రోజున సన్మానిస్తారు. ఈ ఏడాది చేసే కార్యక్రమాలపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు.

## సీయంగా చంద్రబాబు 30ఏళ్ల ప్రస్థానంపై వేడుకలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు1, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 30ఏళ్ళ క్రితం తొలిసారి సీయంగా బాధ్యతలు తీసుకున్న రోజును పురస్కరించుకుని సోమవారం వర్సిటీ వద్ద టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేశారు. వర్సిటీ ప్రధానద్వారంవద్ద ఏర్పాటు చేసిన



కార్యక్రమంలో టిఎన్‌టియుసి, టిఎన్ఎస్ఎఫ్ సమన్వయకర్త డాక్టర్ మండూరు వెంకటరమణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నేటి యువతకు ఆదర్శప్రాయుడన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్నాడని గుర్తుచేశారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలు యువత అలవర్చుకోవాలని సూచించారు. టిఎన్ఎస్ఎఫ్ వర్సిటీ అధ్యక్షుడు బత్తుల హేమంత్‌కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేస్తున్న ఆయన సేవలు అజరామరం అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచి నవ్యాంధ్ర అభివృద్ధిలో భాగస్వాములుగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోషియాలజీ అండ్ సోషల్‌వర్క్ విభాగాధిపతి ఆచార్య యం.త్రిమూర్తిరావు, టిఎన్‌టియుసి అధ్యక్షుడు వి.విష్ణుప్రసాద్, వై.రాధాకృష్ణ, జి.శ్రీనివాస్, ధనుంజయ్, రాజేంద్ర, డైలీవేజ్ యూనియన్ అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి నీలకంఠేశ్వరరావు, దిల్లేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు యశ్వంత్, శిరీష్, అనీల్, ఉపేంద్ర, పూర్ణ, మోహన్, సింహాద్రి, విజయ్ పాల్గొన్నారు.

## 3న స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా స్థాయి సమావేశం



గుంటూరు విద్య, సెప్టెంబర్1, ప్రభాతవార్త: ఈనెల 3 వ తేదీన స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా సమావేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జరగనున్నదని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ తెలిపారు. స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ ను వివిధ జిల్లాల్లో మరింత బలోపేత దిశగా చేయడానికి, ఉమ్మడి గుంటూరు జిల్లాలోని నాయకత్వాన్ని మరింతగా బలపరచడానికి ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత పటిష్టంగా నడపటానికి కార్యకర్తలను నాయకులను సమాయత్తం చేయడానికి ఈ సమావేశంలో దిశా నిర్దేశం చేయటం జరుగుతుందన్నారు 3 వ తేదీన జరిగే సమావేశానికి ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు హాజరుకావాలని, వారు సూచనలు సలహాలు ఇవ్వాలని ఏసుబాబు మాదిగ విజ్ఞప్తి చేశారు.


## సిపిఎస్, జిపిఎస్‌లను రద్దు చేయాలి.. లేదంటే బలిదానాలకు సిద్ధం
### గుంటూరు జిల్లా ఐక్యవేదిక చైర్మన్ చాంద్ బాష

గుంటూరు విద్య, సెప్టెంబర్1, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయము నందు జిల్లా కార్యవర్గం సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఐక్యవేదిక చైర్మన్ చాంద్ భాష మాట్లాడుతూ 192004 నుంచి ఉద్యోగులకు ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన సి పి ఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరితే నాటి ప్రభుత్వం జి పి ఎస్



విధానాన్ని తీసుకొచ్చి మరొక గుదిబండను మెడకు చుట్టినట్టుగా చేసిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాస్వామ్యంలో ప్రజలకు దాదాపుగా 40 సంవత్సరాలు సేవ చేస్తే పెన్షన్ లేకుండా సిపిఎస్ విధానాన్ని తీసుకురావటాన్ని జిల్లా ఐక్యవేదిక చైర్మన్ తప్పు పట్టారు .అదేవిధంగా రాజకీయ నాయకులకు ఐదు సంవత్సరాలు పనిచేస్తే పెన్షన్ ఇవ్వటాన్ని గుర్తు చేశారు. ఇప్పటికైనా సరే ఈ ప్రభుత్వం వాటి పైన పునరాలోచన చేసి ఉద్యోగులకు ఉపాధ్యాయులకు మేలు కలిగే విధంగా ఓపిఎస్ విధానాన్ని తక్షణమే ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యోగులు ఆత్మబలిదానానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. లేదంటే ఇక ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు . జిల్లా సంయుక్త కార్యదర్శి లక్ష్మీ ్మనారాయణ ,నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు,నగర శాఖ సహాయ అధ్యక్షులు కొటేశ్వరరావు, శాఖ ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద రత్తయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమలత, జిల్లా కార్యదర్శి సుమిత్రా దేవి , జిల్లా ఉపాధ్యక్షులు పద్మజ ,ఆలీసు, షబానా పాల్గొన్నారు.

## రేషన్ కార్డు ఇక స్మార్ట్ కార్డుగా ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



గుంటూరు విద్య, సెప్టెంబర్1, ప్రభాతవార్త: రాష్ట్రంలో రేషన్ కార్డు ఇక స్మార్ట్ కార్డులుగా రాష్ట్ర ప్రభుత్వం పరిగణిస్తున్న నేపథ్యంలో సెప్టెంబర్ 1వ తేదీ నుండి అన్ని రేషన్ డిపోలలో స్మార్ట్ కార్డులను పంపిణీ ప్రారంభమైందని ఈ నేపథ్యంలోనే గుంటూరు రూరల్ నల్లపాడు ఎస్సీ కాలనీలోని డిపో నెంబర్ 228లో స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రారంభించినట్లు గుంటూరు నగరపాలక సంస్థ 27వ డివిజన్ కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మి ్మ తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని ఆమె చేతుల మీదుగా కార్డుదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఇలాంటి మంచి ప్రజా ప్రయోజనకరమైన కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభించిన సీఎం చంద్రబాబు కు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## రాజధాని యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ ప్రారంభం

గుంటూరు–ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 1: ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్శిటీతో కలిసి రాజధాని ప్రాంత యువత, మహిళలకై ఉచిత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా ఉపాధి అవకాశాలను పెంచే పలు నైపుణ్యాలను అందించేందుకు దిళిదీతి కృషి చేస్తోంది. ఈ శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత రవాణా సౌకర్యం, భోజన వసతి కల్పించబడుతోంది. అమరావతిలోని ఎస్ఆర్ఎం క్యాంపస్‌లో ఈ శిక్షణను ప్రారంభించి ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. అమరావతిలోని 25 గ్రామాలకు చెందిన 103 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్వాతి లేఖ(అసిస్టెంట్ మేనేజర్), రత్నకిశోర్ ఉచిత శిక్షణకు సంబంధించిన వివరాలు, శిక్షణ అనంతరం



లభించే ఉద్యోగావకాశాలు వివరించారు. అనంతరం ఎస్ఆర్ఎం వర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.డ్తి. సతీష్ కుమార్ అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాలలో అందించబడే కోర్సుల వివరాలు, తదితర అంశాల గురించి మాట్లాడారు. సిఆర్డిఏ సామాజిక సంక్షేమ దీదిదీవీ బొర్రా శ్రీనివాసరావు గారు సిఆర్డిఏ ద్వారా రాజధాని



యువత, మహిళలకు అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పన గురించి వివరించారు. భవిష్యత్తులో రాజధాని యువత, మహిళలకు మరిన్ని ఉపయుక్త కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రోగ్రాం హెడ్ ఏ. బాలమురుగన్ గారు అభ్యర్థులు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. దిళిదీతి సీనియర్ లైవ్‌లీహుడ్ స్పెషలిస్ట్ శంకర్, జూనియర్ లైవ్‌లీహుడ్ స్పెషలిస్ట్ నరసింహం కార్యక్రమ నిర్వహణలో సహకరించారు. ఈ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో బిళీగి అసిస్టెంట్(టాలీతో సహా), కంప్యూటర్ నెట్‌వర్క్ స్టోరేజ్, జులిళీ। డిజైన్ ఇంజనీర్, ఎంబెడెడ్ డిజైన్ ఇంజనీర్, సైబర్ సెక్యూరిటీ, సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్(డిజిటల్ మార్కెటింగ్) వంటి కోర్సులలో ఉచిత శిక్షణ అందించబడుతోందని.. ఇంటర్మీడియట్ నుంచి బీ.టెక్, బీ.కాం వరకు అర్హత ఉన్న విద్యార్థులు 2–3 నెలల పాటు ఈ కోర్సులను అభ్యసిస్తున్నారని బొర్రా శ్రీనివాసరావు గారు తెలిపారు. అలాగే కంప్యూటర్ నెట్‌వర్క్ స్టోరేజ్, జులిళీ। డిజైన్ ఇంజనీర్, ఎంబెడెడ్ డిజైన్ ఇంజనీర్, సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్(డిజిటల్ మార్కెటింగ్) కోర్సులలో చేరేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని తరగతులకు హాజరు కావొచ్చన్నారు. పూర్తి వివరాలకై లైవ్‌లీహుడ్ స్పెషలిస్ట్ శంకర్‌ను 9848424207 నెంబరులో సంప్రదించవచ్చని సూచించారు.

## 'హెచ్ ఐ వి గురించి చర్చిద్దాం ' పుస్తకావిష్కరణ

గుంటూరు–ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్1: సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్‌శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణసంస్థ రూపొందించిన "హెచ్ ఐ వి / ఎయిడ్స్ పై అవగాహన కోసం 60 రోజుల విస్తృత ప్రచారం" పై రూపొందించిన పుస్తకాన్ని మరియు "హెచ్ ఐ వి గురించి చర్చిద్దాం / హెచ్ ఐ వి నినివారిద్దాం" పై రూపొందించిన కరపత్రాన్ని , పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ , జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్కె .ఖాజావలి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి,



డియంఅండ్ హెచ్ ఓ డా.విజయలక్ష్మీ , ఆర్ డి ఓ కె.శ్రీనివాస రావు లతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ తల్లి నుండి శిశువుకు , కలుషితమైన సూదులు లేదా సిరంజిలను పంచుకోవడం ద్వారా , కలుషితమైన రక్త మార్పిడి ద్వారా , వ్యాధి సోకిన వ్యక్తితో కండోమ్ లేకుండా లైంగిక చర్యలో పాల్గొనడం తదితర కారణాల వలన హెచ్ ఐ వి వ్యాప్తి చెందుతున్నారు. హెచ్ ఐ వి ని పూర్తిగా నిర్మూలించాలంటే వ్యాధి సోకిన వ్యక్తులకు వివక్ష లేని వాతావరణం కల్పించడం ద్వారా మరియు సమాన హక్కులు ఉంటాయని గుర్తించడం ద్వారా మాత్రమే వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి తీసుకునే చర్యలు సఫలం అవుతాయని తెలిపారు.

## అత్యవసర ఆరోగ్య సేవలను అందించే వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు–ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్1: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సహకారంతో అత్యవసర ఆరోగ్య సేవలను అందించే క్రమంలో భాగంగా భవ్య సంస్థ ద్వారా అందించనున్న 190 వాహనాల్లో మొదటి విడతగా గుంటూరు జిల్లా తెనాలి ప్రాంతానికి మంజూరు చేసిన వాహనాన్ని సోమవారం కలక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ తో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా కేటాయించిన అంబులెన్సు లో



వెంటిలేటర్ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 24 అంబులెన్సు లు ఉన్నాయని , వీటిలో 15 బేసిక్ లైఫ్ సపోర్ట్ అంబులెన్సులు , 9 అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్ అంబులెన్సులు వున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ ఎన్ ఎస్కె ఖాజావలి , డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మి,, డీసీహెచ్ ఎస్ డాక్టర్ బి.వి.రంగారావు , జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి. రమణ , ఎన్ టీ ఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ .విజయ్ ప్రకాష్ , 108 డిస్ట్రిక్ట్ మేనేజర్ పి. బాలకృష్ణ , సిబ్బంది పాల్గొన్నారు.

## నేషనల్ ఎస్సీ ఫెలోషిప్స్ నిర్వహణపై అధ్యయనం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు1, ప్రభాతవార్త: భారత ప్రభుత్వ సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ ఎస్సీ ఫెలోషిప్ నిర్వహణపై అధ్యయనం జరిగింది. ఈ మేరకు మంత్రిత్వ శాఖ ఢిల్లీ నుంచి పరిశోధకులు అశోక్ ఏఎన్‌యుకు వచ్చారు. వర్సిటీలో నేషనల్ ఎస్సీ ఫెలోషిప్ తీసుకునే పరిశోధకులతో మాట్లాడారు. వీరి నుంచి ఫెలోషిప్స్ నిధులు విడుదల, ఫెలోషిప్స్ వల్ల పరిశోధనల మెరుగు, ఫెలోషిప్ పొందేందుకు ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అనే అంశాలపై ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. వర్సిటీలో జెఆర్ఎఫ్, ఎస్ఆర్ఎఫ్ ఫెలోషిప్‌లను 16 మంది పొందుతున్నారు.

## మహిళలకు గౌరవం పెంచిన సీఎం చంద్రబాబు: మంత్రి అనిత

పిడుగురాళ్ల, సెప్టెంబరు 1 ప్రభాతవార్తః నేటి సమాజంలో మహిళలకు గౌరవం పెంచేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్త్రీశక్తి పథకాన్ని ప్రవేశపెట్టి మహిళల అభివృద్ధికి తోడ్పడుతున్నారని రాష్ట్రం హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం పిడుగురాళ్ల పట్టణంలో ఏర్పాటు చేసిన సూపర్‌సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధికి కేరాఫ్ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. చంద్రబాబునాయుడుకు మహిళలంటే ఎంతో గౌరవమన్నారు. మహిళలకు ఉచిత బసఉ్సు సౌకర్యం కల్పించారన్నారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. పెన్షన్ పెంపుదల, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు, మూడు ఉచిత సిలిండర్లు వంటి పథకాలకు ప్రజల మన్ననలు పొందారన్నారు. రాక్షస పాలనలో వైసీపీ అధినేత జగన్‌రెడ్డి ముందుంటారన్నారు. తల్లిని, చెల్లిని బజారుకు ఈడ్చిన ఘనత జగన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. బాబాయిని గొడ్డలి వేటుతో చంపి అది చంద్రబాబునాయుడుపై నెట్టాలనుకోవడం సిగ్గు చేటన్నారు. జగన్ హయాంలో లిక్కర్ మాఫియా, ఇసుక మాఫియా, గంజాయి మాఫియా పెట్రేగిపోయాయన్నారు. ప్రజలు 11 సీట్లతో తగిన గుణపాఠం చెప్పారన్నారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు మహిళలంటే గౌరవమని, వారి అభివృద్ధికి నేనున్నానంటూ ముందు ఉంచడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. పార్టీ





కష్టకాలంలో చంద్రబాబునాయుడు నేనున్నానంటూ ఆత్మగౌరవ యాత్ర ద్వారా గురజాల నియోజకవర్గం నుంచి పాదయాత్రగా తీసుకురావడం ఆయన ధైర్యానికి నిదర్శనమన్నారు. గురజాల నియోజకవర్గ ప్రజలు నాలుగుసార్లు ఆయన్ను శాసనసభ్యునిగా ఎన్నుకోవడం ఇందుకు నిదర్శనమన్నారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన 'కూటమి' ప్రభుత్వం: మంత్రి గొట్టిపాటి రవికుమార్ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చే ప్రభుత్వం ఎన్డీఏ అని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సూపర్‌సిక్స్ హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. తల్లికి వందనం పథకం కింద ప్రతి తల్లి బ్యాంకు ఖాతాలో ఒక్కో విద్యార్థికి రూ. 13 వేల చొప్పున జమ చేసి ప్రతి తల్లి కళ్లల్లో ఆనందం చూశారన్నారు. ఎన్నికలకు ముందు లోకేష్ పాదయాత్రలో ఎంతో మంది యువత ఉద్యోగాలు లేక తమ సమస్యలను లోకేష్‌కు వివరించారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాల కల్పనకు రూపకల్పన చేశారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలు, దౌర్జన్యాలకు ఇక్కడి నుంచి తరలివెళ్లిన ఇండస్ట్రీస్‌ను మరలా



రాష్ట్రానికి వచ్చేలా కృషి చేసిన లోకేష్ తండ్రికి తగ్గ తనయునిగా మంత్రి గొట్టిపాటి కొనియాడారు. వైఎస్ జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగిన నాయకుడు చంద్రబాబు అని గ్రహించిన ప్రజలు అత్యధిక మెజార్టీతో కూటమిని గెలిపించారన్నారు. గురజాల నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనించేందుకు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. స్త్రీశక్తి మహాసభకు భారీగా మహిళలు తరలిరావడమే ఇందుకు నిదర్శనమన్నారు.

**నాకు రాజకీయ జీవితం అందించిన వ్యక్తి అన్న ఎన్టీఆర్:**

**-చంద్రబాబుతో కలిసి పనిచేయటం ఎంతో ఆనందంగా ఉంది: ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు**

తన 29 యేళ్ల రాజకీయ జీవితంలో మొదటిగా శాసనసభ్యునిగా పోటీ చేసేందుకు రాజకీయ జీవితాన్ని అందించిన అన్న నందమూరి తారక రామారావును ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గుర్తు చేసుకున్నారు. స్త్రీశక్తి మహాసభలో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశీర్వాదంతో తాను ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలవడం ఆనందంగా ఉందన్నారు. 1995 సెప్టెంబరు 1వ తేదీన నారా చంద్రబాబునాయుడు



ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు తాను ఎమ్మెల్యేగా ఉండడం ఆనందంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు ఒక మాట గుర్తు చేశారని, తాను చదువుకునేప్పుడు తన తల్లి కట్టెల పొయ్యి మీద వంట చేయడం చూశానని, తనకెంతో బాదేసిందని, అందుకే మహిళలకు మూడు సిలిండర్లు ఉచితంగా అందించాలనుకోవడం మహిళలపై ఆయనకున్న గౌరవాన్ని తెలియజేస్తుందన్నారు. రాష్ట్రంలో జనసేన, బీజేపీతో కలిసి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేసి అందరి సలహాలు తీసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ఏకైక ధ్యేయమన్నారు. జగన్‌రెడ్డి అరాచక పాలనకు తల్లిని, చెల్లిని బజారుకు లాగడం ఆయనకు మహిళలపై ఎలాంటి అభిప్రాయం ఉందో తెలుస్తుందన్నారు. తన సొంత బాబాయిని గొడ్డలి పెడుతూ చంపిఆ నిందను చంద్రబాబునాయుడుపై నెట్టాలనుకోవడం ప్రజలందరూ గమనించారన్నారు. జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి సర్వనాశనం చేశారన్నారు. మహిళల అభివృద్ధే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు డైరెక్టర్ జంగా కృష్ణమూర్తి, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, నన్నపనేని రాజకుమారి, మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, నియోజకవర్గ పరిశీలకుడు కళ్లం రాజశేఖరరెడ్డి, యువనేత నిఖిల్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## హోంమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన పల్నాడు జిల్లా ఎస్పీ 'కంచి'

నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : హోంమంత్రి వంగలపూడి అనితను సోమవారం పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. పిడుగురాళ్ళ పట్టణానికి విచ్చేసిన హోంమంత్రి అనితను ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. స్త్రీ శక్తి కార్యక్రమంలో పాల్గొనేందుకు వారు రావడం మహిళలకు ఉత్సాహాన్ని ఇచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ కె.శ్రీనివాస రావుతో పాటు అదనపు జే.వి.సంతోష్ పాల్గొన్నారు.



**ఉద్యోగ విరమణ చేసిన ఏఎస్ఐను సత్కరించిన ఎస్పీ...**

ఉద్యోగ విరమణ చేసిన ఏఎస్ఐను సోమవారం జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు స్థానిక కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. పోలీస్‌శాఖలో దీర్ఘకాలంగా సేవలందించి ఏఎస్ఐ ఏ.వి.ఎస్.రవికుమార్‌కు భగవంతుడు మంచి ఆరోగ్యాన్ని అందించాలని ఆకాంక్షించారు. గతంలో రవాణా సౌకర్యాలు కూడా లేని సమయంలో ఎంతో శ్రమటోర్చి రవికుమార్ సేవలందించారని తెలిపారు. భవిష్యత్తులో వారికి ఎటువంటి అవసరం వచ్చినా పోలీస్‌శాఖ తగిన సహాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు మాణిక్యాలరావు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

**ఎస్పీ గ్రీవెన్స్‌కు 65 ఫిర్యాదులు...**

పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 65 ఫిర్యాదులు వచ్చాయని జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు తెలిపారు. ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్థి, తగాదాలు, మోసం తదితర సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఫిర్యాదులు అందించేందుకు వచ్చిన అర్జీదారులకు పోలీస్ అధికారులు, సిబ్బంది తమవంతు సేవలు అందించారని, వారికి భోజన సదుపాయం, ఇతర వసతులు కల్పించామన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : బిజెపి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు ఏలూరి శశికుమార్ నాయకత్వం వహించారు. మహిళా మోర్చ నాయకులు కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ మాతృమూర్తిపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. స్థానిక మల్లమ్మసెంటర్ నుండి ప్రధాన వీధుల్లో ర్యాలీ జరిగింది. రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ మాతృమూర్తిపై రాహుల్‌గాంధీ తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్‌పార్టీ దిగజారుడుతనానికి ఇటువంటి వ్యాఖ్యలు అద్దం పడతాయన్నారు. బీహార్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. రాహుల్‌గాంధీ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి సామ్రాజ్యం, హనుమంతరావు, శ్రీనివాస్, శెట్టి హనుమంతరావు, చిరుమామిళ్ళ ఆదినారాయణ, ఇత్తడి కిరణ్, గాయత్రి, రాజీవ్‌రెడ్డి, అంజనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పండరీపురంలో తెలుగుయువత ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం



చిలకలూరిపేట, సెప్టెంబర్1, ప్రభాతవార్త: పట్టణంలోని పండరీపురం తెలుగుయువత, సుబ్బయ్యతోట బ్యాడ్‌బాయ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని సోమవారం ప్రత్తిపాటి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం వాసవీనగర్ నిఖిలా స్కూల్ వద్ద వార్డు తెలుగు యవత ఏర్పాటుచేసిన వినాయక మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ స్వామివారిని ఊరేగింపు చేసే సమయాలలో, నిమజ్జనం చేసేటప్పుడు ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. భక్తులను ఆకట్టుకునేవిధంగా మండపాలను విన్నూత్నంగా ఏర్పాటుచేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, షేక్ రఫాని, పఠాన్ సమద్‌ఖాన్, జవ్వాజి మదన్, కందుల రమణ, గట్టినేని రమేష్, గంగా శ్రీనివాసరావు, మద్దుమాల రవి, పిల్లి కోటేశ్వరరావు, తూబాటి శ్రీహరి, మోహన్‌రావు, మురకొండ మల్లిబాబు, కళ్యాణ్, అనిల్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎస్‌సివిఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావుకు ఘననివాళి

చిలకలూరిపేట, సెప్టెంబర్1, ప్రభాతవార్త: ఎస్‌సివిఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మదమంచి వెంకటేశ్వరరావు ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించారు. కాగా విషయం తెలుసుకున్న మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు పండరీ పురం7వ లైన్‌లో ఉన్న వెంకటేశ్వరరావు నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ పట్టణానికి చెందిన ఏయు వెంకటేశ్వరరావు డిఆర్ఎన్‌ఆర్‌జే సివిక్స్ అధ్యాపకుడిగా, అనంతరం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేస్తూ అకాల మరణం పొందటం బాధాకరమని అన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు చిలకలూరిపేట విద్యాసంఘం అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావు, కార్యదర్శి యంవిఎస్ కుమార్, సహాయ కార్యదర్శి బేతంచర్ల రామకోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, చిలకలూరిపేట ప్రాంతంలోని అన్ని కళాశాలల అధ్యాపకులు యువతిలిక భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.



## దేశంలో రూ 4వేలనుంచి రూ 15వేల ఫించన్లు ఇస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబే



నాదెండ్ల, సెప్టెంబర్1, ప్రభాతవార్త: పేదల కష్టాలు తెలిసిన వ్యక్తిగా వారి సంతోషం తనదిగా భావిస్తూ దేశంలో ఏ రాష్ట్రం, ఏ నాయకుడు ఇవ్వని విధంగా సామాజిక ఫించన్లు ఇస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబు ఒక్కడేనని ప్రత్తిపాటి పేర్కొన్నారు. రూ 4వేల నుంచి రూ 15వేల ఫించన్లు ఇవ్వడం సామాన్యమైన విషయం కాదని అన్నారు. రాష్ట్రం ఆర్థిక కష్టాల్లో ఉన్నా, పేదలు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులు, ఒంటరి మహిళలకు అండగా నిలవాలన్న సదుద్దేశంతో చంద్రబాబు ఫించన్లు అందిస్తున్నారని అన్నారు. జనసేన ఇన్‌చార్జి తోట రాజారమేష్, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, షేక్ రఫాని, సమద్‌ఖాన్, మద్దుమాల రవి, గంగా శ్రీనివాసరావు, పెంటేల శేషయ్య, కెల్లంపల్లి అబ్బియ్య, వలేటి హిమవంతరావు, బిజెపి నాయకులు నెల్లూరి ఈశ్వర రంజిత్, గట్టా హేమకుమార్, యంపిడిఒ స్వరూపరాణి పాల్గొన్నారు.

## నేడు 'అసిస్ట్' ఆవరణలో మెగా జాబ్‌మేళా

చిలకలూరిపేటటౌన్, సెప్టెంబర్1, ప్రభాతవార్త: ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ అసిస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం అసిస్ట్ ఆవరణలో మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు అసిస్ట్ డైరక్టర్ జాస్తి రంగారావు సోమవారం తెలిపారు. 2వతేది మంగళవారం ఉదయం 9గంటలనుంచి ఈ జాబ్‌మేళా ప్రారంభమవుతుందని అన్నారు. స్కిల్ సోనిక్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఫ్లిప్‌కార్ట్, హెటిరో డ్రగ్స్, ముత్తూట్ ఫైనాన్స్ మొదలగు కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వూలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ఆయన తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగి ఉన్న యువత అంతా తమ విద్యార్హత, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీలు తీసుకొని జాబ్‌మేళకు హాజరుకావలసినదిగా కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రెండు అర్జీలు



కాకుమాను సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త): స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రెండు అర్జీలు అందినట్లు తహసీల్దార్ బి.వెంకటస్వామి మీడియాకు తెలిపారు. అర్జీలను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపి సత్వరమే అర్జీలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణ సర్టిఫికెట్ల పంపిణీ

పెదనందిపాడు సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త).పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) వారి సహకారంతో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ తరగతులు నాలుగవ బ్యాచ్ ముగింపు సందర్భంగా సోమవారం సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ డొప్పలపూడి రమేష్ బాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీరరాఘవయ్య, విజ్ఞాన కేంద్రం కో కన్వీనర్ కొత్త వెంకటశివరావు, నాయకులు జంపని రామారావు, నల్లమోతు చెంచురామయ్య లు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీర రాఘవయ్యను విజ్ఞాన కేంద్రం తరఫున అభినందన, సన్మానం కార్యక్రమం నిర్వహించారు. విజ్ఞాన కేంద్రం కన్వీనర్ రమేష్ బాబు, కో కన్వీనర్ కొత్త వెంకటశివరావు, తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం సభ్యులు ముద్దన వెంకటేశ్వర్లు, మల్లి లక్ష్మి, పి భువనేశ్వరి, పోపూరి సుధీర్, కుట్టు శిక్షణ టీచర్ కొర్రపాటి లక్ష్మి, షేక్ మబీనా, మచ్చ లక్ష్మి ప్రభృతి పాల్గొన్నారు.



## ముక్కుసూటి తనం, స్నేహశీలత, నిండైన వ్యక్తిత్వాల కలబోత హరికృష్ణ : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, సెప్టెంబర్01, ప్రభాతవార్త: ముక్కుసూటి తనం, స్నేహశీలత, నిండైన వ్యక్తిత్వాల కలపోత నందమూరి హరికృష్ణ అని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. నందమూరి హరికృష్ణ జయంతి సందర్భంగా సోమవారం ఆయనకు హృదయపూర్వక నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశం మొదలు ముఖ్యమంత్రి అయ్యేవరకు ఆయనను కంటికి రెప్పలా కాచుకొని హరికృష్ణ నిలిచారని అన్నారు. ప్రజలలోకి వెళ్లాలన్న ఎన్టీఆర్ నిర్ణయాన్ని గౌరవించి ఆయన సిద్ధం చేసుకున్న చైతన్య రథం సారధిగా లక్షల కిలోమీటర్లు ఎన్టీఆర్ కలసి సాగించిన ఆయన ప్రయాణం నభూతో అన్నతీరుగా చరిత్రలో నిలిచిపోతుందని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్ర మంత్రిగా, శాసనసభ్యుడిగా ఆయన ప్రజలకు చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో రవాణాశాఖ మంత్రిగా పనిచేసే సమయంలో మహిళలను ఆర్టీసి కండక్టర్లుగా నియమిస్తూ ఆయన తీసుకున్న నిర్ణయం విశేష ప్రజాదరణ పొందిందని అన్నారు. రాజ్యసభ సభ్యుడిగా తెలుగుభాష, తెలుగుజాతి గొప్పదనం, కీర్తి ప్రతిష్టలపై జాతీయస్థాయిలో గళమెత్తిన ప్రజానాయకుడు హరికృష్ణ అని ప్రత్తిపాటి తెలిపారు. రాజకీయ రంగంతోపాటు చిత్ర రంగంలోనూ ఎన్టీఆర్ వారసునిగా తన విజయ ప్రస్థానాన్ని హరికృష్ణ కొనసాగించారని అన్నారు.



**స్వశక్తి, సంకల్పంతో ఎదిగిన నాయకుడు ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్:**

నమ్మిన అభిమానులకు, ఆదరించిన ప్రజలకు మేలు చేయాలన్న గొప్ప ఆలోచనతో పవన్‌కళ్యాణ్ రాజకీయ పార్టీని స్థాపించారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి తెలిపారు. సోమవారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. రాజకీయ పార్టీని స్థాపించిన సమయంలో ఎన్నో ఒడిదుడుకులు, అవాంతరాలను అధిగమించి స్వశక్తి సంకల్పంతో ఎదిగారని అన్నారు. ముఖ్యంగా గత వైసిపి ప్రభుత్వం, నాటి ముఖ్యమంత్రి జగన్ పవన్ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఆయనపై చేసిన దుష్ప్రచారం, వ్యక్తిగత హననాన్ని ప్రజలు ఎప్పటికి మరిచిపోలేరని అన్నారు. ఎవరు ఎంతగా రెచ్చగొట్టినా, అవమానించినా, ఓర్పు, సంయమనంతో తనను తాను కొత్తగా మలుచుకున్న పవన్ వ్యక్తిత్వం, కార్యాచరణ నేటి యువతకు ఆదర్శనీయమని అన్నారు. ప్రజాక్షేమాన్ని, రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని టిడిపితో కలసి పనిచేయాలి, చంద్రబాబు నేతృత్వంలో కొనసాగాలన్న ఆయన నిస్వార్ధపూరిత నిర్ణయం నిజంగా గొప్పదని అన్నారు. నాటి పవన్‌చంద్రుల కలయికతో వైసిపి ప్రభుత్వం పూర్తిగా ఆత్మరక్షణ లో పడిపోయిందని అన్నారు. ఈ కలయిక చిరకాలం కొనసాగాలని, రాష్ట్ర ప్రగతిలో పవన్ భాగస్వామ్యం కీలకంగా మారాలని ప్రత్తిపాటి ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.

## ఎడ్ల బలప్రదర్శన పోటీలకు నిర్వహణకు ఉన్న అడ్డంకులను తొలగించింది చంద్రబాబు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, సెప్టెంబర్01, ప్రభాతవార్త: వ్యవసాయంలో బాగమైన పశుపోషణ, మరి ముఖ్యంగా పందెపు యడ్లపోషణ అనేది రైతులకు భారంగా మారిందని, ప్రభుత్వాలు పశుపోషకుల కష్టాన్ని, వారి సేవలను గుర్తించి చేయూత అందించాలని మాజీమంత్రి, శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు.



ప్రత్తిపాడులో జరుగుతున్న జాతీయస్థాయి యడ్ల బలప్రదర్శన, బండలాగుడు పోటీల కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరయ్యారు. నందమూరి తారకరామారావు మెమోరియల్ జాతీయస్థాకి యడ్ల బలప్రదర్శన పోటీలను ప్రత్తిపాటి ప్రారంభించారు. అనంతరం రైతులు, యడ్ల జతల యజమానులు, అభిమానులను ఉద్దేశించి మాట్లాడుతూ పంటల సాగుతో పాటు పశుపోషణ అనేది రైతులకు సంతోషాన్నిచ్చే ఇష్టమైన పని అని దానివల్ల వారు ఆర్థికంగా బాగున్నంతకాలం పందెపు యడ్లతో పాటు, ఆవులను, గేదెలను పెంచి పోషించారని, కానీ కాలక్రమేణా మారిన పరిస్థితుల వల్ల ఇప్పుడు ఆ ప్రక్రియ అన్నదాతలకు భారంగా మారిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒంగోలు జాతి, ఇతర జాతులు ఎడ్లు పెంచే యజమానులు, రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాని ప్రత్తిపాటి తెలిపారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలో నిలిచిపోయిన యడ్ల బలప్రదర్శన పోటీలను చంద్రబాబు ప్రారంభించారని ప్రత్తిపాటి తెలిపారు యడ్ల యజమానులకు ఉపయోగపడేలా ప్రభుత్వం వైపు నుంచి కొంత ఆర్థిక సహాయం అందేలా చేయడం వల్ల మన రాష్ట్ర సంపదైన ఒంగోలు జాతి యడ్లను కాపాడుకున్నట్టవుతుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా మహ అయితే 100 చోట్ల బలప్రదర్శన పోటీలు జరుగుతాయని, ప్రతిచోట యడ్ల యజమానులకు ప్రభుత్వం అండగా నిలిస్తే తెలుగుజాతి పశుసంపద, ఒంగోలు జాతి పేరు ప్రఖ్యాతులు భావి తరాలకు తెలుస్తాయని అన్నారు. ఈ కమిటి వారు రెండువ ఏడాది వారంపాటు యడ్ల పోటీల నిర్వహణ నిర్వహించడం నిజంగా అభినందించదగిన విషయమని అన్నారు. స్థానిక శాసనసభ్యుడు బూర్ల రామాంజనేయులు సహకారంతో యడ్ల బలప్రదర్శన పోటీలను భారీస్థాయిలో నిర్వహించడం శుభప్రదమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీతో సహా, ఎందరో ముఖ్యమంత్రులు గౌరవించి, అభిమానించే నాయకుడు చంద్రబాబు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, సెప్టెంబర్01, ప్రభాతవార్త: దేశంలోనే అనుభవజ్ఞుడైన రాజకీయ నాయకుడు టాప్ 5లో ఉంటారని, రాజకీయాలలో నూతన సంస్కరణలకు నాంది పలికన గొప్ప నాయకుడు, అభివృద్ధిలో కొత్త చరిత్ర లిఖించిన దార్శనీకుడు చంద్రబాబు అని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం పేదల సేవలు బాగంగా పట్టణంలోని సుగాలీకాలనీ, సంజీవనగర్ ప్రాంతాలలో ఆయన సామాజిక ఫించన్లు పంపిణీ చేశారు. 1995 సెప్టెంబర్ 1వ తేదిన చంద్రబాబు నాయుడు తొలిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి నేటికి 30 సంవత్సరాలు పూర్తయిందని, ఇన్నేళ్ల ఆయన రాజకీయ ప్రయాణం ఆసాంతం ప్రజా హితం, రాష్ట్ర ప్రగతినే కాంక్షించిదని ప్రత్తిపాటి తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన చేసిన అభివృద్ధి ఫలాలు నేటికి ప్రజలకు అందుతున్నాయంటే ఆయన ఆలోచనలు ఏ స్థాయిలో ఉంటాయో అర్ధం చేసుకోవచ్చునని ప్రత్తిపాటి చెప్పారు. సమైఖ్య రాష్ట్రంలో హైదరాబాద్ అభివృద్ధి, నేడు నవ్యాంధ్రప్రదేశ్‌లో అమరావతి నిర్మాణం ఆయన దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. ఆయన అమలుచేసిన ఆర్థిక సంస్కరణలు, రాజకీయ విధానలు ఎందరో రాజకీయ నాయకులకు దిక్సూచిగా నిలిచాయని అన్నారు. ప్రధాని మోదీతో సహ ఎందరో ముఖ్యమంత్రులు చంద్రబాబు ఆలోచనలను గౌరవించి, ఆయన అనుభవాలను పంచుకోవడానికి ఇష్టపడటం తెలుగువారు గర్వించాల్సిన విషయమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. గతంలో తెలంగాణాలో, ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి కారణం చంద్రబాబు అని ప్రత్తిపాటి తెలిపారు.




## స్మార్ట్ రైస్ కార్డ్ పంపిణీ

కాకుమాను సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త): మండల కేంద్రం కాకుమాను గ్రామంలో రేషన్ షాపు నంబర్ 3 నందు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ అధికారిత రేషన్ కార్డులను తహసిల్దార్ బి. వెంకటస్వామి కూటమి శ్రేణులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేషన్ సరఫరా లో అవకతవకలు లేకుండా పారదర్శకంగా సరఫరా చేసేందుకు ప్రభుత్వం నూతనంగా స్మార్ట్ ఆధారిత రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు . మండలం మొత్తం 31 షాపులకు 13617 స్మార్ట్ రైస్ కార్డ్స్ వచ్చాయని, సోమవారం షుమారుగా 600 కార్డ్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ పంపిణీలో టీడీపీ మండల అధ్యక్షులు మామిళ్లపల్లి .రాంగోపాల్, టిడిపి సీనియర్ నాయకులు నల్లమోతు.పూర్ణచంద్రరావు, ఆర్ ఐ ప్రియదర్శిని, వి ఆర్ ఓ అనూష ,రైస్ కార్డ్స్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ప్రథమ బహుమతి పొందిన ఎడ్ల జత

ప్రత్తిపాడు సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త). ప్రత్తిపాడు లో నిర్వహిస్తున్న నందమూరి తారక రామారావు మెమోరియల్ రాష్ట్రస్థాయి ఎడ్ల ప్రదర్శన కార్యక్రమంలో సోమవారం 14 జతలు పాల్గొనగా .ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం. మద్దిరాల ముప్పాళ్ళ గ్రామానికి చెందిన పుచ్చకాయల శివపార్వతి కళ్యాణ్ మెమోరియల్ కు చెందిన ఎడ్ల జత. బండను 4350 అడుగుల దూరంలాకి ప్రథమ బహుమతిని అందుకున్నాయి. ఈ సందర్భంగా ఎడ్ల జత యజమాని పుచ్చకాయల శేషాద్రి చౌదరి ప్రథమ బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు ఏపీ యూడబ్ల్యూ జే కార్య నిర్వాహక సభ్యులు కోడి రెక్కల కోటిరత్నం తదితరులు పాల్గొన్నారు.



## విద్యాదాత కరణం చిన్నయ్య జయంతి వేడుకలు

పెదనందిపాడు సెప్టెంబర్ 1(ప్రభాతవార్త). పెదనందిపాడు లో వంద సంవత్సరాల క్రితమే నాటి గ్రామ నడిబొడ్డున పాత మద్రాస్ రోడ్డు పక్క భవిష్యత్తులో విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా 17 ఎకరాలు భూమిని సేకరించి పటిష్టవంతం చేసిన కట్రపాడు కు చెందిన విద్యాదాత కరణం చిన్నయ్య 143 వ జయంతి సందర్భంగా. సోమవారం జడ్పీ పాఠశాల లో పూర్వ విద్యార్థి సంఘ నాయకులు కొల్లా సీతారామయ్య ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలోని కరణం చిన్నయ్య విగ్రహానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు. వ్యాయామ ఉపాధ్యాయులు మోహనరావు. పలువురు ప్రముఖులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ ఆనాడు పాఠశాల అభివృద్ధికి. ఈ ప్రాంత విద్యా వ్యాప్తికి కరణం చిన్నయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.



## లబ్దిదారులకు పెన్షన్ అందజేసిన ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : నియోజకవర్గంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సోమవారం వృద్ధులు, దివ్యాంగులు, వితంతు మహిళలకు పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 26వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి 30 ఏళ్ళు అవుతుందన్నారు. విజన్ లీడర్‌గా ఆయన అందరికీ ఆదర్శమన్నారు. ప్రజల వద్దకే పాలన తీసుకెళ్ళిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : పట్టణంలోని పలు ప్రాంతాల్లో గణపతి మండపాలలో ఏర్పాటు చేసిన గణనాథుని సోమవారం ఎమ్మెల్యే కన్నా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. గాంధీచౌక్ వద్ద ఏర్పాటు చేసిన మండపంలో పూజలు నిర్వహించి మాట్లాడారు. గణనాథుని ఆశీస్సులతో రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వివిధ హోదాలలో ఉన్న జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు పాల్గొన్నారు.

## నిమజ్జన ప్రదేశాలలో వసూల్ రాజాలు!

### - ప్రైవేట్ వ్యక్తుల హవా ...- ఎలాంటి టెండర్లు లేకుండానే వసూళ్లు..?!

అమరావతి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : మండలంలోని ధరణికోట గ్రామ పంచాయితీ పరిధిలో నదీ పరివాహక ప్రాంతం నందు వినాయకుడి నిమజ్జనం నిమిత్తం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లా నలుమూలల నుండి నిమజ్జనం నిమిత్తం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లా నలుమూలల నుంచి నిమజ్జనం నిమిత్తం వచ్చే వినాయకులకు రూ.3 వేల నుంచి రూ. వేల వరకు ప్రైవేట్ వ్యక్తులు అక్రమ వసూళ్ళు చేస్తున్నారని నిమజ్జనానికి వచ్చిన భక్తులు ఆరోపిస్తున్నారు. పంచాయితీ ఎలాంటి టెండర్లు పిలవకుండా ప్రైవేట్ వ్యక్తులకు ఇలాంటి అవకాశం కల్పించడం ఏంటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. శానిటేషన్ పనులను ప్రభుత్వం చేస్తుంటే ఆదాయం మాత్రం ప్రైవేట్ వ్యక్తులు పొందుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. బొమ్మను పడవలో తరలించేందుకు క్రేన్‌కు రూ.500లు, పడవ నదిలోకి వెళ్ళి నిమజ్జనం చేసేందుకు రూ.300లు సంబంధిత యాజమాన్యానికి ఈ ప్రైవేట్ వ్యక్తులే చెల్లిస్తున్నారట. బొమ్మకు రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు వసూలు చేసి రూ.1000లతో మమ అనిపిస్తుంటే మిగిలిన రూ.2 వేల నుంచి రూ.3 వేలు ఏమవుతున్నాయని భక్తులు నిలదీస్తున్నారు. నిమజ్జనం మంత్రం పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉంటే పరిశుభ్రపరచాలంటే పంచాయితీ నిధులు వాడుతారు. మరి ధరణికోట పంచాయితీ అభివృద్ధికి నిధులు నిల్...ప్రైవేట్ వ్యక్తుల హల్‌చల్ అధికంగా ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు. సోమవారం రోజు సుమారు 50 నుంచి 70 విగ్రహాలు వచ్చాయని, నిమజ్జన సమయంలో ప్రమాదాల నివారణకు పాటించవలసిన సేఫ్టీలు కానీ, గత ఈతగాళ్ళు కానీ కనుమరుగయ్యారని విచ్చేసిన భక్తులు తెలిపారు. ఒక పిఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుల్స్ తమ పరిసర ప్రాంతాల్లో ఏ అధికారి కనిపించలేదని భక్తులు తెలిపారు. అక్రమ వసూళ్ళు జరగకుండా 9వ రోజు అయినా పంచాయితీ అధీనంలోకి తీసుకొని పంచాయితీకి నిధులు పెంచుకునేలా చూడాలని స్థానిక ప్రజలు, భక్తులు కోరుతున్నారు.




## పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు



చిలకలూరిపేట, సెప్టెంబర్1, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఫించన్లను సోమవారం రాష్ట్ర టిడిపి కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మాధవి, టిడిపి మహిళా కార్యదర్శి యాదల సుజాత, టిడిపి నాయకులు ఇంటూరి నాగేశ్వరరావు, కనపర్తి వెంకటేశ్వర్లు, రామయ్య, మంగు వెంకటేశ్వర్లు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని 37వ వార్డులో సామాజిక ఫించన్లను ఆ వార్డు కౌన్సిలర్ పాములపాటి శివకుమారి సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 38వ వార్డులో సిసి కాలువల నిర్మాణానికి చైర్మన్ శంకుస్థాపన

చిలకలూరిపేట, సెప్టెంబర్1, ప్రభాతవార్త: పట్టణంలో మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు 38వ వార్డు జిడ్డు కాలనీనందు సిసి డ్రెయిన్లు, కాలువల నిర్మాణం కోసం సోమవారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జంగా సుజాత, వార్డు ఇన్‌చార్జి జంగా వినాయకరావు, మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, డిఈ షేక్ అబ్దుల్ రహీం, మున్సిపల్ ఎఈలు, వార్డు టిడిపి నాయకులు పాల్గొన్నారు.




## డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను విమర్శించే హక్కు పేర్ని నానికి లేదు: బాలాజీ

చిలకలూరిపేట, సెప్టెంబర్1, ప్రభాతవార్త: నిత్యం ప్రజాసమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ రాష్ట్ర ప్రగతిని కాంక్షించే జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను విమర్శించే హక్కు వైసిపి నాయకుడు, మాజీ మంత్రి పేర్ని నానికి లేదని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అవినీతి గురించి మాట్లాడే హక్కు పేర్ని నానికి లేదని, ఆయన మాటలు దొంగే దొంగ అని అరిచినట్లుంది అని ఎద్దేవా చేశారు. రేషన్ బియ్యం కుంభకోణంలో అడ్డంగా బుక్కైన పేర్ని నాని అవినీతి గురించి మాట్లాడే హక్కు లేదని అన్నారు. వైసిపి నాయకులు గడపదాటి గ్రామాలలోకి వెళ్లి చూస్తూ పవన్‌కళ్యాణ్ చేసిన అభివృద్ధి ఏమిటో కళ్లకు కట్టినట్లు తెలుస్తుందని బాలాజీ తెలిపారు. పార్టీ జెండా కోసమే కాకుండా జాతీయ జెండా ప్రతి గ్రామంలో సగర్వంగా ఎగరాలని అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయితీలకు జాతీయ పండుగ నిర్వహణ నిమిత్తం భారీగా నిధులు పెంచి తన దేశభక్తిని చాటుకున్నారని తెలిపారు.




## డిఆర్‌ఎన్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా ఉదయ్‌ప్రకాష్



చిలకలూరిపేట, సెప్టెంబర్1, ప్రభాతవార్త: డిఆర్‌ఎన్ డిగ్రీ కళశాల ప్రిన్సిపల్‌గా పి ఉదయ్‌ప్రకాష్ సోమవారం బాద్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్‌గా పనిచేసిన డాక్టర్ బైరా సుజాత ఉద్యోగ విరమణతో ఉదయ్ ప్రకాష్ ప్రిన్సిపల్‌గా బాద్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట విద్యాసంఘం అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు, ఉపాధ్యక్షులు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, కార్యదర్శి మైలవరపు శివానందకుమార్, సహాయ కార్యదర్శి బేతంచర్ల రామకోటేశ్వరరావు, కోశాధికారి బచ్చు రామలింగేశ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది నూతన ప్రిన్సిపల్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధ్యాయ విశ్రాంత శాసనమండలి సభ్యుడు, 'ఆక్టా' నాయకుడు మాణిక్యరావు శతజయంతి

చిలకలూరిపేట, సెప్టెంబర్1, ప్రభాతవార్త: ఉపాధ్యాయ శాసనమండలి విశ్రాంత సభ్యుడు, ఆక్టా నాయకుడు యంజె మాణిక్యరావు శతజయంతి ఉత్సవాలను సోమవారం చిలకలూరిపేట రోటరిభవన్‌లో విశ్రాంత లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ప్రిన్సిపల్ తోటకూర వెంకటనారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత లేక బానిసల మాదిరి జీవితాలు గడుపుతున్న కళాశాల లెక్చరర్ల హీనమైన బ్రతుకులను చూసి బాదపడిన ఆక్టా నాయకుడు యంజె మాణిక్యారావు రాష్ట్ర వ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చి, 1972లో ప్రభుత్వ అధికారులను ఒప్పించి వారి హక్కులను కాపాడారని తెలిపారు. ఆ ఉద్యమ ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎయిడెడ్ కళాశాలల అధ్యాపకులకు ఉద్యోగ భద్రత, పెన్షన్ విధానం, గవర్నమెంట్ లెక్చరర్లతో పాటు సమానంగా డిఎలు, గ్రాట్యూటి మొదలైనవి ఏన్నో సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ఈ సమావేశంలో యంజె మాణిక్యరావు మోమోరియల్ కార్యదర్శి డాక్టర్ మోజెస్, రిటైర్డ్ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ అద్యక్ష, కార్యదర్శులు కెవి కృష్ణారావు, జిఆర్‌కె రెడ్డి, సంఘసభ్యులు టి వెంకటేశ్వరరావు, జివి రాఘవులు, మండవ లక్ష్మీనారాయణ, జిఎస్‌కె ప్రసాద్, యం చంద్రశేఖరరావు, రోటరి డైరక్టర్లు గల్లా సాంబశివరావు, ఆళ్ల వేమనరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సిఆర్ కళాశాలలో జరిగిన యంజె మాణిక్యరావు జయంతి సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలక అధ్యక్షుడు చుండి వేణుగోపాల్‌రావు, డైరక్టర్ చుండి రంగనాయకులు, కళాశాల ప్రిన్సిపల్ మనోహర్, విశ్రాంత అధ్యాపకులు యం చంద్రశేఖరావు తదితరులు పాల్గొన్నారు.



## కొల్లిపరలో కనులపండుగగా గణేష్ ఉత్సవాలు

కొల్లిపర,సెప్టెంబరు 1 ప్రభాతవార్త: గణేష్ ఉత్సవాలు మండలంలో కన్నుల పండుగగా జరుగుతున్నాయి. కొల్లిపర,చక్రాయపాలెం,మున్నంగి గ్రామాలలో గణనాధునికి భక్తి శ్రద్దలతో పూజలు చేస్తున్నారు.కొల్లిపర,మున్నంగి గ్రామాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఘనంగా పూజలు నిర్వహించి





ట్రాక్టర్‌పై ఏర్పాటు చేసి మేళ తాళాలలో..డప్పు వాయిద్యాలతో బాణా సంచా కాల్చుకుంటూ భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.రాత్రి పొద్దు పోయాక కృష్ణానదిలో వినాయకుడుని నిమజ్జనం చేసారు.గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని విదు యుత్ కాంతులతో గణపతి వ ం ం డ ఎ ా ల ం శోభిల్లుతున్నాయి.వినాయకుని భక్తి గీతాలు మండల గ్రామాల్లో మారుమ్రోగుతున్నాయి.విగ్రహాల వద్ద మహిళలు,పిల్లలు పూజలు చేసి భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంచారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గణపతి నామస్మరణతో మార్మోగుతున్నాయి. రంగురంగుల వినాయక ప్రతిమలను నెలకొల్పటంతో ఊరు వాడా ఆధ్యాత్మికత వెల్లి విరిసింది.ఇదేవిధంగా కొల్లిపర బ్రహ్మణ ఐక్య వేదిక భవనం నందు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పరాశరం జగన్నాధాచార్యులు దంపతులు కల్వకుంట్ల వీరభద్రయ్య దంపతులు,పోగుల రామలింగేశ్వరశర్మ దంపతులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు.ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వినాయక విగ్రహాలను పురవీధుల్లో ఊరేగిస్తూ సందడి చేసారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం-ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

కొల్లిపర,సెప్టెంబరు 1 ప్రభాతవార్త: పేదవాడి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.సోమవారం మండల కేంద్రం కొల్లిపర తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటికీ తిరిగి పెన్షన్‌లను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ నాడు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.దూరదృష్టి కలిగిన నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని కొనియాడారు.పేద ప్రజలు ఆర్ధికంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వృద్ధులను.. వితంతువులను ఆదుకోవటం కోసం రూ.3 వేల ఉన్న పెన్షన్‌ను ఏకంగా రూ.4 వేలకు పెంచారన్నారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి వారి కళ్ళల్లో





వెలుగులు నింపారన్నారు.అంతేగాకుండా తల్లికి వందనం..దీపం పథకం క్రింద ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు..రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నగదు ను వారి బ్యాంకు ఖాతాలో జమ చేయటం జరిగిందన్నారు.ఇచ్చిన మాటకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని..ఆఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు.రాష్ట్రంలో 62 లక్షల మందికి కూటమి ప్రభుత్వం వివిధ రకాల పెన్షన్‌లు ఇవ్వటం గొప్పవిషయమన్నారు.భారతదేశంలో పేదవారి గురించి ఆలోచించిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనన్నారు.సమావేశంలో టీడీపీ అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి,జిల్లా టీడీపీ కార్యదర్శి కంచర్ల అమృతరాజు,నీటి సంఘం ఉపాధ్యక్షుడు ఆరిమండ శివనాగమల్లీశ్వరరెడ్డి,నాయకులు యువనేత కోటా మార్కండేయులు,భీమవరపు లంక కోటిరెడ్డి,ఆరిమండ రాధాకృష్ణారెడ్డి,కొఠారు ఆంజనేయులు,దాసరి నర్సయ్య,ఆరిమండ వెంకటరెడ్డి,షేక్ రఫీ,కాకి చంటి,చాగంటి నారాయణరెడ్డి,నక్కా సంసోను,కేసన పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ: తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

పొన్నూరు, సెప్టెంబరు 1,ప్రభాతవార్త: మండల, పట్టణ పరిధిలోని రేషన్‌కార్డు దారులకు కూటమి



ప్రభుత్వం నూతనంగా అందజేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభించనున్నట్లు తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. మరుసటి రోజు నుంచి వీఆర్వోలు వారికి కేటాయించిన ప్రాంతాల్లో వీఆర్వో లాగిన్‌లో వివరాలను నమోదు చేసుకొని స్మార్ట్ కార్డులను అందజేస్తారన్నారు. వీఆర్వోలు, డీలర్లు వారికి సూచించిన విధంగా కార్డుదారులను స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్దకు తీసుకురావాలని ఆదేశించారు. అందరూ సమిష్టిగా కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## విఘ్నాధిపతిని పూజిద్దాం:వైకాపా సమన్వయకర్త అంబటి

పొన్నూరు, సెప్టెంబరు 1,ప్రభాతవార్త: విఘ్నాలకు అధిపతి విఘ్నాధిపతిని పూజిద్దామని, విఘ్నాలను తొలగించుకుందామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వేజెండ్ల గ్రామంలో నిర్వహించిన వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో అంబటి మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను మతసామరస్యానికి ప్రతీకగా నిలిపాలన్నారు. వివిధ వార్డుల్లో ప్రత్యేకంగా మండపాలను ఏర్పాటు చేసి ఈ ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మురళీకృష్ణ ట్రాక్టర్‌పైకి ఎక్కి నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పిజిఆర్ఎస్‌కు ఏడు అర్జీలు



పొన్నూరు, సెప్టెంబరు 1,ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమానికి ఏడు అర్జీలు అందినట్లు తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. అందులో రెవెన్యూకు సంబంధించి-5, సర్వేకి సంబంధించి-1, రిజిస్టర్ ఆఫీసుకు సంబంధించి-1 అర్జీ అందినట్లు చెప్పారు. పిజిఆర్ఎస్‌కు వచ్చిన అర్జీలను పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు పంపించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నల్లూరి ప్రసాద్, మండల రెవెన్యూఇన్స్పెక్టర్ రామారావు, ఈఓపిఆర్డీ మల్లికార్జునరావు, మండల వ్యవసాయాధికారి ఆర్.వెంకటేశ్వర్లు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిసిన నేతలు

మంగళగిరి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను మంగళగిరిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు మంగళగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి, పార్టీ నేత కంకణాల శంకర్ సోమవారం రాత్రి కలిశారు. మంగళవారం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా



ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద భారీ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆమోదిని బాలికల అనాధాశ్రమంలో పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు.

## ఆరుద్ర భూలక్ష్మిని సన్మానించిన జవ్వాది

మంగళగిరి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియామకమైన ఆరుద్ర భూలక్ష్మి ని మంగళగిరి పట్టణంలోని ఎంఎస్ఎస్ భవన్ లో మంగళగిరి



వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్ప గుచ్ఛం అందజేసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ -"స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ఆరుద్ర భూలక్ష్మి కీలకపాత్ర పోషిస్తారని, రాష్ట్ర ప్రజలకు మరింత సేవలు అందిస్తారని నమ్ముతున్నాం. మహిళలు ఉన్నత పదవుల్లో రాణించడం సమాజానికి గర్వకారణం" అని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాల్లో ఎదగాలని ఆకాంక్షించారు.

## రికార్డు ధరలో గణేషుని లడ్డూ వేలం



తెనాలి, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) : తెనాలి నందులపేటలోని దేవినేని వెంకయ్య వీధిలో వినాయక మహోత్సవాల సందర్భంగా సోమవారం నిర్వహించిన లడ్డూ వేలంపాటలో రికార్డు ధర పలికింది. పట్టణానికి చెందిన కోడెల ప్రణవ్ రూ.1,11,116కి కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనేక మంది పోటీదార్లు పాల్గొన్నారు.

## రెండో క్లబ్ ఏర్పాటుకు రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం సన్నాహాలు

తెనాలి, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) : తెనాలిలో రెండో రోటరీ క్లబ్ ఏర్పాటు చేయడానికి రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం సన్నాహాలు చేస్తుందని క్లబ్ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం సుల్తానాబాద్‌లోని శ్రీనివాసమ్ పంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ డి స్ట్రిక్ట్ 3150గవర్నర్ డాక్టర్ సోమవరపు వెంకట రాంప్రసాద్ పాల్గొని నూతన క్లబ్‌లో సభ్యులుగా చేరటానికి



ఆసక్తి చూపిన రావికృష్ణమోహన్, రావి భగత్‌దత్తు, కోగంటి రోహిత్, కావూరి చంద్రమోహన్, బిట్రా యుగంధర్, ఆవుల దశరధరామయ్య, సాగర్, చంద్రశేఖర్, వీరయ్య, ఆరమండ సతీష్‌బాబు, విజయ్, పాలడుగు సుధాకర్, తదితరులతో సమావేశమై కొత్త క్లబ్ ఏర్పాటుకు సూచనలు చేశారు. కొత్త క్లబ్బుకు ఆంధ్ర ఫ్యారీస్ తెనాలి అని నామకరణం చేసుకునే చార్టర్ ప్రెసిడెంట్ రావికృష్ణమోహన్, సెక్రటరీ సాగర్, ట్రెజరర్‌గా మధుబాబు, ఫౌండేషన్ ఛైర్ రావి భగత్‌దత్తు, మెంబర్షిప్ ఛైర్ కావూరి చంద్రమోహన్‌నును ఎన్నుకున్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్ పెదరావూరు స్కూల్లోని విద్యార్థినీ, విద్యార్థులతో ఏర్పాటు చేసిన ఇంటరాక్ట్ క్లబ్ సభ్యులకు, చెంచు రామానాయుడు మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులతో ఏర్పాటు చేసిన ఇంటరాక్ట్ క్లబ్ సభ్యులకు కాలర్ ప్రజెంట్ చేసిన వారికి రోటరీ ఫిన్లు అందజేశారు. కార్యక్రమానికి సహకరించిన వెంకట్, వినయ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్, క్లబ్ కార్యదర్శి గుమ్మడి వెంకట నారాయణ, కోశాధికారి వెంపటి హరిప్రసాద్, రోటరీ డిస్ట్రిక్ట్ 3150సహాయ కార్యదర్శి గుత్తా వెంకటరత్నం, యశ్వంత్‌కుమార్, కె.వి.కృష్ణ, కొల్లి రాజేంద్రప్రసాద్, కె.డి.వి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఆశీస్సులు సర్వపాపహరణం: ఎమ్మెల్యే ధూళిపాళ్ళ



పొన్నూరు, సెప్టెంబరు 1,ప్రభాతవార్త: విఘ్నాధిపతి గణపతి ఆశీస్సులు తీసుకొంటే సర్వపాపాలు, విఘ్నాలు తొలగిపోతాయని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పట్టణ, మండల పరిధిలోని పలు వినాయక మండపాలను సందర్శించి విఘ్నాధిపతి ఆశీస్సులు అందుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ మాట్లాడుతూ మనం ఏ పని ప్రారంభించినా విఘ్నాలు కలుగకుండా ఉండాలనే ఉద్దేశంతో తొలిపూజ వినాయకునికి చేస్తామన్నారు. ఆయన కూడా మన పూజలందుకొని మనందరికీ శుభాలు, సుఖాలు కలిగేటట్లు దీవెనలు, ఆశీస్సులు అందిస్తారన్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రికార్డుస్థాయిలో లడ్డూ వేలం పాట

పొన్నూరు, సెప్టెంబరు 1,ప్రభాతవార్త: చేబ్రోలు మండల పరిధిలోని శలపాడు గ్రామంలో వినాయ చవితి ఉత్సవాలను అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఐదు రోజులపాటు పూజలందుకున్న గణపతిని నిమజ్జనోత్సవానికి మేళాతాళాలు, భాజాభజంత్రీలు, బాణా సంచా కాలుస్తూ తరలించారు. వినాయకునికి నైవేద్యంగా 25కిలోల అతి పెద్ద లడ్డూను తయారు చేయించి స్వామివారికి అర్పించారు.



వినాయస్వామి నిమజ్జనోత్సవం సందర్భంగా వినాయకస్వామి లడ్డూకు వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాటలో లడ్డూను పాడుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. లడ్డూపాట నువ్వా నేనా....నాకా...నీకా అనే రీతిలో వేలం పాట సాగింది. చివరికి తాళ్ళూరి శ్రీనివాసరావు-అనూరాధ దంపతులు వారి కుమారుడు తాళ్ళూరి అనంతరకృష్ణ, పార్ధసారథి రూ.2.02లక్షలకు లడ్డును కైవసం చేసుకొన్నారు. ఈ సందర్భంగా వేలంపాటలో దక్కించుకున్న తాళ్ళూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ వినాయకస్వామిపై తమ కుటుంబానికి ఎనలేని విశ్వాసం ఉందన్నారు. అందుకే ఏ విధంగానైనా లడ్డును కైవసం చేసుకోవాలనే ఉద్దేశంతోనే వేలంపాటలో పాడడం జరిగిందన్నారు. ఈ లడ్డూను కైవసం చేసుకోవడం ఎంతో ఆనందంగా, సంతోషంగా ఉందన్నారు. ఈ లడ్డూను స్నేహితులు, బంధువులు, ఆప్తులకు పంపిణీ చేసి తమ విశ్వాసాన్ని చాటుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో చౌదరి యూత్ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూరుశాతం పంపిణీ చేయాలి:మునిసిపల్ కమిషనర్ రమేష్‌బాబు



పొన్నూరు, సెప్టెంబరు 1,ప్రభాతవార్త: పట్టణంలోని అన్ని సచివాలయాల పరిధిలో నూరుశాతం ఫించన్ల పంపిణీ పూర్తి చేయాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు సిబ్బందిని ఆదేశించారు. సోమవారం వివిధ వార్డుల్లో ఆయన పర్యటించి పించన్ల పంపిణీ విధానాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. సిబ్బంది ఏ విధంగా పంపిణీ చేస్తున్నారు. సిబ్బంది పట్ల లబ్దిదారులు ఏ విధంగా వ్యవహరిస్తున్నారు....వీరి వ్యవహార శైలిని పరిశీలించారు. స్వయంగా కమిషనర్ కూడా పాల్గొని పించన్ దారులకు నగదును అందజేశారు. కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒక్కరోజులోనే నూరుశాతం పంపిణీ చేయడమే లక్ష్యంగాముందుకు సాగుతున్నామన్నారు. సిబ్బందికి కూడా శక్తివంచన లేకుండా పూరి స్థాయిలో వారి సామర్ధ్యాన్ని వినియోగిస్తున్నారని చెప్పారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను కొనసాగిస్తాం


పొన్నూరు, సెప్టెంబరు 1,ప్రభాతవార్త: అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను కొనసాగిస్తామని అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తాటికొండ వెంకట శివరామకృష్ణ అన్నారు. స్థానికంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఎన్నో



సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పొట్టి శ్రీరాములు ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నామన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు నిత్య చిరస్మరణీయులన్నారు. ఇటీవల విద్యుత్ షార్టు సర్క్యూట్ కారణంగా బయ్య మణికుమార్ ఇల్లు అగ్నికి ఆహుతైంది. ఈ కుటుంబాన్ని ఆదుకునేందుకు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కొంత నగదును మణికుమార్‌కు అందజేశారు. దాతలు ముందుకు వచ్చి మణికుమార్‌ను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి వెంకటసుబ్బారావు, కొమ్మూరి భీమేశ్వరరావు, తాటికొండ ఉమామహేశ్వరరావు, పొట్టి రామకృష్ణారావు, చీమకుర్తి మధుసూదనరావు, వి.శ్రీనివాసరావు, భవిరిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుల నిర్మూలనా పోరాట సమితి సభను విజయవంతం చేయండి

పొన్నూరు, సెప్టెంబరు 1,ప్రభాతవార్త: మన్నం ప్రసాద్ అమరత్వం స్ఫూర్తితో దళిత, ఆదివాసీ ప్రజల



ఆత్మగౌరవ ప్రతిఘటనా పోరాటాలను బలోపేతం చేద్దామని కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక మానవ హక్కుల వేదిక కార్యాలయంలో సోమవారం అందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పౌరహక్కుల నేత డాక్టర్ తుమాటి రాజారావు మాట్లాడుతూ 79సంవత్సరాలుగా పాలకులు దేశంలో పేదరికాన్ని అంతం చేస్తామని, ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతామని, పేదలను లక్షాధికారులను చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు.దేశంలో నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను బలోపేతం చేస్తున్న పాలకులు అగ్రకుల హంతక మూకలను దళితులపై దాడులకు ఉసిగొల్పుతూ మరోవైపు ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక ఆదివాసీ ప్రజలను అంతం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక నాయకుడు జిఎస్ రాయెల్, కెఎన్‌పిఎస్ సభ్యులు తోడేటి శ్రీనివాసరావు, న్యాయవాది బేతాళ ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## రుచి-శుచిగా ఆహార పదార్థాలు తయారు చేయాలి

పొన్నూరు, సెప్టెంబరు 1,ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పక్కాగా అమలు చేయాలని మండల విద్యాశాఖాధికారులు డి.రాజు, కొల్లి విజయభాస్కర్ ఆదేశించారు. మండల పరిధిలోని మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజన పథక నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహారపదార్థాలను తయారు చేసి



నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. భోజన పథకంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. విద్యార్థులకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్‌లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి నాదెండ్ల

తెనాలి టౌన్ సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త): కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ప్రతినెల ఒకటవ తేదీన 63,61,380 మంది లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసేందుకు రూ. 2,746.52 కోట్లు అందజేస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.సోమవారం తెనాలి నియోజకవర్గంజాగర్లమూడి గ్రామంలోని పలు కాలనీలలో సుల్తానాబాద్ నందు పలు కాలనీలలో



ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇంటింటికి వెళ్ళి పెన్షన్లను మంత్రి నాదెండ్ల మనోహర్ అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తెనాలి నియోజకవర్గంలో 35,563 మంది లబ్ధిదారులకు 14 కోట్ల 99 లక్షల 3 వేల రూపాయలు పెన్షన్ మొత్తాన్ని అందజేస్తున్నామని,పెన్షన్ పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా ఉండేలా, లబ్ధిదారుల ఇంటి వద్దే పెన్షన్ అందజేస్తున్నామన్నారు.సాధారణ పెన్షన్‌ను రూ. 2000 నుంచి రూ. 4000 కు, దివ్యాంగులకు రూ. 6 వేలు, 10 వేలు,15 వేలు పెన్షన్ పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి,అభివృద్ధికి కట్టుబడి ఉందని,వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు,వికలాంగులు వంటి నిరుపేద,నిస్సహాయ వర్గాల కష్టాలను తొలగించడానికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని అమలు చేస్తుందన్నారు.దేశంలో సామాజిక భద్రతా పెన్షన్ కోసం అత్యధిక మొత్తాన్ని ఖర్చు చేస్తున్నది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనని మంత్రి తెలిపారు.నూతనంగా వితంతు పెన్షన్లు కూడా నమోదు చేసుకున్న వారికి త్వరలో అందజేస్తామన్నారు. అదేవిధంగా జాగర్లమూడి లో సదరన్ క్యాంపు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలుసుకొని అర్హులు నమోదు చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రతి నెల రేషన్ పంపిణీ, 65 సంవత్సరాల పైబడిన వృద్ధులు,వికలాంగులకు ప్రతినెల ఐదురోజుల ముందు వారి ఇంటి వద్దకే రేషన్ అందజేయడం జరుగుతుందన్నారు... త్వరలో స్మార్ట్ రేషన్ కార్డులు ఇంటి వద్దకే అందజేస్తారన్నారు. ప్రణాళిక బద్ధంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేద్దామన్నారు. ఈ నెలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట పలువురు కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక భద్రత కోసమే పెన్షన్లు పంపిణీ: ఆలపాటి

తెనాలి టౌన్ సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త): సామాజికభద్రత కోసమే, ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ నిర్వహిస్తుందని, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలోభాగంగా సోమవారం పట్టణంలోని 23వ వార్డు,17వ వార్డు,14వ వార్డు లలో,లబ్దిదారుల ఇళ్లకువెళ్లి స్వయంగా పెన్షన్లు పంపిణీ చేసిన ఎంఎల్సీ



ఆలపాటి రాజేంద్రప్రసాద్.ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ప్రతినెలా ఒకటవతేదీన, లబ్దిదారులకి ఇంటివద్దే పెన్షన్ పంపిణీ చేపడుతుందని,ఈ పెన్షన్ పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా ఉండేలా,లబ్దిదారుల ఇంటివద్దే పెన్షన్ అందిస్తున్నామని,సాధారణపెన్షన్ రెండువేలు నుండి నాలుగువేలకు,దివ్యాంగులకు ఆరువేలు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పదివేలు, పదిహేనువేల రూపాయలు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.కూటమి ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉందని, నిస్సహాయవర్గాల కష్టాలను తొలగించటానికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపి నేత భారీ ర్యాలీ



తెనాలి టౌన్ సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త): వైసీపి అధికారంలో వున్నప్పుడు,సొంతపార్టీలోనే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నామని,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన యువనేత ఆరిగ అరుణ్ రెడ్డి పేర్కొన్నారు.తెనాలి నియోజకవర్గం లోని కొల్లిపర మండలం మున్నంగి గ్రామానికి చెందిన వైసీపి యువనాయకుడు ఆరిగ అరుణ్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా,సోమవారం మున్నంగి నుండి కొల్లిపర మీదుగా తెనాలికి భారీర్యాలీ నిర్వహించారు.తొలుత పట్టణంలోని వైకుంఠపురం లోని శ్రీలక్ష్మీపద్మావతి సమేత శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 33వ వార్డు కౌన్సిలర్ మొఘల్ అహ్మద్,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనంలో ఘర్షణ

తెనాలి టౌన్ సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) : వినాయక నిమజ్జనంలో ఇరువర్గాలు ఘర్షణ చోటుచేసుకున్న ఘటన పట్టణంలోని పాండురంగపేటలో ఆదివారం రాత్రి జరిగింది.సుగాలి కాలనిలో వినాయకచవితి పండుగ సందర్భంగా విగ్రహాన్ని ఏర్పాటుచేసి,పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.అలాగే ఆదివారం రాత్రి విగ్రహ నిమజ్జనం ఊరేగింపు జరుగుతుండగా,డిజె పాటల విషయంలో ఘర్షణ తలెత్తింది. సమీపంలోని మరో విగ్రహ



నిర్వాహకులకు,ఊరేగింపు నిర్వహిస్తున్న వారిమధ్య వివాదం తలెత్తగా,ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకోగా, సమాచారం అందుకున్న పోలీసులు కేసునమోదు చేసుకుని, కొందరిని అదుపులోకి తీసుకున్నారు.

## స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేసిన కూటమి నాయకులు:

తెనాలి టౌన్ సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త): రాష్ట్రంలో కూటమిప్రభుత్వం పేదవర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని,జనసేన, తెలుగుదేశం పార్టీల నాయకులు పేర్కొన్నారు.సోమవారం మారీస్ పేట,రెండుగేట్లు మధ్య 23వ వార్డులో ఇంటింటికి స్మార్ట్ రేషన్ కార్డులు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతినెలా రేషన్ పంపిణీ,65 సంవత్సరాలు నిండిన వృద్దులకు,వికలాంగులకు ప్రతినెలా ఐదురోజులు ముందుగా వారి ఇంటివద్దే రేషన్ అందించటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు



చెట్టుపల్లి శ్రీనివాసరావు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంగమూరి హైమారావు, పలువురు కూటమి నాయకులు,వీరమహిళలు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ నూతన సభ్యుల ఎన్నిక

తెనాలి టౌన్ సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):రోటరీ క్లబ్ తెనాలి వైకుంటపురం సాధారణ సమావేశం,సోమవారం పట్టణంలోని ఒక ప్రైవేట్ హోటల్లోనిర్వహించారు.ఈ సమావేశంలో రోటరీక్లబ్




గవర్నర్ డాక్టర్ సోమవరపు వెంకటరాంప్రసాద్ ఆధ్వర్యంలో,రోటరీక్లబ్ చేయవలసిన కార్యక్రమాలపై సమీక్ష తదుపరి అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన పబ్లిక్ మీటింగ్ జరిగింది.ఈకార్యక్రమంలో క్లబ్ లో నూతనముగా 12 మంది కొత్త సభ్యులు చేరగా,వారిచేత అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ ప్రమాణం చేయించారు.తదుపరి పవర్ లిఫ్టింగ్ గోల్డ్ మెడలిస్ట్ షేక్ సబీనాకు అవసరమైన డ్రెస్ బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుమ్మడి వెంకట నారాయణ కోశాధికారి వెంపటి హరిప్రసాద్ డిస్టిక్ క్యాబినెట్ గుత్తా వెంకటరత్నం, కన్నెగంటి మురళీకృష్ణ,చేతన్ రాజ్ కొఠారి,డాక్టర్ ధూళిపాళ్ల రవీంద్రనాథ్,చార్టర్ మెంబర్స్ కుదరవల్లి రామ్మోహన్ రావు, యశ్వంత్,మెంబర్షిప్ చైర్ మల్లాది అర్జున,బత్తుల వెంకటేశ్వరరావు,బోర్డు సభ్యులు,క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫెన్సింగ్ గేమ్‌లో డాన్‌బోస్కో విద్యార్థులకు కాంస్య పతకాలు

పొన్నూరు, సెప్టెంబరు 1,ప్రభాతవార్త: మండల పరిధిలోని, పచ్చలతాడిపర్రు డాన్‌బోస్కో ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు ఫెన్సింగ్ గేమ్‌లో కాంస్య పతకాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు క్లెమోన్సియ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ గత నెల 30వ తేదీన పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఏపి 1వ రాష్ట్రస్థాయి



అండర్-17 బాల బాలికల ఫెన్సింగ్ చాంపియన్‌షిప్ క్రీడలలో పాఠశాల విద్యార్థులు బ్రాంజ్ మెడల్స్ సాధించడమే కాక తృతీయ స్థానంలో నిలిచారన్నారు. భారత దేశంలో అత్యుత్తమ శిక్షణను ఇచ్చే అకాడమీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా శిక్షణ పొందిన అత్యుత్తమ కోచింగ్ ఇస్తూ విజయాల వైపు విద్యార్థులను పరుగులు తీయిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు, పెన్సింగ్ కోచ్ కూచిపూడి సిసింద్రీని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలన్నారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త




## సంతాన గణపతి అలంకరణలో గణనాథుడు



మాచర్ల, సెప్టెంబరు 1 ప్రభాతవార్త: స్థానిక సీతారామ గణేష్ సేవా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు రోజుకో రూపంలో దర్శనమిస్తున్నాడు. సోమవారం సంతాన గణపతిగా అలంకరించి భక్తులను అలరించారు. సంతాన గణపతిని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు కమిటీ నిర్వాహకులు ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు ఒరుగంటి పురుషోత్తం, బత్తినపాటి వాసవీదత్, నాగరాజు, భార్గవ, చంద్రపట్ల సాయి, లక్ష్మణకుమార్, పులకా సాయి, ఒరుగంటి సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు వేశారు కాలువలు మరిచారు ప్రభో!
### - మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించిన ప్రజలు


మాచర్ల, సెప్టెంబరు 1 ప్రభాతవార్త: మాచర్లలోని పలు వార్డుల్లో రోడ్లు వేసి సంవత్సరాలు గడుస్తున్నా సైడు కాలువల నిర్మాణం మరిచారని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో 3వ వార్డు, చెన్నకేశవ కాలనీ వాసులు సోమవారం కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబును కలిసి వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు షేక్ అమీనావలి, షరీఫ్, మౌలాలి, లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టి సంవత్సరాలు గడుస్తు



న్నా ఇంతవరకు సైడ్ కాలువలు ఏర్పాటు చేయలేదన్నారు. దీంతో మురుగు నీరు రోడ్డుపైకి వస్తుందన్నారు. వర్షాకాలంలో ఇళ్ల మధ్యలో మురుగునీరు చేరి దోమల ఉధృతి పెరిగి సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నామన్నారు. ప్రతియేటా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నామన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా సీసీ రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో షేక్ జానీ, మస్తాన్, సుభాని, భాష, లలిత, వలి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పేదల సేవ: యాగంటి

మాచర్ల, సెప్టెంబరు 1 ప్రభాతవార్త: ఎన్టీఆర్ భరోసా పేదల సేవ అని మాచర్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. మాచర్లలో ఎన్టీఆర్ భరోసా పింఛనును లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 63,61,380 మంది లబ్ధిదారులకు పింఛన్లు అందించేందుకు రూ.2746.52 కోట్లు



గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పంపిణీ చేశారన్నారు. ఒకటో తేదీనే సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. పాత పింఛన్లతోపాటు కొత్తగా మంజూరైన 7,872 మంది స్పౌజ్ పింఛనుదారులకు అదనంగా రూ.3.15 కోట్లు విడుదల చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి పింఛన్ల కోసం ఏకంగా రూ.32,143 కోట్లు కేటాయించిందన్నారు. ఇది దేశంలోనే రికార్డు అని పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీలో మరింత పారదర్శకత కోసం లబ్ధిదారుల జియో కోఆర్డినేట్స్‌ను కూడా నమోదు చేస్తున్నట్లు యాగంటి పేర్కొన్నారు. కార్యక్రమంలో బూత్ ఇన్‌ఛార్జిలు బండ్ల శ్రీనివాసరావు, బండ్ల బ్రహ్మం, కౌన్సిలర్ చందుగౌడ్, సచివాలయ అడ్మిన్ శ్రీలక్ష్మి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మాచర్లలో ఘనంగా ఎల్ఐసీ 69వ జీవిత బీమా వారోత్సవాలు

మాచర్ల, సెప్టెంబరు 1 ప్రభాతవార్త: స్థానిక ఎల్ఐసీ శాటిలైట్ కార్యాలయంలో 69వ జీవిత బీమా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. బ్రాంచి మేనేజరు నాగేంద్రబాబు, డెవలప్‌మెంట్స్ అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి పాలసీదారులు, సంస్థ ఘనతకు ముఖ్య కారకులైన ఏజెంట్లకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బ్రాంచి మేనేజరు నాగేంద్రబాబు మాట్లాడుతూ ప్రైవేటు సంస్థలను నమ్మవద్దని, గత 68 ఏళ్లుగా ఎల్ఐసీ పాలసీదారులకు సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు



పొందిందన్నారు. సంస్థ సేవలను గురించి వివరించారు. కార్యక్రమంలో డెవలప్‌మెంట్ ఆఫీసర్లు బి.కొండానాయక్, వి.సత్యనారాయణ, ఇ.మారుతీరావు, రమావత్ బిచ్చాలు నాయక్, ఎల్ఐసీ ఏజెంట్లు కేపీ సిద్ధంరాజు, పోలా ప్రసాదరావు, పందిరి శ్రీనివాసరావు, ఒరుగంటి చెన్నకేశవరావు, డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎల్ఆర్ఎస్‌పై మున్సిపల్ కార్యాలయంలో అవగాహన సదస్సు

మాచర్ల, సెప్టెంబరు 1 ప్రభాతవార్త: అనధికార లేఅవుట్లను, ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు తెలిపారు. ఎల్ఆర్ఎస్ పథకం గురించి ప్రజలకు తెలియజేసేందుకు మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా లభించే ప్రయోజనాలు, విధానాలు, నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తారన్నారు. పట్టణ పరిధిలోని అనధికార లేఅవుట్లు, ప్లాట్ల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## బస్టాండ్ ఆవరణలో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్

మాచర్ల, సెప్టెంబరు 1 ప్రభాతవార్త: మానవసేవే మాధవసేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో స్వామి వివేకానంద ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం నుంచి మాచర్ల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్నట్లు ట్రస్టు ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసకల్యాణ్ హాజరై ప్లాంటును ప్రారంభిస్తారన్నారు. మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజరు బత్తుల వీరాస్వామి సహకారంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు గోవిందరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు


**NAME CHANGE**

నందిపాటి రమణారెడ్డి(పాత పేరు) S/o.రామిరెడ్డి, పిడుగురాళ్ల, పిడుగురాళ్ల మండలం, పల్నాడు జిల్లా, A.P- 522413. అందుకే ఇక్కడ నా పేరును నందిపాటి వెంకట రమణారెడ్డి (కొత్త పేరు)గా మార్చుకున్నాను. నా పేరు తర్వాత వెంకట రమణారెడ్డి (కొత్త పేరు).

**NAME CHANGE**

నందిపాటి రమాదేవి(పాత పేరు) W/o. నందిపాటి వెంకటరమణారెడ్డి, పిడుగురాళ్ల, పిడుగురాళ్ల మండలం, పల్నాడు జిల్లా, A.P- 522413. అందుకే ఇక్కడ నా పేరును నందిపాటి వెంకట రమాదేవి (కొత్త పేరు)గా మార్చుకున్నాను నా పేరు తర్వాత నందిపాటి వెంకట రమాదేవి (కొత్త పేరు).

**NAME CHANGE**

Nandipati Ramana Reddy (Old Name) S/o.Rami Reddy, Piduguralla, Piduguralla Mandal, Palnadu District, A.P- 522413. Hence I have changed my name here to Nandipati Venkata Ramana Reddy (New Name)- My name will be Venkata Ramana Reddy (New Name) after it.

**NAME CHANGE**

Nandipati Ramadevi (Old Name) W/o. Nandipati Venkataramana Reddy, Piduguralla, Piduguralla Mandal, Palnadu District, A.P- 522413. That is why I have changed my name here to Nandipati Venkata Ramadevi (New Name)- My name will be Nandipati Venkata Ramadevi (New Name) after this.


## గణనాథునికి ప్రత్యేక పూజలు

నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సోమవారం పాతూరులోని భీమలింగేశ్వర స్వామి ఆలయంలో గణనాథునికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. దేవాలయంలో



జరుగుతున్న పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకోవడంతో పాటు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర కార్యక్రమంలో తాను భాగస్వామి అవ్వడం సంతోషంగా ఉందన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమాలకు హాజరౌతున్నారని తెలిపారు. ఆధ్యాత్మిక చింతనతో ప్రజలు ఉంటే సమాజం మంచి మార్గంలో నడుస్తుందన్నారు. హోమ పూజలతో భీమలింగేశ్వరస్వామి కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అరవింద్‌బాబు కోరుకున్నారు.

## రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న సియం చంద్రబాబు : ఎమ్మెల్యే డాక్టర్ 'చదలవాడ'

నరసరావుపేట, సెప్టెంబరు1 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో సుపరిపాలనఅందిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలోసీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్యతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1995లో మొదటి సారిగా1999లో రెండవ సారి, 2014లో మూడవసారి, 2024లో 4వసారి ముఖ్యమంత్రి కావటం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. వారి పాలనలో పోలవరం నిర్మాణంతో పాటు రాష్ట్రానికి అమరావతి నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. 2047విజన్‌తో ఆయన



పాలన ముందుకు వెళుతుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని, అదే విధంగా ఇచ్చిన హామీలు నూరుశాతం అమలు చేస్తున్నారని తెలిపారు. కులం, మతం, రాజకీయాలకతీతంగా మంచి పాలన చేస్తున్నారని వారికి అన్ని వర్గాల ప్రజల మద్దతు కొనసాగించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు విజ్ఞప్తి చేసారు. విలేక రుల సమావేశంలో నాయకులు కొల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఫ్లోర్‌బాల్ జట్టుకు కే రిడ్జ్ విద్యార్థుల ఎంపిక

నరసరావుపేట, సెప్టెంబరు1 ప్రభాతవార్త : రాష్ట్ర ఫ్లోర్‌బాల్ జట్టుకు కేరిడ్జ్ విద్యార్థులు ఎంపికయ్యారు.వివరాలను పాఠశాల ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు.అండర్-14 బాలికల విభాగంలో యస్ గురుహంసిని, బొల్లా యశస్వినీ, యస్ లీలాలోహితలు ఎంపిక య్యారు. అండర్-19 బాలురవిభాగం లో పాఠశాల 9వ తరగతి విద్యార్థి వెంకట కోటేశ్వరరావు రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. వారుసెప్టెంబర్ 4,5,6,7 తేదీలలో బీహార్‌లో జరిగే



జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఎంపికైన విద్యార్థులను ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లుతో పాటు ప్రిన్సిపాల్ బర్నబాస్, డైరెక్టర్ కె నాసరయ్యలుఅభినందించారు. కార్యక్రమంలో క్యాంపస్ ఇన్‌ఛార్జి కోట బాపూజీ, పిడి యమ్ కిషోర్‌బాబు, శేషగిరి, మహిత పాల్గొన్నారు.

## అభివృద్ధి నేతగా ప్రజల హృదయాల్లో సియం చంద్రబాబుకు సుస్థిరస్థానం

నరసరావుపేట, సెప్టెంబరు1 ప్రభాతవార్త : అభివృద్ధి నేతగా ప్రజల హృదయాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రాబాబుకు సుస్థిరస్థానం ఉందని జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో సియంగా చంద్రబాబు 30సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. పార్టీ రాష్ట్ర వైద్య విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర గ్రంథలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2029లోనూ రాష్ట్రానికి సియంగా చంద్రబాబు ఉంటారని తెలిపారు. వినూత్నమైన ఆలోచనలతో విజనరీ నాయకునిగాఏపిని ప్రగతిపథంలో నడుపుతున్నారని పేర్కొన్నారు. వారి నాయకత్వంలో సైబరాబాద్ వంటి



సంస్థలు, రహదారులు, ఓడరేవులు, విమానాశ్రయాలు వచ్చాయని వివరించారు. రాజధాని అమరావతితో పాటు పోలవరం వంటిప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయటం జరుగుతుందన్నారు. సంక్షేమ కార్యక్రమాలను ఆర్థిక ఇబ్బందులు ఉన్న అమలు చేస్తున్నారని పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొట్టా కిరణ్, ఉదయశ్రీ, గొట్టిపాట్టి జనార్ధన్‌బాబు, కుమ్మెత కోటిరెడ్డి, తిరుమలకొండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వడ్డెర ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పర్యటన

నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : నరసరావుపేట నియోజకవర్గంలో సోమవారం రాష్ట్ర వడ్డెర ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ మల్లే ఈశ్వరరావు పర్యటించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో కలిసి పట్టణంలోని 25, 1, 19 వార్డులలో స్థానికులను కలిసి ఆయన మాట్లాడారు. సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. సిఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని గడిచిన 15 నెలల సుపరిపాలన గురించి స్థానికులతో మాట్లాడారు. అనంతరం 25వ వార్డులోని వడ్డెర కమ్యూనిటీ భవనంలో వడ్డెర సంఘం నాయకులతో సమావేశమయ్యారు.



ఛైర్మన్ మల్లే ఈశ్వరరావును వడ్డెర సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ సామాజికవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఆర్థికంగా, రాజకీయంగా వడ్డెర సామాజికవర్గం అభివృద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంచాల బాజీ, తిరుమలకొండ నరసింహారావు, చల్లా శ్రీనివాసరావు, వేముల శంకర్‌నారాయణ, అఖిల్, హరికృష్ణ పాల్గొన్నారు.

## తెలుగుతేజం పురస్కారం అందుకున్న బొగ్గారపు బ్రహ్మానందం

నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : పట్టణానికి చెందిన విశ్వజనని ఫౌండేషన్ ఛైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం తెలుగుభాష సేవా పురస్కారంలో భాగంగా తెలుగుతేజం పురస్కారాన్ని అందుకున్నారు. స్థానిక టౌన్‌హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగుభాష అభివృద్ధికి కృషి చేస్తున్న ఆయనను ఘనంగా సత్కరించారు. కళావేదిక ఛైర్మన్ కె.ప్రతాప్‌కుమార్ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత బొగ్గారపు బ్రహ్మానందం మాట్లాడు తూ తన సేవలకు గుర్తింపు లభించిందని తెలిపారు. పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిం దన్నారు. కార్యక్రమ నిర్వాహకులకు



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూనూరి కృష్ణకుమారి, ఈశ్వర్, భూషణం, పార్ధసారధి, శాంతిబాయి, రమేష్, శిరీష, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఒప్పందం

నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం విజ్ఞాన్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యూబేటర్ అవగాహన ఒప్పందం సోమ వారం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా వివరాలను కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి తెలియ జేశారు. ఎంఒయు ఒప్పందంలో భాగంగా విజ్ఞాన్ సిఈవో ఎస్.సందీప్ ఇంక్యూబేషన్ మేనేజర్ అబ్దుల్ రియాజ్ కార్యక్ర మంలో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. విద్యార్థుల ఆలోచనలను వ్యాపార రంగంలో అమలు చేయడం తమ ప్రధాన



లక్ష్యమన్నారు. ఈశ్వర్ కళాశాల విద్యార్థులు నూతన ఆవిష్కరణలను చేయాలన్నారు. వారికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. సాంకేతిక, వ్యాపార మార్గదర్శకత్వం తమ ద్వారా లభిస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ ఆలోచనలను స్టార్టప్‌గా మార్చుకోవడంలో తమ ప్రోత్సహం ఉంటుందని కళాశాల డైరెక్టర్ షేక్.మస్తాన్‌షరీఫ్ తెలియజేశారు. సెక్రటరీ కరీమ్ మొహిద్దీన్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందంతో విద్యార్థుల్లో నూతన ఉత్సాహం వస్తుందన్నారు. జాతీయస్థాయిలో వారు పోటీ చేయగలిగిన సామర్థ్యాన్ని, విశ్వాసాన్ని అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గ్రానైట్‌ను అక్రమంగా తరలిస్తున్న లారీల స్వాధీనం
### - తమకేమీ తెలియదంటున్న లారీ డ్రైవర్లు

కారంపూడి, సెప్టెంబరు 1 ప్రభాతవార్త: గ్రానైట్‌ను అక్రమంగా తరలిస్తున్న ఎనిమిది లారీలను కమర్షియల్ టాక్స్ అధికారుల ఆధ్వర్యంలో కారంపూడి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే ప్రకాశం జిల్లా మార్టూరు నుంచి మహారాష్ట్రకు వెళ్తున్న గ్రానైట్ లారీలను సోమవారం తెల్లవారుజామున మాచర్ల -నరసరావుపేట రహదారిపై తనిఖీలు నిర్వహించారు. రవాణాకు సంబంధించిన పత్రాలు, జీఎస్టీ బిల్లులు లేవని అధికారులు గుర్తించి కారంపూడి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా లారీ డ్రైవర్లను విచారించగా మేము కేవలం డ్రైవర్లం మాత్రమే మాకేమీ తెలియదన్నారు. గ్రానైట్ లోడింగ్ సమయంలో సరకు బిల్లులు ఇవ్వలేదు. ఇప్పుడు అక్రమ రవాణా ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో మేము ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు.





**చట్టబద్ధ పత్రాలు లేవు: అధికారులు**

కమర్షియల్ టాక్స్ అధికారులు మాత్రం రవాణాకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు చూపించకపోవడంతో లారీలను స్వాధీనం చేసుకున్నామన్నారు. సరైన బిల్లులు లేకుండా రవాణా జరిగితే అది స్పష్టంగా అక్రమం. తగిన ఆధారాలు లేని వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకోవడమే కాక, సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేస్తామని అధికారులు తెలిపారు.

**గ్రానైట్ రవాణాతో కోట్ల రూపాయల పన్ను ఎగవేత**

అక్రమంగా గ్రానైట్ రవాణాతో కోట్ల రూపాయల పన్ను ఎగవేత జరుగుతందని స్థానికంగా పలు వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని వ్యాపారవేత్తలు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు డ్రైవర్ల సంఘాలు మాత్రం డ్రైవర్లను ఇరుకున పెట్టడం అన్యాయం, నిజమైన యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**అక్రమాలపై అధికారుల దృష్టి**

ఈ ఘటనపై సంబంధిత విభాగాలు పూర్తి విచారణ చేపట్టనున్నాయి. లారీల యజమానులు సరైన పత్రాలు చూపిస్తే వాహనాలు విడుదల చేసే అవకాశం ఉందన్నారు. ఈ ఘటనతో గ్రానైట్ రవాణాలో జరుగున్న అక్రమాలపై అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

## సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్ళుగా సీఎం చంద్రబాబు పాలన
### -ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన

వినుకొండ,సెప్టెంబర్1,ప్రభాతవార్త: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. సోమవారం పట్టణంలోని 1వ వార్డు సిద్దార్ధనగర్ పరిధిలో ఎన్టీఆర్ భరోసా



పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావులు పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ వైకాపా పాలనలో సామాజిక పింఛనుదారులు,ప్రజలు దారుణంగా మోసపోయారన్నారు. జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు తమ ప్రభుత్వం పింఛన్లు పెంచి పేదల జీవితాల్లో చంద్రన్న వెలుగులు నింపారన్నారు. పేదలకు అండగా ఉండే ప్రభుత్వం తమదన్నారు. సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్ళుగా సీఎం చంద్రబాబు పాలన చేస్తున్నారన్నారు. సీఎం ప్రవేశపెట్టిన పీ-4 విధానంతో రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కల సాకారం కాబోతుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన,మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్, కౌన్సిలర్లు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో గణేష్ ఉత్సవాల శోభ: పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న జీ.వీ

వినుకొండ,సెప్టెంబర్1,ప్రభాతవార్త: గణేష్ ఉత్సవాల్లో భాగంగా పట్టనంలోని వివిధ ప్రాంతాల వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండలాలను ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు సోమవారం సందర్శించారు. ఆయా మండపాల వద్ద స్వామివారికి జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆయా మండపాల వద్ద భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను జీ.వీ ప్రారంభించి మాట్లాడారు. స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై,ప్రతి కుటుంబంపై ఉండాలని,



ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు పాలనలో పేదలందరికీ సంక్షేమ పథకాలు: తెదేపా నాయకులు

నూజెండ్ల,సెప్టెంబర్1,ప్రభాతవార్త: పేదలకు అండగా ఉండే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని రాష్ట్రంలోని సామాజిక పింఛనుదారులకు తెదేపా పార్టీ తొలి నుంచి అండగా నిలుస్తోందని మండల తెదేపా నాయకులు,నూజెండ్ల సొసైటీ ఛైర్‌పర్సన్ బచ్చు అంజిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పుచ్చనూతల పంచాయితీ పరిధిలోని రవ్వారం గ్రామంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా బచ్చు అంజిరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పేదల అభ్యున్నతికి నిరంతరం పని చేస్తున్నారన్నారు. 2014లో అధికారంలోకి రాగానే రూ. 200 పింఛను రూ. 1000కు పెంచారన్నారు. అలాగే



మరోసారి రూ. 1000 నుంచి రూ. 2000వేలకు పెంచి అందించారని చెప్పారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా మాత్రం కేవలం రూ. 250 పెంచి పింఛనుదారులను, ప్రజలను దారుణంగా మోసం చేసిందని విమర్శించారు. చంద్రబాబు పాలనలో 2024లో మళ్లీ ఒకేసారి పింఛన్లు పెంచిన ఘనత తమకే దక్కుతుందన్నారు. చీఫ్‌విప్,స్థానిక ఎమ్మెల్యే జీ.వీ నాయకత్వంలో వినుకొండ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి మరిడి సురేష్, తెదేపా నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బత్తుల హనుమంతరావు జన్మదిన వేడుకలు

రాజుపాలెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : రాజుపాలెం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు పుట్టిన రోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినం సందర్భంగా మండలంలోని కొండమోడు పరిధిలోని వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అనాథ పిల్లల, వృద్ధుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం చిన్నారులకు, వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల హనుమంతరావు మాట్లాడుతూ అనాథ పిల్లలు, వృద్ధుల మధ్య తన జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు సతీమణి, బత్తుల హర్ష, కుమార్తెలు పూజ శాలి, వేదప్రియ, అన్నయ్య, బత్తుల శ్రీనివాసరావు, యశ్వంత్, జస్వంత్ రామ్, శ్రీకాంత్, బండారు తేజ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో ధూషించిన వ్యక్తులపై కేసు నమోదు

పెదకూరపాడు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : డిజే సైరా వద్ద పని చేస్తున్న వెలసిల రత్నబాబు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఎస్.ఐ. గిరిబాబు మాట్లాడుతూ ఆగస్టు 27వతేదీన మండిపూడిలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా మీడియా బాక్సులు తీసుకెళ్తున్న తరుణంలో ధరణికోట చరణ్, మరో ఇరువురు డీజే సైరా ఇంటి వద్దకు వెళ్లి అసభ్యకరంగా కులం పేరుతో ధూషించారని తమకు ఫిర్యాదు అందిందన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. గిరిబాబు తెలియజేశారు.

02-9Pg5 9th_02-9Pg5.qxd 9/1/2025 10:29 PM Page 1



# యుద్ధానికి సత్వరముగింపే పరిష్కారం!

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోడీ చిట్‌చాట్



**తియాంజిన్, సెప్టెంబరు 1:** ఉక్రెయిన్ సంక్షోభంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తన వైఖరిని మరోసారి ప్రపంచ వేదికపై స్పష్టం చేశారు. యుద్ధానికి త్వరగా ముగింపు పలికి, శాంతిని పునరుద్ధరించాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అన్నారు. చైనాలోని తియాంజిన్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సు సందర్భంగా సోమవారం ఇరువురు నేతలు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కారానికి ఇటీవల జరుగుతున్న ప్రయత్నాలను మేం స్వాగతిస్తున్నాం. ఇందులో భాగస్వాములైన అన్ని పక్షాలు నిర్మాణాత్మకంగా ముందుకు సాగుతాయని ఆశిస్తున్నాం. ఈ ఘర్షణను వీలైనంత త్వరగా ముగించి, ప్రాంతీయంగా శాంతి, స్థిరత్వాన్ని నెలకొల్పే మార్గాలను మనం కనుగొనాలి. ఇది యావత్ మానవాళి పిలుపుఅని స్పష్టం చేశారు. మోదీ వ్యాఖ్యలకు పుతిన్ కూడా సానుకూలంగా స్పందించారు. ఎస్‌సీఓ సదస్సులో తన ప్రసంగం సందర్భంగా, ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కారంలో భారత్, చైనా వంటి వ్యూహాత్మక భాగస్వాములు అందిస్తున్న సహకారాన్ని తాము ఎంతగానో గౌరవిస్తున్నామని పుతిన్ పేర్కొన్నారు. గత నెలలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కుదిరిన అవగాహనలు ఉక్రెయిన్‌లో శాంతికి మార్గం సుగమం చేశాయని ఆయన ప్రస్తావించారు. ఈ భేటీ తర్వాత ప్రధాని మోదీ స్పందిస్తూ, పుతిన్‌తో సమావేశం అద్భుతంగా జరిగిందని తెలిపారు. వాణిజ్యం, ఎరువులు, అంతరిక్షం, భద్రత, సాంస్కృతిక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై చర్చించామని వెల్లడించారు. ఉక్రెయిన్ సంక్షోభానికి శాంతియుత పరిష్కారంతో సహా ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై మేం అభిప్రాయాలు పంచుకున్నాం. మన ప్రత్యేక, విశేషాధికార వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రాంతీయ, ప్రపంచ స్థిరత్వానికి కీలక స్తంభంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, ఎస్‌సీఓ సదస్సు కోసం చైనాకు వచ్చిన వెంటనే శనివారం ప్రధాని మోదీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ ఫోన్ చేయడం గమనార్హం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, యూరప్ నేతలతో వాషింగ్టన్‌లో జరిగిన చర్చల వివరాలను జెలెన్‌స్కీ ప్రధానికి వివరించారు. ఈ సంక్షోభ పరిష్కారానికి అవసరమైన ప్రయత్నాలు చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని, ఎస్‌సీఓ సదస్సు వేదికగా రష్యాకు సరైన సంకేతాలు పంపుతామని మోదీ ఆయనకు హామీ ఇచ్చినట్లు తెలిసింది.

## రూటు మార్చిన అమెరికా..భారత్‌పై ప్రశంసల వర్షం

**తియాంజిన్, సెప్టెంబరు 1:** షాంఘై సహకార సదస్సు (ఎస్‌సీవో) వేదికగా ఆసక్తికర రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల ద్వైపాక్షిక సమావేశానికి కొద్ది నిమిషాల ముందు, భారత్ పట్ల అమెరికా తన వైఖరిని మార్చుకుంది. ఇప్పటివరకు భారత్‌పై విమర్శలు గుప్పించిన ట్రంప్ యంత్రాంగం నుంచి అనూహ్యంగా ప్రశంసలు వెల్లువెత్తడం అంతర్జాతీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, భారత్‌తో తమ బంధం అత్యంత పటిష్టంగా ఉందని సోషల్ మీడియా వేదికలో పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య వ్యాపారం, రక్షణ, సృజనాత్మకత వంటి అనేక రంగాల్లో సహకారం అద్భుతంగా ముందుకు సాగుతోందని ఆయన కొనియాడారు. 21వ శతాబ్దంలో భారత్ అమెరికా సంబంధాలు సరికొత్త శిఖరాలను అధిరోహిస్తున్నాయి. ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న స్నేహమే మా బంధానికి పునాది అని రూబియో తన పోస్టులో వివరించారు. అయితే, రూబియో ఈ ప్రశంసలు గుప్పించడానికి కొన్ని గంటల ముందే ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో నుంచి భారత్‌పై తీవ్రమైన ఆరోపణలు రావడం గమనార్హం. ఉక్రెయిన్ యుద్ధానికి భారత్ కారణమంటూ ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం నుంచి భిన్న స్వరాలు వినిపించడం గందరగోళానికి తావిచ్చింది. మరోవైపు, ట్రంప్ విధించిన వాణిజ్య సుంకాలు చట్టవిరుద్ధమంటూ అమెరికా ఫెడరల్ అప్పీల్స్ కోర్టు తాజాగా తీర్పు ఇవ్వడం కూడా ట్రంప్ ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. ఈ ప్రతికూల పరిణామాల నేపథ్యంలో, నష్ట నివారణ చర్యల్లో భాగంగానే రూబియో ఈ ప్రకటన చేసి ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎస్‌సీవో వేదికపై భారత్, రష్యా, చైనా వంటి దేశాలు ఒకే చోట చేరడం కూడా అమెరికా వ్యూహాత్మక మార్పునకు కారణమై ఉండొచ్చని వారు భావిస్తున్నారు.

## షాంఘై సదస్సులో పాక్ పిఎంను పట్టించుకోని మోడీ



**తియాంజిన్, సెప్టెంబరు 1:** చైనాలోని తియాన్‌జిన్ వేదికగా షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) 25వ శిఖరాగ్ర సదస్సు సోమవారం ప్రారంభమైంది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధ్యక్షతన జరుగుతున్న ఈ సదస్సుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా వివిధ దేశాధినేతలు హాజరయ్యారు. ప్రధాని మోడీ రష్యా అధ్యక్షుడు పుతిన్, జిన్‌పింగ్ షేక్‌హ్యాండ్ ఇచ్చి ఆలింగనం చేసుకుంటూ సరదాగా మాట్లాడుకుంటూ చిరునవ్వులు చిందిస్తున్న దృశ్యాలు అందరినీ ఆకర్షించాయి. కాగా ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారిగా షాంఘై సదస్సులో భారత్, పాక్ ప్రధానులు ఎదురుపడిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అందులో ప్రధాని నరేంద్రమోడీ, పుతిన్ కలిసి వెళ్తుండగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అక్కడే నిల్చున్నప్పటికీ మోడీ ఆయనను పట్టించుకోకుండా, పలకరించకుండా వెళ్లిపోయిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. మరో సందర్భంలో పుతిన్ అక్కడి నేతలను పలకరిస్తున్న సమయంలో పాక్ ప్రధాని అక్కడున్న వారిని దాటుకొని పుతిన్‌కు షేక్‌హ్యాండ్ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్న దృశ్యాలు వైరల్‌గా మారాయి.

# రూ.7 కోట్ల హాంగ్‌కీ కారులో చక్కర్లు కొట్టిన మోడీ



**బీజింగ్, సెప్టెంబరు 1:** ప్రధాని మోదీ చైనాలో రెండు రోజుల పర్యటనలో ఉన్న ప్రధానిమోడీ చైనా దేశాధ్యక్షుడు జీ జిన్‌పింగ్ వినియోగించే అత్యంత విలాసవంతమైన కారులో చక్కర్లు కొట్టారు. హాంగ్‌కీ ఎల్5 లిమినోసిన్ కారులో మోదీ ప్రయాణించారు. షాంఘై సహకార సంస్థ సమావేశాల్లో పాల్గొంటున్న ఆయన ఈ కారును వినియోగించారు. మోదీ పర్యటించిన హాంగ్‌కీ ఎల్5 మోడల్ కారునే చైనా దేశాధ్యక్షుడు జీ జిన్‌పింగ్ కూడా వాడుతున్నారు. చైనీస్ టాప్ నేతలతో పాటు ప్రముఖ విదేశీ నేతలకు మాత్రమే ఈ కారును వినియోగిస్తుంటారు. 2019లో ఇండియాలోని మహాబలిపురంకు జీ జిన్‌పింగ్ వచ్చిన సమయంలో ఎల్5 కారులోనే ఆయన తిరిగారు. హాంగ్‌కీని హాంగ్‌చీ అని పలుకుతారు. మాండరిన్ భాషలో దీని అర్థం ఎరుపు జెండా అని. ఫస్ట్ ఆటోమొబైల్ వర్క్స్ గ్రూపు దీన్ని తయారు చేస్తోంది. ఇది పూర్తిగా మేడిన్ చైనా వాహనం. 1958లో ఈ కారును తొలిసారి లాంచ్ చేశారు. చైనాలో అతిపురాతన ప్యాసింజెర్ కారుగా దీన్ని భావిస్తారు. చైనాలోని సంపన్న వర్గాలు ఈ కారును వినియోగిస్తుంటారు. డిజైన్, నిర్మాణం, ప్రమోషన్ మొత్తం చైనాలోనే సాగుతుంది. నిజానికి తొలుత కమ్యూనిస్టు పార్టీ నేతల కోసం మాత్రమే ఈ కారును ఉత్పత్తి చేశారు. హాంగ్‌కీ కార్ల ఉత్పత్తి 1981లో నిలిచిపోయింది. ఆ తర్వాత మళ్లీ 1990 మధ్య కాలంలో ఉత్పత్తి ప్రారంభించారు. హాంగ్‌కీ వర్షన్‌కు చెందిన ఎల్5 మోడల్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్నది. హాంగ్‌కీ ఎల్5 కారులో 6.0 లీటర్ల వీ12 ఇంజిన్ ఉంది. సుమారు 400 హార్స్‌పవర్ల శక్తి ఉత్పత్తి చేస్తుంది. కేవలం 8.5 సెకన్లలో అది వంద కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. దీని టాప్ స్పీడ్ గంటకు 210 కిలోమీటర్లు. ఈ కారు 5.5 మీటర్ల పొడుగు, మూడు టన్నుల బరువు ఉంటుంది. కారులోపల చాలా స్పేసియస్ సీటింగ్ ఉంటుంది. లెదర్ సీట్లు ఉంటాయి.

రియర్ సీట్ల వద్ద మసాజ్, హీటింగ్, వెంటిలేషన్ సౌకర్యాలు ఉంటాయి. ఆల్ వీల్ డ్రైవ్, క్రూయిజ్ కంట్రోల్, పార్కింగ్ సెన్సార్లు, 360 డిగ్రీ కెమెరాలు ఉన్నాయి. హాంగ్‌కీ ఎల్ 5 కారు ఖరీదు సుమారు 5 మిలియన్ల యువాన్లు. అంటే భారత కరెన్సీలో సుమారు ఏడు కోట్లు. చైనాలో ఉత్పత్తి అవుతున్న అత్యంత ఖరీదైన కారు ఇదే. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తరుచుగా జరిగే పబ్లిక్ కార్యక్రమాలకు హాంగ్‌కీ ఎల్ 5 కారులోనే వెళ్తుంటారు. అమెరికా అధ్యక్షుడు ప్రయాణించే ది బీస్ట్ కారుకు సమానంగా ఉన్న హాంగ్‌కీ ఎన్701 మోడల్ కారులో కూడా జీ జిన్‌పింగ్ ప్రయాణిస్తారు. కమ్యూనిస్టు దిగ్గజ నేత మావో జిదాంగ్ హాంగ్‌కీ వర్షన్ కారును వాడినట్లు తెలుస్తోంది. అమెరికా అధ్యక్షుడు నిక్సన్ 1972లో చైనాలో పర్యటించిన సమయంలో ఆయన ఈ కారు ఎక్కినట్లు తెలుస్తోంది.



## 24 గంటల్లో ముంబయిని వీడి వెళ్లాల్సిందే..

### మరాఠా రిజర్వేషన్ ఆందోళనకారులకు ముంబై హైకోర్టు ఆదేశం

**ముంబయి, సెప్టెంబరు 1:** మరాఠాలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించాలనికోరుతూ సామాజిక కార్యకర్త మనోజ్ జరాంగే చేస్తున్న ఉద్యమం తీవ్రరూపం దాల్చింది. మరోవైపు మరాఠా కోటా నిరసనలపై బాంబే హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నిరసనలు ముంబయిలో తీవ్ర ట్రాఫిక్ జామ్‌కు కారణం కావడంతో హైకోర్టు అసహనం వ్యక్తంచేసింది. మంగళవారం లోగా నిరసనకారులు ముంబయి వీధులను వీడాలని ఆదేశించింది. సోమవారం ముంబయిలోని ఆజాద్‌మైదాన్‌లో మరాఠా రిజర్వేషన్ల ఆందోళన చేపట్టారు. వేలాదిమంది నిరసనకారులు దక్షిణముంబయికి చేరుకోవడంతోసిఎస్టీ, పోర్ట్, చర్చిగేట్ తదితర మార్గాల్లో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. నిరసనకారులు పలు మార్గాలను బ్లాక్‌చేసారు. దీనితో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈనిరసనలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. నిరసనలు శాంతియుతంగా జరగడంలేదని, నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని వ్యాఖ్యలు చేసింది. ఉద్యమకారుడు మనోజ్ జరాంగేపాటిల్ ఆతడి మద్దతుదారులు ముంబయి వీధులను మంగళవారం మధ్యాహ్నంలోగా ఖాళీచేయాలని ఆదేశించింది. రిజర్వేషన్లు కల్పించాలన్న తన డిమాండ్ నెరవేరేవరకూ ముంబయి విడిచి వెళ్లనని కోటా ఉద్యమకారుడు మనోజ్ జరాంగే ముందురోజే స్పష్టంచేసిన సంగతి తెలిసిందే.

# షాంఘై సహకార సదస్సులో నెగ్గిన భారత్ పంతం



**బీజింగ్, సెప్టెంబరు 1:** షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ)లో పహల్గాం ఉగ్రదాడిని ఖండించే విషయంలో భారత్ తన పంతం నెగ్గించుకొంది. ఉగ్రవాదం అంశంలో భారత్ రాజీ లేని వైఖరి ఎట్టకేలకు ఎస్‌సిఒను ఏకతాటిపైకి తెచ్చి పహల్గాం ఉగ్రదాడిని ఖండించేలా తీర్మానం చేయించింది. భారత్‌కు ఇదో పెద్ద దౌత్య విజయంగా నిలిచింది.

**నాడు పహల్గాంను నిరాకరించి.. బలూచ్‌ను చేర్చి..**

ఇదే ఎస్ఇఒకు సంబంధించిన రక్షణ మంత్రుల సదస్సు క్వింగ్డావోలో జరిగింది. నాడు పహల్గాం ఉగ్రదాడి ఘటనను దాటవేస్తూ చేసిన సంయుక్త ప్రకటనపై నిర్మొహమాటంగా సంతకం చేయకుండా తన వైఖరిని భారత్ స్పష్టంగా చెప్పింది. ప్రస్తుతం ఎస్‌సిఒకు అధ్యక్షత వహిస్తున్న చైనాతో పాకిస్థాన్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి. క్లింగ్డావో సదస్సు సంయుక్త ప్రకటనలో పహల్గాం ఉగ్రదాడిని చేర్చేందుకు బీజింగ్ నిరాకరించింది. కానీ, నాటి భారత్ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిస్పందన చాలా ఘాటుగా ఉంది. చైనా ముందే పాకిస్థాన్‌కు ఆయన చురకలు అంటించారు. సీమాంతర ఉగ్రవాదాన్నే కొన్ని దేశాలు ప్రభుత్వ విధానంగా ఎంచుకొన్నాయని మండిపడ్డారు. శాంతి, ఉగ్రవాదం ఒకే మార్గంలో ఉండటం అసాధ్యమని నిలకడగా తన వాదనను భారత్ లేవనెత్తింది. ఎంత ప్రఖ్యాత వేదిక అయినా సూత్రాలు, విలువల విషయంలో రాజీ లేదని పేర్కొంది. దీనికితోడు నాడు పాక్‌కు అనుకూలంగా బలోచిస్థాన్ అంశాన్ని డిక్లరేషన్‌లో చేర్చడం గమనార్హం.


**శిఖరాగ్ర సదస్సు నాటికి మారిన పరిస్థితులు..**

ఇక ఎస్‌సిఒ శిఖరాగ్ర సదస్సు నాటికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దుందుడుతనం గణనీయంగా పెరిగిపోయింది. ఈ క్రమంలో చైనా, భారత్ రెండూ వాషింగ్టన్ వైఖరితో ఇబ్బంది పడుతున్నాయి. దీనికితోడు ఇరు దేశాల విదేశాంగ మంత్రులు, ప్రత్యేక ప్రతినిధులతో సరిహద్దు వివాదం పరిష్కారంలో కొంత ముందడుగు వేశారు. ఈ క్రమంలో జిన్‌పింగ్ నుంచి భారత రాష్ట్రపతికి ఓ రహస్య లేఖ వచ్చినట్లు ప్రచారం జరిగింది. ఇరుదేశాల సంబంధాల పునరుద్ధరణపై పలు అంశాలను ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఈ లేఖ రాష్ట్రపతి భవన్ నుంచి ప్రధాని మోడీకి చేరింది.

తొలుత దీనిని తేలిగ్గా తీసుకొన్న ప్రభుత్వం ట్రంప్ బెదిరింపులతో ఇంకో ప్లాన్ దిశగా అడుగులు వేసింది. వేగంగా ఇరు దేశాల మధ్య పురోగతి వేగంగా కనిపించింది. విమానాల రాకపోకలు మొదలయ్యాయి. ఈ క్రమంలో ఎస్‌సిఒ శిఖరాగ్ర సదస్సుకు మోడీ హాజరు కావడం ఖాయమైంది. ఉగ్రవాదంపై భారత్ రాజీలేని వైఖరికి మద్దతుగా ఎస్‌సిఒ 'పహల్గాం దాడి'ని ఖండిస్తూ తీర్మానం చేసింది. పాక్ సమక్షంలోనే ఇది జరగడం భారత్‌కు దౌత్యవిజయంగా నిలిచింది.

# రష్యా చమురు కొనుగోళ్లలో ఉల్లంఘనలు లేవు..

### కేంద్ర పెట్రోలియం మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో చేసిన 'లాండ్రోమాట్' వ్యాఖ్యలను కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తప్పుపట్టారు. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా చమురు కొనుగోలులో భారత్ ఎలాంటి నియమాలను ఉల్లంఘించలేదని ఆయన స్పష్టం చేశారు. భారత ఇంధన వాణిజ్య విధానం ప్రపంచ మార్కెట్‌ను స్థిరంగా ఉంచడంలో ధరలను నియంత్రించడంలో సహాయపడిందని ఆయన స్పష్టం చేశారు. లాండ్రోమాట్ అంటే అనుమానాస్పద వస్తువులను చట్టబద్ధంగా కనిపించేలా చేసే ప్రక్రియ లేదంటే ప్రదేశం అని అర్థం. ఉక్రెయిన్‌పై రష్యా దాడికి చాలా ముందు నుంచే భారత్ ప్రపంచంలో నాల్గో అతిపెద్ద పెట్రోలియం ఉత్పత్తులను ఎగుమతి దేశంగా ఉందని యుద్ధం తర్వాత కూడా భారతదేశం ఎగుమతులు, లాభాలు దాదాపు అలాగే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. భారత్ రష్యన్ చమురు కోసం 'లాండ్రోమాట్'గా మారిందని కొందరు ఆరోపిస్తున్నారని దీనికంటే తప్పు మరొకటి ఉండదని ఆయన పేర్కొన్నారు. వైట్‌హౌస్ సలహాదారు పీటర్ నోవారో గత వారంలో ఉక్రెయిన్ యుద్ధాన్ని 'మోడీ యుద్ధం'గా అభివర్ణించారు. భారత్, రష్యన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ యుద్ధ యంత్రంకి నిధులు సమకూరుస్తోందని ఆరోపించారు. ఇరాన్, వెనిజులా లాగా రష్యన్ చమురుపై ప్రత్యక్ష నిషేధం లేదని పూరి పేర్కొన్నారు. బి7, యూరోపియన్ యూనియన్ రష్యన్ చమురుపై ధరల పరిమితి వ్యవస్థను విధించాయని, ఇది చమురు సరఫరాను కొనసాగించడం, రష్యా ఆదాయాన్ని పరిమితం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. భారత్ ప్రతి లావాదేవీలు చట్టబద్ధమైనవని స్పష్టం చేశారు. భారత్ చట్టబద్ధమైన షిప్పింగ్, భీమా, సర్టిఫైడ్ వ్యాపారులు, పరీక్షించిన మార్గాల ద్వారా మాత్రమే వ్యాపారం చేసిందన్నారు. భారతదేశం ఏ నియమాలను ఉల్లంఘించలేదని, కానీ ప్రపంచ మార్కెట్‌ను స్థిరీకరించడంతో పాటు ధరలు పెరుగకుండా నిరోధించిందన్నారు. భారత్ రష్యన్ చమురు దిగుమతిని ఆపివేస్తే ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 90 నుంచి 100 డాలర్లకు చేరుకోవచ్చని పేర్కొన్నారు.



## ఇసి, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు దురదృష్టకరం

### బీహార్ సర్‌పై సుప్రీం వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** బీహార్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల కోసం నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ వరకు అవకాశం ఉంటుందని ఎన్నికల సంఘం (ఈసీ) కోర్టుకు స్పష్టం చేసింది. దీంతో సెప్టెంబర్ 1తో ముగిసిన గడువుపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తేలిపోయింది. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ఎన్నికల సంఘం ఆగస్టు 1న ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబర్ 1ని తుది గడువుగా నిర్ణయించింది. ఈ గడువును పొడిగించాలని కోరుతూ కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వైఖరిని తెలియజేసింది. అభ్యంతరాలను సెప్టెంబర్ 30 తర్వాత కూడా స్వీకరిస్తామని, నామినేషన్ల ప్రక్రియ ముగిసేంత వరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. ఈసీ వివరణ అనంతరం, సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్య ఇలాంటి విభేదాలు తలెత్తడం దురదృష్టకరమని అభిప్రాయపడింది. అదే సమయంలో, ఓటర్ల జాబితాలో ఫిర్యాదులు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వాలంటీర్లను నియమించాలని బీహార్ లీగల్ సర్వే అథారిటీని ఆదేశించింది. కాగా, ఈసీ విడుదల చేసిన ముసాయిదా జాబితా నుంచి సుమారు 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించడం, పౌరసత్వంపై అనుమానాలున్న 3 లక్షల మందికి నోటీసులు జారీ చేయడం రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఈ అంశం సుప్రీంకోర్టుకు చేరింది.

## చిరువ్యాపారికి రూ.141 కోట్ల ఐటి నోటీసులు

**బులంద్‌షహర్, సెప్టెంబరు 1:** ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌లో ఓ చిన్న కిరాణా దుకాణం నడుపుకునే వ్యక్తికి ఆదాయ పన్ను (ఐటీ) శాఖ నుంచి ఊహించని షాక్ తగిలింది. ఏకంగా రూ. 141 కోట్లకు పైగా అమ్మకాలు జరిపినట్లు ఆయనకు నోటీసులు అందాయి. తన పాన్ కార్డును ఎవరో దుర్వినియోగం చేసి ఈ భారీ మోసానికి పాల్పడ్డారని బాధితుడు వాపోతున్నాడు. ఖుర్జాలోని నయాగంజ్ ప్రాంతానికి చెందిన సుధీర్ అనే వ్యక్తి తన ఇంట్లోనే ఓ చిన్న కిరాణా దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అయితే, ఆయన పేరు మీద ఢిల్లీలో ఆరు కంపెనీలు రిజిస్టర్ అయినట్లు, వాటి ద్వారా రూ. 141,38,47,126 విలువైన అమ్మకాలు జరిగినట్లు ఐటీ శాఖ నుంచి ఆయనకు నోటీసులు వచ్చాయి. ఇది చూసి సుధీర్ కంగుతిన్నారు. ఈ విషయంపై సుధీర్ మాట్లాడుతూ ఈ ఏడాది జులై 10న నాకు ఐటీ శాఖ నుంచి నోటీసు వచ్చింది. నేను రూ. 141 కోట్లకు పైగా అమ్మకాలు జరిపినట్లు అందులో ఉండటం చూసి దిగ్భ్రాంతికి గురయ్యానని తెలిపారు. తనకు 2022లోనే తొలిసారి నోటీసు వచ్చిందని, అప్పుడే ఐటీ అధికారులను కలిసి ఆ కంపెనీలతో తనకు ఎలాంటి సంబంధం లేదని వివరించినట్లు ఆయన చెప్పారు. గుర్తుతెలియని వ్యక్తులు తన పాన్ కార్డును మోసపూరితంగా ఉపయోగించి ఈ కంపెనీలను సృష్టించారని ఆయన ఆరోపించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

## 8న అసోంలో పర్యటించనున్న ప్రధాని మోడీ

### ప్రత్యేక కానుకను సిద్ధం చేసిన స్థానిక నేత కార్మికురాలు



**గౌహతి, సెప్టెంబరు 1:** ప్రధాని నరేంద్ర మోడీ సెప్టెంబర్ 8న అస్సాంలో పర్యటించనున్న నేపథ్యంలో అక్కడి స్థానిక నేత కార్మికురాలు పూర్ణిమ బైశ్యా ప్రధాని మోడీ కోసం ప్రత్యేక కానుకను సిద్ధంచేసింది. స్థానిక మీడియా వరాలు తెలిపిన వివరాల ప్రకారం నల్బరి జిల్లాకు చెందిన నేత కార్మికురాలు పూర్ణిమ బైశ్యా ప్రధానమంత్రి మోడీ చిత్రపటాన్ని కలిగి ఉన్న ప్రత్యేకమైన చేతితో నేసిన గమూసాను తయారు చేసింది. వెదురురెల్లు, కాటన్ దారాలతో సంప్రదాయ అస్సామీ డిజైన్లతో దీనిని నేసి నట్లు ఆమె పేర్కొంది. ప్రధాని అస్సాం కు వచ్చినప్పుడు తను స్వయంగా తయారుచేసిన చేసిన గమూసాను బహుమతిగా ఇచ్చి ఆయనపై తనకున్న అభిమానాన్ని చాటుకోవాలనుకుంటున్నట్లు తెలిపింది. అస్సామీ వస్త్రకళపై మక్కువతో తనకు 12 ఏళ్ల వయసు నుంచే పూర్ణిమ బైశ్యా గమూసాను నేస్తోంది.

## సంక్షిప్తంగా..

### షార్ట్‌కట్‌లో వెళితే షార్ట్ అయిపోతాం:కేంద్ర మంత్రి గడ్కరీ



**నాగ్‌పూర్, సెప్టెంబరు 1:** కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మరోసారి రాజకీయాలపై తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలను మోసం చేసేవారినే గొప్ప నాయకులుగా పరిగణిస్తారని, తాను పనిచేసే రంగంలో మనస్ఫూర్తిగా నిజం మాట్లాడటం నిషిద్ధమని అన్నారు. నిర్మొహమాటంగా మాట్లాడతారనే పేరున్న గడ్కరీ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. నాగ్‌పూర్‌లో 'అఖిల భారత మహానుభావ పరిషత్తు' నిర్వహించిన ఒక కార్యక్రమంలో నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీవితంలో విజయం సాధించడానికి అడ్డదారులను ఎంచుకోవద్దని ప్రజలకు సూచించారు. ఏదైనా సాధించడానికి ఒక షార్ట్ కట్ ఉంటుంది. కానీ, మీరు షార్ట్ కట్ వాడితే, అది మిమ్మల్ని షార్ట్‌గా కట్ చేస్తుంది. అందుకే నిజాయితీ, విశ్వసనీయత వంటి విలువలను పాటించాలని ఆయన హితవు పలికారు. సమాజంలో నిజం, అంకితభావం వంటి విలువలు దీర్ఘకాలిక విజయాన్ని అందిస్తాయని గడ్కరీ పేర్కొన్నారు.

### ఇ-పెట్రోల్ వాడకంపై పిల్‌ను కొట్టివేసిన సుప్రీం




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** దేశవ్యాప్తంగా పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పుతో 2025-26 నాటికి దేశంలో ఈ20 పెట్రోల్ వాడకానికి ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. 2023 కంటే ముందు తయారైన పాత వాహనాల్లో ఇ20 పెట్రోల్ వాడటం వల్ల ఇంధన సామర్థ్యం (మైలేజీ) 6 శాతం వరకు తగ్గుతుందని నీతి ఆయోగ్ 2021 నివేదికలో పేర్కొన్న విషయాన్ని పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది షాదాన్ ఫరాసత్ కోర్టు దృష్టికి తెచ్చారు. తాము ఇ20 విధానాన్ని వ్యతిరేకించడం లేదని, అయితే పాత వాహనాల కోసం ఇ10 పెట్రోల్‌ను అందుబాటులో ఉంచాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి పిటిషనర్ వాదనలను వ్యతిరేకించారు.

### ప్రధాని మాటల స్ఫూర్తితో రోజుకు రూ.20 వేల సంపాదన


#### బీహార్ వాసి బల్వీర్ చంద్రవంశీ



**పాట్నా, సెప్టెంబరు 1:** పకోడీలు అమ్ముకుని కూడా ఉపాధి పొందవచ్చని కొన్నేళ్ల క్రితం ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఆ మాటలను స్ఫూర్తిగా తీసుకున్న బీహార్‌లోని గయ ప్రాంతానికి చెందిన బల్వీర్ చంద్రవంశీ మోడీ పేరు మీదే ఒక స్టాల్ పెట్టి రోజుకు రూ.20 వేలు సంపాదిస్తున్నారు. దరియాపూర్ గ్రామానికి చెందిన బల్వీర్ మోడీ మాటలపై విశ్వాసం ఉంచి 2017లో న 'మోడీజీ టీ అండ్ పకోడా షాప్' పేరుతో ఒక షాప్ తెరిచారు. గయ షెర్ఘాటీ రోడ్డు మార్గంలో దానిని ఏర్పాటు చేశారు. టీ, పకోడీలతో పాటు లిట్టి-చోకాను విక్రయించడం ప్రారంభించారు. తొలుత ఆయన రోజుకు రూ.100 మాత్రమే సంపాదించారు. ఇప్పుడు రోజుకు రూ.20 వేలు సంపాదించడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగారు. కేంద్రమంత్రి జీతన్‌రామ్ మాంఝీ షెర్ఘాటీ మార్గంలో ఎప్పుడు వెళ్లినా బల్వీర్ స్టాల్ వద్ద ఆగి, టీ - పకోడీలు రుచి చూస్తుంటారు.

### రష్యా దిగుమతులతో బ్రాహ్మణులకు లబ్ధి

#### పీటర్ నవర్రో సంచలన వ్యాఖ్యలు



**న్యూయార్క్, సెప్టెంబరు 1:** అమెరికా శ్వేతసౌధం వాణిజ్య సలహాదారుడు పీటర్ నవర్రో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఇండియా దిగుమతులపై 50 శాతం సుంకాన్ని విధిస్తున్న అంశంపై మాట్లాడుతూ బ్రహ్మణులు లాభపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ భారత ప్రజలను వాడుకుని బ్రహ్మణులు లాభపడుతున్నారని, దీన్ని ఆపాలని ఆయన అన్నారు. రష్యాకు లాండ్రీగా ఇండియా మారినట్లు ఆయన ఆరోపించారు. అమెరికాకు పోటీగా ఇండియా వాణిజ్య అసమానతలను సృష్టిస్తున్నట్లు ఆరోపించారు. ఆయన ఇంటర్వ్యూలో ప్రాఫిటీరింగ్ బ్రహ్మిన్స్ అనే పదాన్ని వాడడం చర్చనీయాంశమైంది.

02-09pg6exHMNWJQEP 10_02-09pg6exHMNWJQEP.qxd 9/1/2025 11:43 PM Page 1





ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న చంద్రబాబు

# సిఎంగా చంద్రబాబుకు 30 యేళ్లు

## మూడు దశాబ్దాల క్రితం తొలిసారి ఉమ్మడి ఎపికి సిఎంగా ప్రమాణం చేసిన వైనం - దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖుల అభినందనలు

**విజయ వాడ, సెప్టెంబరు 1, ప్రభాత వార్త ప్రతినిధి:** ఏ పీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికి ముప్పై ఏళ్ల పూర్తయ్యాయి. ఈ సందర్భంగా చంద్రబాబుకి దేశ వ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, దేశవ్యాప్తంగా ప్రజలు, నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 30 ఏళ్ల క్రితం సీఎంగా చంద్రబాబు నాయుడు తొలి సారి ప్రమాణ స్వీకారం చేస్తున్న ఫొటో ఇది అంటూ "ఎక్స్" వేదికగా పోస్టుచేసారు. దీన్ని కేవలం ఫొటోగానే చూడకూడదు.. ఇదొక చరిత్ర. తెలుగు ప్రజల తలరాతలను మార్చిన అద్భుత ఘట్టమని వ్యాఖ్యానించారు. తెలుగు జాతి ఖ్యాతి దశదిశలా ప్రపంచం మొత్తం వ్యాప్తి చెందడానికి కారణ భూతమైన మహత్తర సన్నివేశం. నాయకుడంటే అధికారాన్ని అనుభవించే వాడు కాదన్నారు. ముందుండి నడిపించే వాడని నిరూపించిన సందర్భం అన్నారు. ఈ 30 ఏళ్లల్లో చంద్రబాబు గారు ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. నాలుగు సార్లు సీఎం అయ్యారన్నారు. 3 సార్లు ప్రతిపక్ష నేతగా వ్యవహరించారన్నారు. 30 ఏళ్ల ప్రస్థానంలో ఆయన రాజకీయాల పైనే కాదు... తెలుగు రాష్ట్రాల ప్రజలపై చెరగని ముద్ర వేశారు. ఐటీ విప్లవం తెచ్చినా, విద్యుత్ సంస్కరణలు చేసినా ప్రజల కోసమేనన్నారు. డ్రిప్ ఇరిగేషన్ తెచ్చినా, హంద్రీ నీవా వంటి ప్రాజెక్టులు చేపట్టినా... ప్రజల కోసమేనన్నారు. టెక్నాలజీ గురించి మాట్లాడేది ప్రజల కోసమే... టెక్నాలజీని ప్రభుత్వ శాఖలతో అనుసంధానం చేసేది ప్రజల కోసమే. 30 ఏళ్ల క్రితం చంద్రబాబు గారు తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టి ఉమ్మడి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు కొత్త లుక్ తెచ్చారు. రాజధాని ప్రాంతాన్ని కేవలం నగరంగా చూడకుండా... రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గ్రోత్ ఇంజన్ లా మార్చారు. ఇప్పుడు అదే తరహాలో విభజిత రాష్ట్రానికి సారథ్యం వహిస్తున్నారు. పాలనా అంటే పెత్తనం కాదు... పోషణ అని చెప్పిన దార్శనికుడు చంద్రబాబు అన్నారు. కుటుంబ పోషణ కోసం ఇంటి పెద్ద ఎలా కష్టపడతాడో... రాష్ట్రం కోసం చంద్రబాబు గారు అదే విధంగా కష్టపడ్డారు... పడుతున్నారు. 30 ఏళ్లుగా ఆయన అడుగులో అడుగు వేస్తూ ఆయన మార్గాన్ని ఆచరిస్తున్నా. చంద్రబాబు గారు ప్రతి రోజూ కొత్తగా కన్పిస్తారు. కొత్త ఆలోచనలతో వస్తారు... కొత్త ఆవిష్కరణలతో నిర్ణయాలు తీసకుంటారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. 70 ఏళ్ల దాటినా... చంద్రబాబు గారు చేసే ఆలోచనలు నిత్య నూతనం... సదా ఆచరణీయమని మంత్రులు సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత,. సవిత, బీసీ జనార్దన్‌రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారధిలు వేర్వేరు సీఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆశయాలను తిరిగి జ్ఞప్తికి తెచ్చుకుని, రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేసిన యుగం చంద్రబాబుతో ప్రారంభమైందని ఏపీ మంత్రి నారా లోకేష్ అన్నారు. పాలనను సాంకేతికతతో పునర్నిర్మించడం నుండి నదుల అనుసంధానం, పెట్టుబడులు, హైటెక్ సిటీ, జీనోమ్ వ్యాలీ,

అమరావతి వరకు ఆయన నాయకత్వం ఒక అపూర్వ ప్రయాణమని లోకేష్ అన్నారు. ఈ శుభదినాన హృదయపూర్వక శుభాకాంక్షలు సార్,

ఇంట్లో నాన్నఖి పనిలో బాస్‌అని పిలిచే అదృష్టం నాకు కలిగింది. అంటూ లోకేష్ తన ఎక్స్ ఖాతాలో తండ్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. 1995 సెప్టెంబర్ 1న చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మొదటిసారి బాధ్యతలు స్వీకరించారు. 30 ఏళ్లుగా సంపద సృష్టి, సంస్కరణలు, దార్శనికత, అభివృద్ధి, ఆత్మవిశ్వాసం అనే పదాలకు నిర్వచనంగా నిలిచారు.



# రాష్ట్రానికి 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాక

## - వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుతం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు 6.22 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, ప్రారంభ నిల్వతో కలిపి 6.57 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వివిధ ఏజెన్సీల నుంచి రైతులకు అందుబాటులో ఉంచగా, 5.48 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇప్పటి వరకూ విక్రయించినట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంపెనీ గోదాముల్లో 4,880 మెట్రిక్ టన్నులు, హోల్ సేల్ వ్యాపారుల వద్ద 2,774 మెట్రిక్ టన్నులు, మార్క్‌ఫెడ్ గోదాముల్లో 25,523 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు రిటైలర్స్ వద్ద 27,595 మెట్రిక్ టన్నులు, పిఎసిఎస్‌ల వద్ద 7,815 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాల్లో 18,082 మెట్రిక్ టన్నులు, రవాణాలో 22,083 మెట్రిక్ టన్నులు చొప్పున మొత్తంగా 1,08,652 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత సీజన్‌లో 84,526 మెట్రిక్ టన్నుల యూరియా అధనంగా రాష్ట్రానికి కేటాయించినట్లు తెలిపారు. ఆగస్టుకు 1.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాకు గాను 83 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్రానికి సరఫరా చేశారని, ఇంకా 82 వేల మెట్రిక్ టన్నులు సరఫరా చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం కరైకల్ ఓడరేవు నుంచి 8,100 మెట్రిక్ టన్నులు కేటాయించగా, కృష్ణా, ఏలూరు, ఎన్‌టిఆర్, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ఆగస్టు 30 నుంచి సెప్టెంబరు 7 వరకూ సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

# తిరుమల సమాచారం

## అంచనాలకు తగ్గని వెంకన్న హుండీ ఆదాయం!

### - ఆగస్టునెల కానుకల రాబడి రూ.123.43కోట్లు



**తిరుమల,సెప్టెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని సంతృప్తికరంగా దర్శించుకుంటున్న భక్తుల సంఖ్యకుట్టింపుగా, స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది. జులైనెలలో హుండీ కానుకలు 129 కోట్లు రూపాయలు, ఈ ఆగస్టునెలలో 123.43కోట్లు రూపాయలు ఆదాయం లభించింది,. నెలనెలకో ప్రత్యేకత సంతరించుకుంటోంది. ఆగస్టునెలలో 31రోజుల హుండీ ఆదాయమే 123కోట్లరూపాయలు చేరుకోవడం రికార్డు. ఆగస్టు నెలకు సంబంధించి హుండీ ఆదాయం గణాంకాలు పరిశీలిస్తే 19వతేదీ హుండీ ఆదాయం 5.30కోట్లు రూపాయలు, 18న హుండీ ద్వారా 4.88కోట్లు రూపాయలు, 17న 4.46కోట్లు ,2న 4.28కోట్లు, 3న 4.25కోట్లు, 4న 4.21కోట్లు ,22, 4.75కోట్లు ఇలా వరుసగా మిగిలిన రోజుల్లో 3.50కోట్ల రూపాయలు ఆదాయం దాటింది. నెలవారీగా ఏడుకొండలకు చేరుకుంటున్న భక్తుల సంఖ్య సరాసరి 23లక్షలమంది వరకు ఉంటుండగా, ఆ భక్తులు సమర్పించుకుంటున్న మొక్కుల ద్వారా వడ్డీకాసులవాడి ఖజానాకు కాసుల వరద వెల్లువెత్తుతోంది.

## అందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నాం: ప్రముఖులు



**తిరుమల,సెప్టెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే అందరికీ మంచి జరుగుతుందని ,ప్రజలు సుఖసంతోషాలతోఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల ప్రారంభసమయంలో సినీనటులు అమితాష్‌ప్రదాన్, ప్రియాంకజైన్, బుల్లితెర నటుడు శివకుమార్‌లకు ఆలయ అధికారులు స్వామివారం దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## చిలుకవాహనంపై గణనాధుని చిద్విలాసం



ఉత్సవమూర్తులను మోసుకొస్తున్న ఆర్యవైశ్య ఉభయదారులు

**కాణిపాకం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం ఉభయదేవేరులతో కలసి స్వామివారు చిలుకవాహనంపై కాణిపాకం పురవీదుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదారులైన కాణిపాకం ఆర్యవైశ్యులచే స్వామివారికి చిలుకవాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉభయదారులు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా...ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్ ఆధ్వర్యంలో అర్చకులు తొలుత స్వామివారి మూలవిరాట్‌కు శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకాలు, పూజలు నిర్వహించి ధూపదీపనైవేద్యాలను సమర్పించారు. అనంతరం సిద్ధిబుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ అలంకరించి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం శోభాయమానంగా అలంకరించిన చిలుకవాహనంపై స్వామి అమ్మవార్లను వుంచి గ్రామ పురవీధుల గుండా మంగళవాయిద్యాలు నడుమ ఘనంగా ఊరేగించారు. అనంతరం స్వామివారికి ఊంజల్‌సేవ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఏఈఓ రవీంద్రబాబు, ఆలయ సూపరెండెంట్‌లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు లతో పాటు ఉత్సవ ఉభయదారులు పాల్గొన్నారు.

# సీమలో రైల్వే భద్రతా కమిషనర్ తనిఖీలు



**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 1,ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గం ప్రాజెక్టులను రైల్వే భద్రతా కమీషనర్ మాధవి తనిఖీలు నిర్వహించారు. గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గం ప్రాజెక్టులో భాగంగా గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని పాణ్యం-నంద్యాల మధ్య కొత్తగా నిర్మించిన 14.53కి.మీల నూతన అప్ లైన్ రైలు మార్గాన్ని అందుబాటులో తెచ్చేముందు కేంద్ర పౌరవిమానయాన శాఖకు చెందిన రైల్వే భద్రతా కమిషనర్ మాధవి, డిప్యూటీ సిఆర్ఎస్ జి శ్రీనివాసరావు, నిర్మాణాల విభాగం సిఏఓ రణధీర్ రెడ్డి, జోన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు సాయి ప్రసాద్, సిహెచ్ఎస్‌రెడ్డి, విఎన్ఎం రావు, డిఆర్ఎంలు చంద్రశేఖర్ గుప్తా, సుదేశేషణ సేన్, డివిజనల్ అధికారులు అనిల్ కుమార్, సూర్యప్రకాష్, శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, సుదర్శన్ రెడ్డి, చంద్రశేఖర్, విఎస్‌రావు, పి శ్రీనివాసరావు, కె శ్రీనివాస్‌లు ఈ తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మోటర్ ట్రాలీ, పాణ్యం, నంద్యాల స్టేషన్‌లలో మేనేజర్ రూం, రూట్ రిలే రూం, ఎల్‌సి గేట్లు నెంబర్ 176,180,181లను, వంతెనలు 210,215,221,223, రైలు మార్గం ఎత్తులు, మలుపులు, ప్లాంట్లను తనిఖీలు చేయడంతో పాటు గంటకు 130కి.మీల వేగంతో వేగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

# పలు రైళ్లకు అత్యాధునిక బోగీలు

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రైలు ప్రయాణికులకు రైల్వే శాఖ తీపి కబురు తెలిపింది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలనే ఉద్దేశంతో జర్మన్ టెక్నాలజీతో కూడిన అత్యాధునిక బోగీలను రైల్వే శాఖ ప్రవేశ పెట్టింది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని రైల్వే శాఖ కొత్తగా లింక్డ్ హాఫ్‌మన్ బుష్ (ఎల్‌బీహెచ్) బోగీలను నడుపుతోంది. చెన్నై, రాయ్‌బరేలి, కపుర్తనాలో ఉన్న రైల్ కోచ్ పరిశ్రమల్లో ఈ బోగీలను తయారు చేస్తున్నారు. ఈ బోగీలతో భద్రతతో పాటు సాఫీగా ప్రయాణం సాగించవచ్చు.

# ప్రజారంజక పాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## రాష్ట్రవ్యాప్తంగా 63.61 లక్షల మందికి పింఛన్ల అందజేత : మంత్రి నారాయణ



**నెల్లూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త -వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ పండుగ వాతావరణంలో జరుగుతుందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు నాలుగో డివిజన్‌లోని దీన దయాల్ నగర్‌లో సోమవారం ఉదయాన్నే పలువురు పింఛన్ లబ్ధిదారులకు మంత్రి నారాయణ సామాజిక పింఛన్లను అందజేశారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి పెన్షన్ దారులు, టీడీపీ శ్రేణులు, స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ మంత్రి ముందుకు సాగారు. పెన్షన్ దారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్న తనతో నేరుగా సంప్రదించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో 63,61,380 మందికి నేడు సుమారు రూ.2746.42 కోట్ల పై చిలుకు పెన్షన్ నగదును అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తొలి రోజునే 99శాతం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఈ పరిస్థితి లేదని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్ ఉన్న నాయకుడు అని మంత్రి కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలన దిశగా అడుగులు వేస్తుందని హామీలను పూర్తి చేయడం జరుగుతుందని, సూపర్ సిక్స్ పథకాలు పూర్తి చేశామని మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే సామాజిక పింఛన్లను 4వేలకు పెంచి మూడు నెలల ఎరియర్స్‌తో కలిపి ఒకే సారి 7వేలు రూపాయలు నగదు చెల్లించడం జరిగిందన్నారు. అంతే కాకుండా మహిళల అభ్యున్నతికి సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు, ఉచిత బస్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతు సోదరులకు 20వేలు రూపాయలు వంతున జమ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా తల్లికి వందనం కార్యక్రమం కింద ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే అంత మందికి సుమారు 67 లక్షల మంది లబ్ధిదారులకు 15 వేలు రూపాయలు వంతున చెల్లించడం జరిగిందన్నారు.

# మంత్రి నారా లోకేష్‌ను కలిసిన నటుడు శివాజీ



**విజయవాడ,సెప్టెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** టాలీవుడ్ నటుడు శివాజీ సోమవారం నాడు ఏపీ మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. హైదరాబాద్‌లోని లోకేశ్ నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ భేటీ అనంతరం లోకేశ్ నాయకత్వ పటిమ, దార్శనికతపై శివాజీ ప్రశంసలు కురిపించారు. ఆయన నాయకత్వం తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. ఈ భేటీకి సంబంధించిన వివరాలను శివాజీ సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. "నారా లోకేశ్ గారిని ఆయన నివాసంలో కలవడం చాలా సంతోషంగా ఉంది. ఆయన దార్శనికత, నాయకత్వ లక్షణాలు నిజంగా స్ఫూర్తిదాయకం. మా మధ్య జరిగిన అర్థవంతమైన చర్చను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్‌ను ప్రజా గొంతుకఅని అభివర్ణిస్తూ శివాజీ కితాబిచ్చారు. ఈ సందర్భంగా తాను ఒక ప్రత్యేకమైన పుస్తకాన్ని లోకేశ్‌కు బహూకరించినట్లు శివాజీ తన పోస్టులో వెల్లడించారు. గత కొంతకాలంగా రాజకీయ అంశాలపై తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేస్తున్న శివాజీ, ఇప్పుడు నేరుగా లోకేశ్‌ను కలవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. వారిద్దరి భేటీకి గల కారణాలపై చర్చ జరుగుతోంది.

# పటిష్టంగా దసరా ఏర్పాట్లు : కలెక్టర్ లక్ష్మీశా

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** ఇంద్రకీలాద్రిపై వేంచేసిన శ్రీ దుర్గమ్మ వారి ఆలయంలో ఈ ఏడాది దసరా ఉత్సవాల ఏర్పాట్లు పటిష్టంగా చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశా అన్నారు. సోమవారం ఆయన మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర, పోలీస్ కమీషనర్ ఎస్‌వీ రాజశేఖర్‌బాబు, ఇఓ వికె శీనా నాయక్, పోలీస్ అదికారులతో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ పలు సూచనలు చేశారు. మూలానక్షత్రం రోజు విఎంసీ సమీపంలోని ఫ్లవర్ మార్కెట్లోని స్థలాన్ని రెండో హోల్డింగ్ ఏరియాగా నిర్ణయించారు. ఇక్కడ భక్తులు విశ్రాంతి తీసుకోడానికి, క్యూలైన్లోకి ప్రవేశించడానికి ఉపయోగిస్తామన్నారు. క్యూలైన్లనుపరిశీలించి వినాయకుడిగుడి, సీతమ్మవారి పాదాలు, ఆర్ఇ చైనావాల్, టోల్‌గేట్, ఘాట్‌రోడ్డు మీదుగా అమ్మవారి ఆలయం వరకు విస్తరిస్తామన్నారు. పార్కింగ్ కోసం స్థలాలను సిపి తో కలిసి సమీక్షించారు. భక్తులకు మంచినీరు, పాలు, అన్నప్రసాదం క్యూలైన్ల లో అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మరుగుదొడ్లు, వైద్య సహాయ కేంద్రాలు, సమాచార కేంద్రాలు అందుబాటులో వుంచాలని కలెక్టర్ ఆదేశించారు.

# బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ - అక్రమ కేసులకు భయపడేదిలేదు మాజీ ఎమ్మెల్యే వెంకట్ గౌడ

**పలమనేరు టౌన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అక్రమ కేసులతో భయపెట్టాలని చూస్తోందని చిత్తూరు జిల్లా పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆరోపించారు. సోమవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయం వద్ద బాబుష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి నాయకులను, కార్యకర్తలను భయ భ్రాంతులను చేయాలని కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని అక్రమ కేసులు, అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. కూటమి ప్రభుత్వం దోపిడీ విధానం, దుర్మార్గాలు, కక్ష సాధింపు చర్యలకు ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని తెలిపారు. చంద్రబాబు మోసాలను ఇంటింటికీ వెళ్ళి ప్రజలకు తెలియజేయడానికే బాబు ష్యూరిటీ, మోసం గ్యాంటీ అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం కుట్ర పూరితంగా అమలు చేస్తున్న రెడ్‌బుక్ రాజ్యాంగం ఎంత కాలం ఉండదని జగన్ ముఖ్యమంత్రి అయన వెంటనే మంచి బుక్ రాజ్యాగం అమలు చేస్తామని వివరించారు.

# నగరంలో రెండు హత్యలు

## వన్ టౌన్ లో పాత కక్షలతో హత్య

## సాయి వైభవ్ నగర్ లో వృద్ధురాలు దారుణ హత్య

**కర్నూలు సెప్టెంబర్ 01, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలో రెండు దారుణ హత్యలు జరిగాయి. ఒకేరోజు రెండు చోట్ల దారుణమైన హత్యలు జరగడంతో నగర ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఒకచోట 70 ఏళ్ల వృద్ధురాలిని దుర్మార్గంగా హత్య చేశారు. మరోచోట వివాదాల కారణంగా నడిరోడ్డులో వ్యక్తిని నరికి చంపారు. ఈ రెండు హత్యలతో కర్నూలు నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలాలకు చేరుకున్నారు. జిల్లా కేంద్రంలో ఒకేసారి రెండు చోట్ల హత్యలు కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. శాంతిభద్రతల విషయం ప్రశ్నార్థకంగా కనపడుతుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. వృద్ధురాలు దారుణ హత్య .... కర్నూలు నగరంలోని సాయి వైభవ్ నగర్‌లో సోమవారం మధ్యాహ్నం దారుణ ఘటన చోటుచేసుకుంది. పట్టపగలే కాటసాని శివలీల (70) ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మధ్యాహ్నం 12 నుంచి 1 గంటల మధ్య వృద్ధురాలిపై దుండగులు దాడి చేశారు. తలపై బలంగా కొట్టి, ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు, చేతిలో ఉన్న బంగారు గాజులు దోచుకెళ్లారు. ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. వారం రోజుల క్రితం ఇంట్లో పని చేసే పనిమనిషి పని మానేయడంతో, ఈ కోణంపై కూడా కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై కర్నూల్ మూడవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కూతురు ఉమామహేశ్వరి తెలిపిన వివరాల ప్రకారం "రోజల్లాగే కాలేజీకి వెళ్ళాను. మధ్యాహ్నం 12 గంటల సమయంలో పనిమనిషి ఫోన్ చేసి కొత్త పనిమనిషి వచ్చిందా అని అడిగింది. తర్వాత గంటన్నరకి నా భర్త ఫోన్ చేసి అమ్మగారు హత్యకు గురయ్యారని చెప్పాడు" అని తెలిపారు. పోలీసుల సహాయంతో బాధితురాలిని కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. దొంగతనమే కారణమా లేక వేరే కోణం ఉందా అన్న దానిపై పోలీసులు అన్ని విధాలుగా దర్యాప్తు చేస్తున్నారు. పట్టపగలే హత్య చేయడం పట్ల ఒకసారి ఉలిక్కిపడ్డారు. కుటుంబ సభ్యుల శోకసంద్రంలో మునిగారు. శివలీలకు ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు. కూతురు ఒక ప్రైవేట్ విద్యాసంస్థలో పనిచేస్తున్నరు.

# ఉల్లి పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోతే ఆత్మహత్యలే శరణ్యం!

## రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పి.రామచంద్రయ్య

**ఎమ్మిగనూరు ,సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :** కర్నూలుజిల్లాలో ఉల్లి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర క్వింటానికి రూ. 3000 రూపాయలు కల్పించి, ఉల్లి రైతులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో మండల కార్యాలయం నుండి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీగా చేపట్టి అనంతరం సర్కిల్ నందు ఉల్లి రైతులు ఉరితాలను గొంతులోకి వేసుకుని నిరసన కార్యక్రమం చేపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి. రామచంద్రయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కర్నూల్ జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో ముందస్తు వర్షాలతో 16,557 హెక్టార్లలో ఉల్లి పంటను సాగు చేయడం జరిగిందని, పంట చేతికొచ్చేసరికి కనీసం మద్దతు ధర లేకపోవడం దుర్మార్గమని ఆయన తెలిపారు. ఉల్లి పంటను కర్నూల్ మార్కెట్ కు తీసుకురాగా కొనుగోలు చేసేందుకు వచ్చిన వ్యాపారులు ఉల్లిని చూసి క్వింటాలకు రూ. 200 కూడా కొనక పోవడంతో రైతులు మార్కెట్లోనే పంటను వదిలి వెళ్లి పోవాల్సిన దుస్థితి నెలకుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొంతమంది రైతులు గిట్టుబాటు ధర లేక ఉల్లి పంటను పొలంలోనే పశువులకు మేతగా వదిలేయడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వ మాత్రం ఉల్లి రైతులను ఆదుకుంటామని నమ్మబలికి క్వింటానికి రూ. 1200 మద్దతు ప్రకటించడం చాలా విడ్డూరంగా ఉందని, ఉల్లి పంట ఎకరాకు లక్ష నుండి లక్ష రూ. 30 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతు మద్దతు ధర రూ. 1200 ఏమి సరిపోతుందని, తక్షణమే ప్రభుత్వం క్వింటానికి రూ. 3000 మద్దతు ధరను ప్రకటించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో స్వామినాథన్ సిఫారసులు అమలు చేసి, మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.రంగన్నలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రధానంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల పాలై ఆత్మహత్య చేసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. కాబట్టి కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలు రద్దుచేసి, మరలా రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని వారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర వ్యాప్తంగా యజ్ఞంలా పీ4 అమలు

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు లక్ష్మీశ



పరిధిలోని లబ్దిదారునికి ఆటో రిక్షాను అందిస్తున్న కలెక్టరు లక్ష్మీశ

**విజయవాడ,"సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్య మంత్రి సంకల్పమైన స్వర్ణాంధ్ర సాకారానికి పేదరికం లేని సమాజం కీలకమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. పేదలు అన్ని విధాలా ఎదిగేందుకు ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమం రాష్ట్రంలో యజ్ఞంలా అమలవుతోందన్నారు.. జిల్లాలోనూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నట్లురు. సోమవారం నందిగామ ఆర్‌డీవో కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. కేసీపీ లిమిటెడ్ ప్రతినిధులతో కలిసి ముప్పాళ్లకు చెందిన పీ4 బంగారు కుటుంబ లబ్ధిదారు కోట వెంకటరత్నం కుటుంబానికి ఆటో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా పీ4 కార్యక్రమం అమలవుతోందని.. ఎన్‌టీఆర్ జిల్లాలో దాదాపు లక్ష బంగారు కుటుంబాలు ఉన్నాయని.. ఇప్పటికే 6,400 మంది మార్గదర్శులు ముందుకొచ్చారన్నారు. కుటుంబాల ఆర్థికాభివృద్ధికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలతో చేయూతనందిస్తున్నారన్నారు. అవసరమైన వారికి వైద్య సేవలు, విద్యా సేవలు, నైపుణ్య అభివృద్ధి, స్వయం ఉపాధి మార్గాలు, ఉద్యోగ అవకాశాలు.. ఇలా వివిధ మార్గాల్లో చేయందిస్తున్నారన్నారు. ముప్పాళ్లకు చెందిన బంగారు కుటుంబ సభ్యుడు రోజంతా కష్టపడి సంపాదించినదంతా ఆటో అద్దెకే సరిపోతుందని.. అందుకే మార్గదర్శి ద్వారా ఆటోను సమకూర్చడం జరిగిందన్నారు. 60 శాతం మొత్తాన్ని కేసీపీ అందించిందని, మిగిలిన 40 శాతం మొత్తం బ్యాంకు రుణంగా అందజేయడం జరిగిందన్నారు. దీంతో రోజుకు రూ. 700 రూ. 800 వరకు ఆదాయం వస్తుందని, దీంతో ఆ బంగారు కుటుంబానికి ఆర్థిక సాధికారత సొంతమవుతుందన్నారు. ఇప్పటికే వెంకటరత్నం గుండె శస్త్రచికిత్సకు కూడా సాయమందించడం జరిగిందన్నారు. ఎందరో పారిశ్రామికవేత్తలు, ఎన్నారైలు, స్వచ్ఛంద సంస్థలు తాము కూడా మార్గదర్శులుగా బంగారు కుటుంబాలకు చేయూతనిస్తామని ముందుకొస్తుండటం ఆనందం కలిగిస్తోందన్నారు.

## గణేశ్ నిమజ్జన కార్యక్రమాల్లో ప్రమాదాలపై సిఎం చంద్రబాబు విచారం

**విజయవాడ, సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలుచోట్ల గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాల్లో జరిగిన ప్రమాదాలపై సిఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. ఆయా ఘటనల్లో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. వెస్ట్ గోదావరి జిల్లా తూర్పుతాళ్ళ గ్రామంలో గణేష్ నిమజ్జనంలో అపశ్రుతి జరిగింది. గణేష్ విగ్రహ ఊరేగింపులో ట్రాక్టర్ దూసుకుపోయిన ఘటనలో నలుగురు మృతి ప్రాణాలు కోల్పోగా పలువురు గాయాల పాలయ్యారు. ఎంతో సంతోషంగా వేడుక జరుపుకుంటున్న వారు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడంపై సిఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

2-9P g7exHMNWJQE 11_2-9P g7exHMNWJQE.qxd 9/2/2025 12:50 AM Page 1



# చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** నారా చంద్రబాబు నాయుడు తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికి 30 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిఆపరు. ' ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ 1995 సెప్టెంబరు 1న తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా భాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు నాయుడు అప్పటి నుండి ఇప్పటి వరకు మొత్తం నాలుగు సార్లు సిఎంగా పనిచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. మొదటి,రెండో సార్లలో 8 సంవత్సరాల 8 నెలల 13 రోజులు సిఎంగా కొనసాగి,హైటెక్ సిటీ,సైబరాబాద్,శంషాబాద్ విమానాశ్రయం,ఔటర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల ద్వారా హైదరాబాద్ రూపురేఖలను పూర్తిగా మార్చిన ఘనత చంద్రబాబునాయుడుదని గుర్తు చేశారు. నేటి ఆధునిక తెలంగాణాకు సాంకేతిక,మౌలిక వసతులక బలమైన పునాది చంద్రబాబు వేశారన్నారు. 2014లో రాష్ట్ర విభజన అనంతరం సిఎం పదవి చేపట్టిన చంద్రబాబు అమరావతి రాజధాని రూపకల్పన,పోలవరం ప్రాజెక్టుకు నిర్మాణం,విశాఖపట్నంన ఆర్థిక,ఐటీ రాజధానిగా అభివృద్ధి,రాయలసీమలో పారిశ్రామిక పెట్టుబడులు ఆకర్షించడం వంటి పలు ప్రధాన కార్యక్రమాలను చేపట్టారని వివరించారు. దేశ రాజకీయాల్లో కింగ్‌మేకర్‌గా కీలకపాత్ర పోషించి,జాతీయ స్థాయిలోనూ తెలుగు ప్రజల గౌరవాన్ని పెంచిన అరుదైన నాయకుడు చంద్రబాబు అని మంత్రి ఆనం పేర్కొన్నారు. టిడిపి పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు ఆరి ఆత్మ గౌరవం అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగు వారి ఆత్మవిశ్వాసం అని బలంగా చెప్పొచ్చు,కష్టకాలాల్లోనూ పారీటని బలపర్చి,ఎప్పటికప్పుడు క్యాడర్‌కి ధైర్యం నింపుతూ ప్రజలతో అనుబంధాన్ని కొనసాగిస్తూ వచ్చిన చరిత్ర చంద్రబాబునాయుడుదేనన్నారు.నేటి రోజుల్లో కూడ సంక్షేమం,అభివృద్ధి అనే రెండు చక్రాలతోఒ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తూ,ప్రజల అంచనాలకు నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నానని చెప్పారు. 30 ఏళ్ళ రాజకీయ ప్రయాణంలో 15 సంవత్సఆలకు పైగా సిఎంగా పనిచేయడం ఒక విశిష్టమైన రికార్డు.ఇంత దీర్ఘకాలం రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం చంద్రబాబు నాయకత్వానికి,సామర్థ్యానికి నిదర్శనమని తెలిపారు. హైదరాబాద్‌లో నాడు హైటెక్ సిటీని రూపకల్పన చేసిన చంద్రబాబునాయుడు నేడు అమరావతిలో క్వాంటం వాలీకి రూపురేఖలువేస్తూ కొత్తతరం అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. నాడు సాఫ్ట్‌వేర్ రంగానికి శ్రీకారంచుట్టిన చంద్రబాబు నాయుడు నేడు పెరుగుతున్న సాంకేతికను ఎఐ ద్వారా అందిపుచ్చుకోవడం బాబు ప్రత్యేకతని అలాంటి విజనరీ నాయకుడిని నా హృదయపూర్వక అభినందనలు అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. 30 ఏళ్ళ క్రితం సిఎంగా చంద్రబాబునాయుడు తొలిసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న ఫొటో ఇది. దీన్ని కేవలం ఫొటోగానే చూడకూడదు.ఇదొక చరిత్ర.తెలుగు ప్రజల తలరాతలను మార్చిన అద్భుత ఘట్టం.తెలుగు జాతి ఖ్యాతి దశదిశలా ప్రపంచం మొత్తం వ్యాప్తం చెందడానికి కారణభూతమైన మహత్తర సన్నివేశం.నాయుడంటే అధికారాన్ని అనుభవిచేవాడు కాదు.ముందుండి నడిపించే వాడని నిరూపించిన సందర్భం.ఈ 30 ఏళ్ళల్లో చంద్రబాబు ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. నాలుగు సార్లు సిఎం అయ్యారు. 3 సార్లు ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. 30 ఏళ్ళ ప్రస్థానంలో ఆయన రాజకీయాల వైపే కాదు.తెలుగు రాష్ట్రాల ప్రజలపై చెరగని ముద్ర వేశారు. ఐటి విప్లవం తెచ్చినా,విద్యుత్ సంస్కరణలు చేసినా ప్రజల కోసమే. టెక్నాలజీ గురించి మాట్లాడేది ప్రజల కోసమే...టెక్నాలజీని ప్రభుత్వ శాఖలతో అనుసంధానం చేసింది ప్రజల కోసమేనన్నారు.30 ఏళ్ళ క్రితం చంద్రబాబు తొలాసారిగా ఎపీ సిఎంగా భాధ్యతలు చేపట్టి ఉమ్మడి రాష్ట్ర రాధాని హైదరాబాద్‌కు కొత్త లుక్ తెచ్చారు. రాజధాని ప్రాంతాన్ని కేవలం నగరంగా చూడకుండా..రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గ్రోత్ ఇంజెన్‌లా మార్చారు.

## ఆలమూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై ఎసిబి దాడులు

**ఆలమూరు(కోనసీమ బ్యూరో ),సెప్టెంబర్ 01,(ప్రభాతవార్త):** ఆలమూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం పై సోమవారం రాత్రి ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. సబ్ రిజిస్టర్ కోన విమల సరోజని కుమారి, డ్రైవర్ దాసరి దుర్గాప్రసాద్ ద్వారా ఓ రైతు నుంచి రూ. 28వేలు డబ్బులు తీసుకుంటూ రాజమండ్రి ఏసీబీ డి.ఎస్.పి కిషోర్ కుమార్ దాడి చేసి పట్టుకున్నారు. ఆలమూరు మండలం, బడుగువానిలంక గ్రామానికి చెందిన గట్టి సుబ్రహ్మణ్యంకు చెందిన ఎకరా 36 సెంట్లు భూమిని తన కుమారుడుకి రిజిస్ట్రేషన్ చేయడానికి రూ. 50 వేలు లంచం అడిగారని చివరకు రూ.28 వేలకు ఒప్పుకున్నారని రైతు పిర్యాదు చేయడంతో ఏసీబి అధికారులు వల పన్ని పట్టుకున్నారు. అంతేగాక మరో రూ.35 వేలు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అనధికారికంగా ఉండటాన్ని దాడుల్లో పట్టుకున్నారు. ఆ నగదును సీజ్ చేయడంతో పాటు సబ్ రిజిస్టర్, కార్ డ్రైవర్‌ను అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ అధికారులు వాసు, కృష్ణ, భాస్కర్, సతీష్ పాల్గొన్నారు.

## ఎన్నో సంక్షోభాలను పరిష్కరించిన నేత చంద్రబాబు : మంత్రి గొట్టిపాటి

**విజయవాడ,సెప్టెంబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:**ముఖ్యమంత్రిగా చంద్రబాబు తొలిసారి భాధ్యతలు చేపట్టి నేటితో 30 ఏళ్ళు పూర్తి చేసుకోవడం శుభపరిణామమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చంద్రబాబు పాలన రెండు తెలుగు రాష్ట్రాలకు స్వర్ణయుగమని పేర్కొన్నారు. 15 ఏళ్ళ కాలంలో అనేక సంక్షోభాలను పరిష్కరించిన నేత అని ప్రశంసించారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టి తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. 'నాడు చంద్రబాబు రూపొందించిన విజన్-2020 కలను సాకారం చేసి చూపించారు. దేశంలో నదుల అనుసంధానానికి ఆయన ఆద్యుడు. విద్యుత్,ఆర్థిక సంస్కరణలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బాటలు వేశారు. ప్రతి కుటుంబం నుంచి ఒక ఐటీ ఉద్యోగి ఉండేలా నాడు యువత భవిష్యత్తుకు బాటలు వేశారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలనే లక్ష్యంతో నేడు కృషి చేస్తున్నారు. నవ్యాంధ్ర నిర్మాణానికి విజన్ 2047 లక్ష్యాన్ని నిర్థేశించుకొని ముందుకెళ్తున్నారు. సంక్షేమం,అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తూ పేదరిక నిర్మూలనకు శ్రీకారం చుట్టారు. అమరావతి,పోలవరం నిర్మాణం...విశాఖను,ఆర్థిక,ఐటీ రాజధాని,రాయలసీమను పారిశ్రామిక కేంద్రంగా మార్చేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారు'అని గొట్టిపాటి పేర్కొన్నారు.

## పిసిసిఎఫ్‌గా చలపతిరావు బాధ్యతల స్వీకరణ

**విజయవాడ,సెప్టెంబరు1.ప్రభాతవారప్రతినిధి:**రాష్ట అటవీ దళాల నూతన అధిపతి(పీసీసీఎఫ్)గా 1994 బ్యాచ్‌కు చెందిన ఐఎఫ్ఎస్ అధికారి పివీ చలపతిరావు నియమితులయ్యారు. ప్రస్తుత పీసీసీఎఫ్ ఏకే నాయక్ పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో చలపతిరావును నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. అదే రోజు మంగళగిరి లోని అటవీశాఖ ప్రధాన కార్యాలయంలో చలపతిరావు భాధ్యతలు స్వీకరించారు. 2028 జూన్ నెలాఖరు వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారు.

**రెండురోజుల పాటు చిక్ జాజుర్ పాసింజర్ రద్దు**

గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 1,ప్రభాతవార్త నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని బళ్లారి-రాయదుర్గం స్టేషన్ల మధ్య జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనుల కారణంగా గుంతకల్లు-చిక్ జాజూర్-గుంతకల్లు మధ్య తిరిగే పాసింజర్ రైలు సర్వీసులను రెండురోజుల పాటు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బళ్లారి-రాయదుర్గం సెక్షన్‌లో బండనహాళ్ళు,సోమలాపురం, రాయ దుర్గం స్టేషన్ల మధ్య కొత్తగా క్రాసింగ్ రైల్వే స్టేషన్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నందున గుంతకల్లు-చిక్ జాజుర్- గుంతకల్లు.

# విషాదంగా మారిన వినాయక నిమజ్జనం

## గణనాథుని ట్రాక్టర్‌ను ఢీకొన్న డిసిఎం వాహనం

### ఇద్దరు మృతి.. మరో ఏడుగురికి గాయాలు

**ఇటిక్యాల, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ప్రతిష్టించిన గణనాథుని నిమజ్జనం చేసేందుకు వెళుతుండగా మార్గమధ్యంలో గణనాథుని ట్రాక్టర్ ను డీసీఎం వాహనం బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. అలాగే మరో ఏడుగురు కు గాయాలు తగలడంతో వినాయక నిమజ్జనం విషాదాంతంగా మారడంతో ఇటిక్యాల మండల కేంద్రంలో విషాద ఛాయలు అలుముకు న్నాయి. వివరాలు ఇలా ఉండగా ఇటిక్యాల ఎస్సై కే రవి కథనం మేరకు మండల కేంద్రంలోని చెన్నకేశవస్వామి ఆలయం వద్ద గణనాథుని ప్రతిష్టించగా 5 రోజులపాటు భక్తుల నుండి పూజలు అందుకున్న గణనాథుని 12 కిలోమీటర్ల దూరం ఉన్న బీచుపల్లి కృష్ణా నదిలో నిమజ్జనం చేసేందుకు ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో గ్రామం నుండి బయలుదేరగా అర్ధరాత్రి సమయంలో 44వ నెంబర్ జాతీయ రహదారి కొట్టం ఇంజనీరింగ్ కాలేజీ సమీపము స్మశాన వాటిక వద్ద వెనుక నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఏపీ 39 వి.ఈ. 2898 గల డీసీఎం వాహనం గణనాథుని తీసుకెళ్తున్నా ట్రాక్టర్ ను డీసీఎం డ్రైవర్ అతివేగం అజాగ్రత్త వల్ల బలంగా ట్రాక్టర్ ను ఢీకొనడంతో అందులో ఉన్న జమ్మన్న (50) సంవత్సరాలు అక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలైన నరసింహుడు ను ( 48) అంబులెన్స్ లో చికిత్స కోసం తరలించగా మృతి చెందాడు.

అదే ట్రాక్టర్ లో ఉన్న మరో 7గురు వ్యక్తులు జ్ఞానేశ్వర్ టీ. నరేందర్. సి.మహేందర్. కె రమేష్.బి రాముడు. కే యశ్వంత్. సి మధు లకు గాయాలు కాగా అంబులెన్స్ లో వీరిని చికిత్స కోసం గద్వాల కర్నూలు ఆసుపత్రులకు తరలించినట్లు మృతుడు జమ్మన్న భార్య పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై కే రవి తెలిపారు.. సమాచారం అందుకున్న ఇటిక్యాల పోలీసులు సంఘ టన స్థలానికి చేరుకొని రోడ్డుపై ట్రాఫిక్ ఇబ్బందులు కలగ కుండా సహాయక చర్యలు చేపట్టారు.




ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

# సిపిఎస్ రద్దు చేయాలి.. పాత పెన్షన్ విధానం అమలుచేయాలి

### ధర్నాలో ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పీఆర్‌టియూ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో సీపీఎస్ అంతం, పీఆర్‌టియూ పంతం అనే నినాదంతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. పుల్లం దామోదర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాకు ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి, ఏఐఎఫ్‌టియూ సెక్రటరీ జనరల్ సీఎల్ రోజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే సీపీఎస్ రద్దు చేస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారని గుర్తు చేశారు. సీపీఎస్ రద్దు చేసే వరకు పీఆర్‌టియూ పోరాటం ఆగదని, ప్రభుత్వం తక్షణమే సీపీఎస్‌పై స్పందించాలని కోరారు. పీఆర్‌టియూ ఏ రాజకీయ పార్టీ వైపు చూడదని, రాజకీయ పార్టీలే పీఆర్‌టియూ వైపు చూస్తాయని స్పష్టం చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసే అవకాశం కాంగ్రెస్ పార్టీకి వచ్చిందని, సీపీఎస్‌ను రద్దు చేస్తే, రేవంత్‌రెడ్డి ఉద్యోగ ఉపాధ్యాయుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతాడని, లేదంటే సీపీఎస్‌ను రద్దు చేసే ప్రభుత్వం ఈసారి అధికారంలోకి వస్తుందని హెచ్చరించారు. పీఆర్‌టియూ ధర్నాకు దిగితే ఎలా ఉంటుందో ప్రభుత్వానికి చూపించటానికే ఈ ధర్నా ఏర్పాటుచేశామని, ఇది కేవలం ప్రాక్టీస్ మ్యాచ్ మాత్రమేనని, ఫైనల్ మ్యాచ్ కాదని అన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గుండు లక్ష్మణ్, వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, కరీంనగర్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా ఇనుగుర్తి ప్రధానకార్యదర్శి పెరుమండల్ల రమేష్ మరియు 33 జిల్లాల అధ్యక్షకార్యదర్శులు, జేఏసీ బాధ్యులు నల్ల దుస్తులతో నిరసన తెలిపారు.

# విద్యుదాఘాతానికి గురై ఒకరి మృతి

**హైదరాబాద్ (దుండిగల్), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** కూలీ పనులు చేస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురై ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా, మల్యాల గ్రామానికి చెందిన గోపి(34) దంపతులు జీవనోపాధి కోసం నగరానికి వలన వచ్చి నాగోల్‌లో నివాసం ఉంటున్నారు. రోజువారి కూలీ పనులు చేసుకుంటూ ఉపాధి పొందు తున్నారు. దుండిగల్ పురపాలిక పరిధిలో భూగర్భ డ్రైనేజీ పనులకు గోపి కూలీగా వచ్చాడు. సోమవారం పైపులైన్ కోసం తవ్వుతుండగా భూగర్భంలో ఉన్న విద్యుత్ వైర్లకు పనిముట్లు తగిలి విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

# మహిళా సంఘాలకే చేపపిల్లల పెంపకం బాధ్యత



### మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్‌మోడల్

### మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీలో డిప్యూటీసిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణాను రోల్‌మోడల్‌గా నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ప్రజాభవన్‌లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణా రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122కోట్ల రూపాయలు విడుదల చేసామని డిప్యూటీ ముఖ్యమంత్రి తెలియజేసారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగి స్తున్నామని, ప్రభుత్వం ఆమేరకు కార్యాచరణ రూపొందిస్తుందని ఆయన తెలిపారు.మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారితో సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయించి ప్రభు త్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకేర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు.హైదరాబాద్ మహా నగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచన లో ప్రభుత్వం ఉందన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందజేస్తున్నా మన్నారు.ప్రతి సంవత్సరం 20వేల కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ రూ 21,600లు కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.హైటెక్ సిటీ పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్స హిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.అన్ని జిల్లాల్లో ద్వాక్రా బజార్లో ఏర్పాటు ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిల దొక్కుకుని ప్రపంచంతో పోటీ పడాలని అన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జీడీపీ పెరుగుదలకు దోహద పడుతుం దన్న నమ్మకంతో ఉన్నామన్నారు. పది సంవత్సరాలు పాలించిన పాలకులు స్వయం సహాయక సంఘాల సభ్యులను గాలికి వదిలి వేసార న్నారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టగానే మహిళలను, స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థ కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకం అభివృద్ధే లక్ష్యం

### వచ్చే ఐదేళ్లలో రూ.15వేల కోట్ల పెట్టుబడులు

### మంత్రి జూపల్లి కృష్ణారావు



సోమవారం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయి దృష్టి ఆకర్షించాలనేది ప్రభుత్వ లక్ష్యమని పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వచ్చే ఐదేళ్లలో రూ. 15వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. సోమవారం ప్రజా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్కతో కలిసి ఆయన మాట్లాడారు. దేశంలోనే తెలంగాణను అత్యంత ఇష్టపడే గమ్యస్థానంగా మార్చడమే ప్రధాన లక్ష్యమన్నారు.కనీసం మూడేళ్లలో మూడు లక్షల మందికి అదనంగా ఉపాధికల్పిస్తామని, దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల్ని దేశంలో ఐదు స్థానాల్లో ఒకటిగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా మన పండుగల విశిష్టత, సంస్కృతి అంతర్జాతీయంగా ప్రతిభింబించేవిధంగా ప్రత్యేక కార్యాచరణలతో ముందుకెళ్తున్నాం. రాష్ట్ర ఆదాయంలో 10 శాతం, అంతకంటే ఎక్కువ టూరిజం నుంచి వచ్చేవిధంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా బ్రెజిల్‌లో ఏటా ఘనంగా నిర్వహించే రియో కార్నివాల్ తరహా కార్యక్రమాలను రాష్ట్రంలో చేపట్టనున్నామని వివరించారు. ప్రకృతిని గొప్పగా ఆరాధించే ఉత్సవం బతుకమ్మ అని, అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన పండుగను పెద్దఎత్తున కార్య క్రమాల కోసం ప్రణాళికలు రూపొందించా మన్నారు. 9 రోజుల పాటు 9 వేడుకలు వైభవంగా కొన సాగుతాయి. సెప్టెంబరు 21 నుంచి సెప్టెంబరు 30 వరకు ఉత్సాహలు ఆధ్యాత్మికతతో సందడి నెలకొననుంది.సెప్టెంబరు 21న వరంగల్‌లోని వేయి స్తంభాల గుడి వద్ద ప్రారంభమవుతుంది. 22 నుండి 24 వరకు, ప్రతి రోజు 34 జిల్లాల్లోని ముఖ్య ఆలయాలు, పర్యాటక, సాంస్క ృతిక ప్రదేశాల్లో వేడుకలకు ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజధాని హైదరాబాద్‌లోట్యాంక్ బండ్‌పై 27న బతుకమ్మ కార్నివల్ ఉండగా 28న ఎల్‌బి.స్టేడియంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రయత్నం, 10,000 కంటే ఎక్కువ మంది మహిళలతో గరిష్ట సమూహం, 29న పీపుల్స్ ప్లాజాలో ఉత్తమ బతుకమ్మ పోటీ కార్యక్రమం, సెప్టెంబరు 29న ఐటి రంగం ఉద్యోగులు ఆర్‌డబ్ల్యూఏల పోటిలు,30న ట్యాంక్ బండ్ వద్ద గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్, ఫ్లోరల్ హోళి ఉంటాయన్నారు. అదేవిధంగా 28న బతుకమ్మ సైకిల్ రైడ్, 29నమహిళల బైకర్స్ రైడ్, 30న వింటేజ్ కార్ ర్యాలీతో పాటు నాలుగు రోజులు మాధాపూర్‌లో స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో బతు కమ్మ థీమ్‌తో ఆర్ట్ క్యాంప్ నిర్వహిస్తామని చెప్పా రు. ఇక పీపుల్స్ ప్లాజాలో మహిళల స్వయం సహాయక సంఘాలతో కార్యక్రమం, బతుకమ్మ ఆకారంలో అలంకరించిన ఫ్లోట్స్ ఉంటా యని కృష్ణారావు వివరించారు. వెల్‌కమ్ డ్యాన్సులు ఢిల్లీ, ముంబై నుండి హైదరాబాద్‌కు వచ్చే అన్ని విమానాలలో ప్రదర్శిస్తారని పేర్కొన్నారు.

# చెరువులో పడిన వినాయక నిమజ్జన ఆటోట్రాలీ

### తండ్రీకొడుకుల దుర్మరణం



క్రేన్ సహాయంతో చెరువులో నుండి ఆటోట్రాలీని బయటకు తీస్తున్న ఎన్‌డిఆర్ఎఫ్ బృందం. ఇన్‌సెట్- శ్రీనివాస్, జాన్‌వెస్లీ(ఫైల్)

**హైదరాబాద్ (దుండిగల్), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** గణపతి నిమజ్జనం కోసం వెళ్ళిన ఓ ఆటోట్రాలీ చెరువులో పడిపోయింది. ఈప్రమాదంలో ఆటోలో ఉన్న తండ్రి,కొడుకులు దుర్మరణం పాలైయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..దుండిగల్ పురపాలిక సంఘం, దుండిగల్ గ్రామానికి చెందిన డొక్క శ్రీనివాస్(34) సోనీ దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. దంపతులు ఇరువురు వారంతపు సంతలలో కూరగాయాలు విక్రయించుకూంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన గణపతి నిమజ్జనం చేసేందుకు అదివారం సాయంత్రం శ్రీనివాస్ తన ఆటోట్రాలీతో కిరాయికి వెళ్ళాడు. తండ్రితో పాటు అతని పెద్ద కుమారుడు జాన్‌వెస్లీ(7) వెంట వెళ్ళాడు. చెరువు నిమజ్జన కేంద్రం వద్ద గణపతిని దింపగా ఆటోట్రాలీని తిప్పుకొని వచ్చేందుకు శ్రీనివాస్ ముందుకు వెళ్ళి తిరిగి రాలేదు. అయితే నిమజ్జనం అనంతరం కాలనీవాసులు కాల్ చేస్తే శ్రీనివాస్ స్విచ్ఛ్ రావడంతో పాటు ఆటోట్రాలీ కనిపించలేదు. ఇంటికి వచ్చి చూడగా అక్కడ లేకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు చెరువు పరిసర ప్రాంతాలు, కాలనీలో వెతికిన ఫలితం లేకపోవడంతో పోలీసులు ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఉదయం పోలీసులు చెరువు కట్టపై పరిశీలించగా నిమజ్జన కేంద్రం నుండి సుమారు 50మీటర్ల దూరంలో కట్ట పక్కన చెట్ల కొమ్మలు విరిగిపోయి ఉండడాన్ని గమనించారు. అనుమానంతో డిఆర్ఎఫ్ బృందాలను రప్పించి గాలింపు చర్యలు చేపట్టారు. సుమారు మూడు గంటల శ్రమించి ఆటోట్రా లీని కనిపెట్టి వెలికి తీశారు. తండ్రి కొడు కులు ఇరువురు ఆటో ట్రాలీలో విగత జీవులుగా ఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం వైద్యశాలకు తరలించారు. కాగా ఆటోట్రాలీ చెరువు లో నుండి బయటకు తీయగానే మృతుల కుటుంబసభ్యులు చేసిన రోదనలు స్థానికులను సైతం కంటతడి పెట్టిం చాయి. పోలీసులు కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

**అధికారుల నిర్లక్ష్యమే?**

దుండిగల్ పెద్ద చెరువు కట్ట అడగడుగునా ప్రమాదకరంగానే ఉంది. చెరువు వద్ద నిమజ్జన కేంద్ర ఏర్పాటు చేసిన అధికారులు సరియైన ఏర్పాట్లు గాని, పర్యవేక్షణ గాని లేదని పలువురు ఆరోపించారు. రాత్రి వేళలో తగిన సిబ్బందిని సైతం ఏర్పాటు చేయకలేపోయారన్నారు. చెరువు కట్ట ప్రమాదకరంగా ఉన్నప్పుడు అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. హెచ్చరిక బోర్డులు, భారీకేడ్ల వంటివి ఏర్పాటు చేయకపోవడంపై స్థానికులు మండపడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యవైఖరి వలనే తండ్రికొడుకులు మృత్యువాత గురైయ్యారనే విమర్శలు వెలువడ్డాయి.

# సిఎం చంద్రబాబు 30 ఏళ్ల పాలనా అభివృద్ధి ప్రయాణం

### -పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా సంబరాలు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 1:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల అభివృద్ధి ప్రయాణాన్ని కొనియాడుతూ మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ "తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నేటి రోజు ఒక శుభదినం, సంతోషకరమైన సందర్భం. నేటి నుంచి కచ్చితంగా ముప్పై సంవత్సరాల క్రితం, 1995 సెప్టెంబర్ 1వ తేదీన, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తొలిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాదులోని రాజ్‌భవన్‌లో 45 ఏళ్ల పిన్న



వయసులోనే ఆయన ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించడం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. ఆనాటి విపత్కర పరిస్థితుల్లో స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి నాయకత్వంలో పార్టీ ఎదుర్కొన్న ఇబ్బందులను గమనించి, పార్టీ గౌరవాన్ని కాపాడేందుకు నారా చంద్రబాబు నాయుడ ముందుకు వచ్చారన్నారు.ఆయన ముఖ్యమంత్రి పదవిని చేపట్టడం వెన్నుపోటు కాదని, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడిన చారిత్రక నిర్ణయం. ఇప్పటివరకు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఘనత దేశంలో అరుదుగా దక్కిన గౌరవం అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తుగా ప్రపంచ స్థాయి శంషాబాద్ విమానాశ్రయ నిర్మాణం, అమరావతి రాజధాని నిర్మాణ ప్రయత్నాలు, పేదల సంక్షేమానికి చేపట్టిన పథకాలే నిదర్శనం. స్వర్గీయ ఎన్టీఆర్ గారు రూ.2ల బియ్యంతో పేదవాడికి న్యాయం చేసినట్లే, నేడు చంద్రబాబు నాయుడు గారు పేదరిక నిర్మూలన, ఆర్థిక పరిపుష్టి లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నారు. ముప్పై సంవత్సరాల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన ఆ రోజును గుర్తుచేసుకుంటూ ఈరోజు మనందరం గర్వపడాలి" అని వారు అభిప్రాయపడ్డారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు దేశ ఆర్థిక దిశనే మార్చేశారు అనడం అతిశయోక్తి కాదు. కంప్యూటర్ యుగానికి శ్రీకారం చుట్టి, ఐటీ విప్లవానికి నాంది పలికారన్నారు. మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, కెడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టం రఘురామ్, ఏపీ బ్రహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ , ఏపీ లీడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు, మాజీ ఎమ్మెల్యే భూమ బ్రహ్మానంద రెడ్డి, రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ ఛైర్మన్లు నాగుల్ మీరా, నీలాయపాలెం విజయ్ కుమార్, బుచ్చి రాంప్రసాద్, పినిపే ఈశ్వర్, గొట్టుముక్కల రఘురామ్ రాజు, దూండి రాకేష్, గోనుగుండ్ల కోటేశ్వరరావు, నీలాయపాలెం విజయ్ కుమార్, పార్టీ నాయకులు బొద్దులూరి వెంకటేశ్వరరావు, ఏవి రమణ, ఎంఎస్ బేగ్, చిట్టిబాబు, సుఖవాసి శ్రీనివాసరావు, సప్పిడి రాజశేఖర్, బండారు వంశీకృష్ణ, హనుమంతరావు, వల్లూరి కిరణ్, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర బాబు పాల్గొన్నారు

### బిసిలకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో..

# ప్రభుత్వం నాటకాలు ఆడుతోంది

### రైతులు, విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదు

### బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నాటకాలడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డా.దాసోజు శ్రావణ్ అన్నారు. సోమవారం తెలంగాణ శాసన మండలి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజల సంఖ్యను సరిగ్గా అంచనా వేయడానికి కూడా సామర్థ్యం లేదని పేర్కొన్నారు. బీసీ ప్రజల భావోద్వేగాలను దృష్టిలో ఉంచకపోవడం, రాష్ట్రపతి వద్ద బిల్ ఉన్నప్పటికీ జంతర్మంతర్ వద్ద ధర్నాలు, ఆర్డినెన్సు ద్వారా నాటకాలు సృష్టిస్తున్నారనీ తెలిపారు. బీసీ బిల్లుకు పార్టీ తరఫున మద్దతు ఇవ్వగా, బీసీ ఆర్డినెన్సుకు కూడా మద్దతు ఇచ్చారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాజ్యాంగాన్ని గౌరవించడం అసంపూర్ణం అని స్పష్టం చేశారు. కేబినెట్ మంత్రులు సరైన పద్ధతులు పాటించడం లేదని ఆయన మండిపడ్డారు. బుసాని వెంకటేశ్వర్ రావు సర్వేలో 160 కోట్లు వ్యయం చేయబడినప్పటికీ తప్పుడు సర్వే చూపించబడిందని, 2014లో కేసీఆర్ చేసిన సర్వేతో పోలిస్తే పెద్ద తేడా ఉందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల విషయంలో ఆసక్తి చూపకపోవడం, కేంద్ర మంత్రులు, ఎంపీలు ఉన్నా కూడా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణలో చీకటి వ్యవహారాలను కొనసాగిస్తున్నాయని విమర్శించారు. కేసీఆర్ సేవలను తగ్గించడానికి, తప్పుడు సర్వేలు, అసమర్థ నిర్ణయాలతో ప్రజలపై బురద జల్లుతున్నారని, రాష్ట్ర పంట ఉత్పత్తి, రైతుల సమస్యలు, గురుకుల హాస్టల్స్‌లో విద్యార్థుల భోజనం, ఆరోగ్య సమస్యలు ప్రభుత్వ నిరక్ష్యాన్లికి ప్రత్యక్ష ఉదాహరణలు అని డా. శ్రావణ్ తెలిపారు. ఈ అసమర్థత, నాటకాలు, రాజ్యాంగం పట్ల ఆసక్తి లేకపోవడం రాష్ట్రానికి, ప్రజలకు నష్టాన్ని కలిగిస్తున్నదన్నారు.

02-09pg10 12 GNT_02-09pg10.qxd 9/1/2025 10:31 PM Page 1



# టీ20లో.. డేంజర్ బ్యాటర్లు

## జాబితాలో ఇద్దరు భారత్ ప్లేయర్లు



హెన్రిచ్ క్లాసెన్



సూర్యకుమార్ యాదవ్



అభిషేక్ శర్మ

**న్యూఢిల్లీ:** టి20 అంటేనే దూకుడు, రన్స్, వికెట్స్, సెంచరీలతో ఆద్యాంతరం ఉత్కంఠభరితం. అటువంటి టి20లో ప్రమాదకర బ్యాటర్లు కూడా ఉన్నారు. ఈ జాబితా లో ఇద్దరు టీమిండియా, ఓ దక్షిణాఫ్రికా ప్లేయరు ఉన్నారు. ఈ ముగ్గురు బ్యాటర్లు టి20 క్రికెట్‌లో తమ విధ్వంసక బ్యాటింగ్‌తో ప్రపంచవ్యాప్తంగాగుర్తింపు పొందారు. వీరిలో హెన్రిచ్ క్లాసెన్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించినప్పటికీ, అతని ఆటతీరు ఇంకా ప్రశంసలు అందుకుంటోంది. అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ ఇద్దరూ ప్రస్తుతం భారత టి20 జట్టులో కీలక సభ్యులుగా కొనసాగుతున్నారు. దక్షిణాఫ్రికాకు చెందిన హెన్రిచ్ క్లాసెన్ ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్‌గా గుర్తింపు ఉంది. హెన్రిచ్ క్లాసెన్‌ను అత్యుత్తమ బ్యాటర్‌గా ఎంచుకోవడానికి ప్రధాన కారణం, అతను అరుదైన రీతిలో సిక్సర్లు కొట్టగల సామర్థం. ఇది అతన్ని ఇతర బ్యాటర్ల నుంచి ప్రత్యేకంగా నిలబెడుతుంది.

క్లాసెన్ దక్షిణాఫ్రికా తరపున, అలాగే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో తన విధ్వంసకర బ్యాటింగ్‌తో కీలక ఆటగాడిగా నిలిచాడు. క్లాసెన్ ఈ ఏడాది ప్రారంభంలో అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించినప్పటికీ, అతని దూకుడు బ్యాటింగ్ ఇప్పటికీ గుర్తింపు పొందింది. అలాగే ఎడమచేతి వాటం బ్యాటర్ అభిషేక్ శర్మ పవర్ హిట్టింగ్‌తో భారత జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అభిషేక్ ఇప్పటికే తన చిన్న టి20 కెరీర్‌లో రెండు సెంచరీలు సాధించాడు. అభిషేక్ ఇంగ్లాండ్‌పై వాంఖడేలో సాధించిన సెంచరీని కూడా రికార్డుగా ఉంది. ఐపిఎల్‌లో అతని అద్భుత ప్రదర్శన, నిలకడగా పరుగులు సాధించడం కూడా ఈ జాబితాలో చేరడానికి ప్రధాన కారణం. ఇక సూర్యకుమార్ యాదవ్ విషయానికి వస్తే భారత టి20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. సూర్య వద్ద ఉన్న అనేక రకాలైన వినూత్న షాట్‌లు, అన్ని దిశల్లోనూ బంతిని బాదగలిగే సామర్థ్యం అతన్ని ఈ జాబితాలో చేర్చడానికి దోహదపడ్డాయి. సూర్య కుమార్ టీ20 ఫార్మాట్‌లో ఇప్పటికే తన ముద్ర వేశాడు. భారత జట్టుకు ఒక కీలక సభ్యుడిగా కొనసాగుతున్నాడు.



## ఇంటర్నేషనల్ గ్రాండ్ ప్రిక్స్..
# భారత్‌కు డబుల్స్ టైటిల్స్
## వంశ్-శ్రావణి, అన్య-ఏంజెల్‌కు 2 స్వర్ణాలు

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ గ్రాండ్‌ప్రిక్స్‌లో భారత్ ప్లేయర్లు డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్నారు. పూణేలో జరిగిన 2025 ఇండియా జూనియర్ ఇంటర్నేషనల్ గ్రాండ్ ప్రిక్స్‌లో యువ భారత షట్లర్లు వంశ్ దేవ్-శ్రావణి వాలేకర్, ఆన్య బిష్ట్-ఏంజెల్ పునేరా డబుల్స్ ఈవెంట్లలో రెండు టైటిళ్లను సాధించారు. జపాన్‌కు చెందిన కజుమా కవానో అండర్19 పురుషుల సింగిల్స్, డబుల్స్‌ను గెలుచుకుని చిరస్మరణీయమైన డబుల్ కిరీటాన్ని సాధించాడు. ఆల్ ఇండియా మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో, అన్‌సీడెడ్ ద్వయం వంశ్ దేవ్-శ్రావణి వాలేకర్ 21-12, 21-13 తేడాతో రెండవ సీడ్ సి లాల్రామ్‌సంగా-తారిణి సూరిని ఓడించి కేవలం 28 నిమిషాల్లోనే స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. అలాగే అండర్19 మహిళల డబుల్స్‌లో, మరో అన్‌సీడెడ్ భారత జంట, అన్య బిష్ట్-ఏంజెల్ పునేరా, జపాన్‌కు చెందిన ఐదవ సీడ్ అయోయ్ బన్నో-యుజు ఉనోలపై తలపడింది. తొలి గేమ్‌ను 21-23 తేడాతో కోల్పోయిన తర్వాత, భారత ద్వయం 21-12 తేడాతో ఆధిపత్య విజయంతో పుంజుకుంది. ఆ తర్వాత 70 నిమిషాల పాటు జరిగిన ఉత్కంఠభరితమైన పోరాటంలో 21-17 తేడాతో స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. జపనీస్‌తో జరిగిన ఫైనల్‌లో తొమ్మిదో సీడ్ కజుమా కవానో 23-21, 18-21, 25-23 తేడాతో రెండో సీడ్ హ్యుగా టకానోను ఓడించింది. అలాగే యుజునో వటనాబే 16-21, 21-13, 21-17 తేడాతో పదో సీడ్ యురికా నాగపుచిని ఓడించి అండర్ 19 మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. దీంతో భారత్ రెండు బంగారు పతకాలు, ఒక రజతం మరియు నాలుగు కాంస్య పతకాలతో ముగించింది.

## ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో..
# ఓడిన సాత్విక్, చిరాగ్ జోడీ



**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్ షిప్ 2025లో భారత స్టార్ బ్యాడ్మింటన్ జోడీ సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టికి నిరాశ ఎదురైంది. సెమీఫైనల్ మ్యాచ్‌లో ఈ భారత జోడీ చైనాకు చెందిన చెన్ బో యాంగ్, లియూ యీ జోడీ చేతిలో ఓడిపోయింది. దీంతో ఫైనల్‌కు ప్రవేశించే అవకాశం కోల్పోయి కాంస్య పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఫ్రాన్స్‌లో ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్ మొదటి రెండు గేమ్స్‌లో భారత జోడీ అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. తొలి గేమ్‌లో సాత్విక్-చిరాగ్ 9-3 ఆధిక్యాన్ని సాధించారు. అయితే ఆ తర్వాత చైనా జోడీ పుంజుకుని 21-19తో తొలి గేమ్‌ను గెలుచుకుంది. రెండో గేమ్‌లో భారత జోడీ మళ్లీ తమ పట్టు నిలుపుకుని 21-18తో గెలిచి మ్యాచ్‌ను సమం చేసింది. మూడో, చివరి గేమ్‌లో చైనా జోడీ మరోసారి తమ ఆటను మెరుగుపరుచుకుని 21-12తో భారత జంటను ఓడించి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. ఈ ఓటమితో ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో భారత బృందం ప్రయాణం ముగిసింది. గతంలో ఈ భారత జోడీ ఇండోనేషియా, సింగపూర్, చైనా ఓపెన్ టోర్నమెంట్‌లలో క్వార్టర్ ఫైనల్స్ వరకు చేరుకుంది. సాత్విక్‌చిరాగ్ జోడీకి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఇది రెండో కాంస్య పతకం. గతంలో 2022లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కూడా ఈ జోడీ కాంస్య పతకాన్ని గెలుచుకుంది.





## ఫిడే ర్యాంకింగ్స్‌లో..
# వరల్డ్ నంబర్ 1గా కార్ల్‌సన్
## అత్యున్నత స్థాయికి ప్రజ్ఞానంద

**న్యూఢిల్లీ:** ఫిడే ర్యాంకింగ్స్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద తనకెరీర్‌లో అత్యున్నత స్థాయికి చేరుకున్నాడు. అత్యున్నత ర్యాంక్ పొందిన భారతీయ మహిళ కోనేరు హంపి, ఆమె ప్రపంచంలో 6వ స్థానంలో ఉంది. ఇక కార్ల్‌సెన్ ప్రపంచ నంబర్ 1 స్థానంలో కొనసాగుతున్నాడు. అతని తర్వాత అమెరికన్ గ్రాండ్‌మాస్టర్లు హికారు నకమురా మరియు ఫాబియానో కరువానా వరుసగా 2 మరియు 3 స్థానాల్లో ఉన్నారు. క్లాసికల్ రేటింగ్ అప్‌డేట్‌లో ఆర్ ప్రజ్ఞానంద కెరీర్‌లో అత్యధికంగా 2785ఎ లో స్కోరు సాధించాడు. దీంతో మొత్తం మీద అతన్ని 4వ స్థానంలో చేరుకున్నాడు. అంతేకాకుండా భారతదేశంలో అత్యధిక రేటింగ్ పొందిన క్లాసికల్ ఆటగాడిగా నిలిచాడు. ఆగస్టులో సింక్‌ఫీల్డ్ కప్‌లో ప్రజ్ఞానంద రెండవ స్థానంలో నిలిచాడు. ఇది అతనికి ఆరు రేటింగ్ పాయింట్లను సంపాదించిపెట్టింది. ఇక భారతదేశపు ఇతర అగ్రశ్రేణి క్లాసికల్ ఆటగాళ్లలో అర్జున్ ఎరిగైసి 5వ స్థానంలో (2771 ఎలో) మరియు ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ డి గుకేష్ 6వ స్థానంలో (2767 ఎలో) ఉన్నారు. గ్లోబల్ టాప్ 10లో చోటు దక్కించుకున్న ప్రముఖ ఆటగాడు జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్. అతను చెన్నై గ్రాండ్ మాస్టర్స్ 2025లో ఆధిపత్య ప్రదర్శన తర్వాత 21 రేటింగ్ పాయింట్లు సాధించి ఎలైట్ బ్రాకెట్‌లోకి దూసుకెళ్లాడు.

## వరల్డ్ టేబుల్ టెన్నిస్‌లో.. రన్నరప్‌గా హర్మీత్



**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబల్ టెన్నిస్ ఫీడర్ 2025 ఒలోమోక్‌లో భారత్ ఆటగాడు హర్మీత్ దేశాయ్ పురుషుల సింగిల్స్‌లో రన్నరప్‌గా నిలిచాడు. చెక్ రిపబ్లిక్‌లోని ఒలోమాక్‌లో జరిగిన ఈ పోటీలో మూడో సీడ్ దేశాయ్, 38 నిమిషాల పాటు జరిగిన టైటిల్ పోరులో ఇరాన్‌కు చెందిన నోషాద్ అలామియన్‌తో జరిగిన హోరాహోరీ పోరులో 9-11, 11-6, 8-11, 11-9, 8-11 తేడాతో ఓడిపోయాడు. ఏడో సీడ్ చేతిలో భారత ఆటగాడు ఓటమి పాలయ్యాడు. చివరికి నిర్ణయాత్మక ఆట అంతా క్యాచ్‌అప్ ఆడాల్సి రావడంతో అతను కుప్పకూలిపోయాడు. పురుషుల సింగిల్స్ ఫైనల్‌కు చేరుకోవడానికి దేశాయ్ అంతకుముందు జపాన్‌కు చెందిన సోటా నోడాను వరుస గేమ్‌లలో 3-0 తేడాతో ఓడించాడు. టోర్నమెంట్‌లో తన ప్రచారాన్ని మొదటి రౌండ్‌లో ఇమాన్యుయేల్ ఒటల్వారోపై 3-0 తేడాతో ప్రారంభించాడు. ఆ తర్వాత దేశాయ్ రెండో రౌండ్‌లో జాకుబ్ జెలింకాను 2-3 తేడాతో ఓడించి, జపాన్‌కు చెందిన ర్యుసేయ్ కవాకమిపై 3-1 తేడాతో విజయం సాధించాడు. ఆ తర్వాత అతను సెమీస్‌లో నోడాను ఓడించే ముందు క్వార్టర్ ఫైనల్స్‌లో లారెన్స్ డెవోస్‌ను 3-1 తేడాతో ఓడించాడు.

# రూ.1.05 లక్షలకు చేరిన తులం బంగారం!

**ముంబయి,సెప్టెంబరు 1:** బంగారం ధరలు, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా భారత్‌లో రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. ఎంసీఎక్స్‌లో బంగారం ధర పాత రికార్డులన్నీ బద్దలు కొడుతూ సరికొత్త రికార్డులను నెలకొల్పింది. సోమవారం పసిడి, వెండి ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ ప్రకారం.. సోమవారం బంగారం రూ.2,404 పెరిగి తులం ధర రూ.1,04,792కి చేరుకుంది. మరోవైపు, వెండి ధర రూ.5,678 పెరిగి కిలోకు రూ.1,23,250కి పెరిగింది. సోమవారం బంగారం, వెండి ధరలు పెరగడానికి కారణం యూఎస్ డాలర్ బలహీనపడడం, సెప్టెంబర్‌లో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు తగ్గించే అంచనాలు, ట్రంప్ సుంకాలకు సంబంధించిన అనిశ్చితి నేపథ్యంలో బంగారం ధరలు పెరిగినట్లు తెలుస్తోంది. యూఎస్ సుంకాల కారణంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బంగారానికి దన్నుగా నిలుస్తున్నాయని ఈ క్రమంలో డిమాండ్ పెరుగుతోందని నిపుణులు అంచనా. ఈ ఏడాది బంగారం తులానికి రూ.1.08లక్షల వరకు పెరిగే అవకాశం ఉందని, వెండి ధర కూడా కిలోకు రూ.1.30లక్షలు చేరుకునే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఒకటో తేదీ నుంచి ఇప్పటి వరకు 24 క్యారెట్ల బంగారం ధర రూ.76,162 నుంచి రూ.1,04,792కి పెరిగింది. ఈ సమయంలో మొత్తం బంగారం ధర రూ.28,360 వరకు పెరిగింది. అదే సమయంలో వెండి కిలోకు రూ.86,017 నుంచి రూ.1,23,250కి చేరుకుంది. ఏకంగా రూ.37,233 ధర పెరిగింది. గతేడాది బంగారం రూ.12,810 పెరగడం విశేషం. ప్రస్తుతం ఢిల్లీలో 24 క్యారెట్ల తులం పసిడి ధర రూ.1,06,030 ఉండగా 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.97,200 గా ఉన్నది. ఇక ముంబయి నగరంలో 24 క్యారెట్ల పుత్తడి రూ.1,05,880 ఉండగా 22 క్యారెట్ల బంగారం ధర రూ.97,050 వద్ద ట్రేడవుతుంది. కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,05,880 ఉండగా 22 క్యారెట్ల పసిడి ధర రూ.97,050 వద్ద కొనసాగుతుంది.



వాస్తవానికి గతవారంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఫెడరల్ అప్పీల్స్ కోర్టులో ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. ట్రంప్ వాణిజ్య భాగస్వామ్య దేశాలపై విధించిన సుంకాలను కోర్టు తప్పుపట్టింది. ట్రంప్ అధ్యక్ష అధికారులను దుర్వినియోగం చేశారని కోర్టు పేర్కొంది. అయితే, సుప్రీంకోర్టులో అప్పీల్ చేసేందుకు కోర్టు అక్టోబర్ 14 వరకు అవకాశం ఇచ్చింది. ఆ క్రమంలో డాలర్ బలహీనపడింది. పెట్టుబడి దారులు బంగారం కొనుగోళ్లపై ఆసక్తి చూపించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల ప్రణాళిక, వాణిజ్య యుద్ధం భయం కారణంగా పెట్టుబడి దారులు బంగారం సురక్షితంగా ఉంటుందని భావించి కొనుగోలు చేస్తున్నారని బులియన్ వ్యాపారులు చెబుతున్నారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి పతనం కూడా బంగారం పెరగడానికి కూడా మారడానికి ప్రధాన కారణం. మరో వైపు చైనా, రష్యా వంటి దేశాలు పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేయడంతో మార్కెట్లో బంగారం డిమాండ్ పెరిగింది. రష్యాఉక్రెయిన్ యుద్ధం ముగియకపోవడంతో అస్థిరత కారణంగా పెద్ద ఎత్తున బంగారంపై పెట్టుబడులు పెడుతున్నారు.

## రిలీజ్‌కు ముందే శాంసంగ్ ఎస్25 ఫీచర్లు లీక్!



**ముంబయి, సెప్టెంబరు 1:** ప్రముఖ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ శాంసంగ్ తన ఫ్లాగ్‌షిప్ ఎస్ సిరీస్‌లో గెలాక్సీ ఎస్25 ఫ్యాన్ ఎడిషన్ (ఎఫ్ఇ) 5జీ స్మార్ట్‌ఫోన్ ఫీచర్లు విడుదలకుముందే లీక్ అయ్యాయి. ఈనెల 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్న ఫోన్‌తో పాటు గెలాక్సీ ట్యాబ్ ఎస్11 సిరీస్‌కూడా విడుదల చేస్తోంది. ఫ్లాగ్‌షిప్ ఫీచర్లతో, కాస్త తక్కువ ధరలో ఈ ఫోన్ మార్కెట్లోకి రానుండటంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. భారత మార్కెట్లో శాంసంగ్ గెలాక్సీ ఎస్25 ఎఫ్ఇ ధర సుమారు రూ. 60,000 లోపు ఉండవచ్చని టెక్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. లాంచింగ్‌కు ముందే ఈ ఫోన్ ఫీచర్లు లీకయ్యాయి. ప్రధాన స్పెసిఫికేషన్ల లీకుల ప్రకారం ఈ స్మార్ట్‌ఫోన్‌లో శక్తిమంతమైన ఎక్సినోస్ 2400 చిప్‌సెట్‌ను ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. ఇదే ప్రాసెసర్‌ను గెలాక్సీ ఎస్24, ఎస్24 ప్లస్ మోడళ్లలో కూడా వాడారు. 12జీబీ వరకు ర్యామ్, 256జీబీ ఇంటర్నల్ స్టోరేజ్‌తో ఈ ఫోన్ రానుంది. ఇందులో 120హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌తో కూడిన 6.7 అంగుళాల ఫుల్ హెచ్‌డి ప్లస్ అమోలెడ్ డిస్‌ప్లే ఉంటుందని సమాచారం.

## బెంగళూరులో ఐఫోన్ మూడో స్టోర్!

**బెంగళూరు, సెప్టెంబరు 1:** యాపిల్ కంపెనీ ఇప్పుడు సౌత్ ఇండియాలో తన మొదటి స్టోర్‌ని ఓపెన్ చేయనుంది. బెంగళూరులోని ఫీనిక్స్ మాల్ ఆఫ్ ఏసియాలో యాపిల్ హెబ్బల్ స్టోర్ మంగళవారం ప్రారంభిస్తోంది. భారతదేశంలో యాపిల్‌కి ఇది మూడో ఆఫీషియల్ స్టోర్. ముంబైలోని యాపిల్ , ఢిల్లీలోని యాపిల్ సాకేత్ తర్వాత ఇప్పుడు సౌత్ ఇండియాలోని బెంగళూరుకు వచ్చింది. త్వరలో పూణేలో యాపిల్ కోరెగావ్ పార్క్ ప్రాంతంలో నాలుగో స్టోర్ ఓపెన్ కానుంది. యాపిల్ హెబ్బల్ స్టోర్ బెంగళూరులోని ఫీనిక్స్ మాల్ ఆఫ్ ఏసియాలో ఫస్ట్ ఫ్లోర్‌లో ఉంది. మీరు మాల్ లోపలికి వెళ్లిన తర్వాత కుడి వైపు ఎస్కలేటర్ కనిపిస్తుంది. దాన్ని ఎక్కి ఫస్ట్ ఫ్లోర్‌కి వెళితే యాపిల్ హెబ్బల్ స్టోర్ కనిపిస్తుంది. బెంగళూరు ఇన్నోవేషన్ స్పిరిట్‌ని సెలబ్రేట్ చేసే వేదికగా యాపిల్ దీన్ని రూపొందించింది. ఈ స్టోర్‌లో 15 రాష్ట్రాల నుంచి వచ్చిన 70 మంది టీమ్ మెంబర్స్ మీకు బెస్ట్ షాపింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వడానికి రెడీగా ఉన్నారు. మీరు ఏ ప్రొడక్ట్ గురించి అడిగినా, సరైన సలహాలు, సపోర్ట్ అందిస్తారు. యాపిల్ హెబ్బల్ స్టోర్ పూర్తిగా రిన్యూవబుల్ ఎనర్జీతో నడుస్తుంది. ఇది ఎన్విరాన్‌మెంట్ ఫ్రెండ్లీ స్టోర్. ఫోటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, కోడింగ్ లాంటి టాపిక్స్‌పై ఈ సెషన్స్ ఉంటాయి. స్మాల్ బిజినెస్ ఓనర్స్ కోసం బిజినెస్ ప్రోస్ టీమ్ రెడీగా ఉంది. డివైస్ సపోర్ట్, టూల్స్, గైడెన్స్‌తో మీ బిజినెస్‌ని బూస్ట్ చేసుకోవచ్చు. ఐఫోన్ 16 సిరీస్, ఐఫోన్ 15, యాపిల్ వాచ్, ఎయిర్ పాడ్స్, మ్యాక్‌లు, ఐప్యాడ్‌లు, యాపిల్ పెన్సిల్, హోమ్‌పాడ్ లాంటి యాపిల్ డివైస్‌లు, యాక్సెసరీస్ ఇక్కడ అందు బాటులో ఉన్నాయి.

వాణిజ్యం

# జిఎస్‌టి వసూళ్లు రూ.1.86 లక్షలకోట్లు





**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా ఉందనడానికి సంకేతంగా వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లు మరోసారి రికార్డు స్థాయిలో నమోద య్యాయి. ఆగస్టు నెలలో జిఎస్‌టి ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ. 1.86 లక్షల కోట్లు సమకూరినట్లు కేంద్ర ప్రభుత్వం సోమవారం గణాంకాలు విడుదల చేసింది. గత ఏడాదితో పోలిస్తే ఇది 6.5 శాతం అధికం. వరుసగా ఎనిమిదో నెల జిఎస్‌టి వసూళ్లు రూ. 1.8 లక్షల కోట్ల మార్కును దాటడం దేశంలో పెరుగుతున్న ఆర్థిక కార్యకలాపాలకు అద్దం పడుతోంది. ఆగస్టు నెలలో దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన ఆదాయం 9.6 శాతం పెరిగి రూ. 1.37 లక్షల కోట్లకు చేరింది. అయితే, దిగుమతులపై పన్ను 1.2 శాతం తగ్గి రూ. 49,354 కోట్లుగా నమోదైంది. రీఫండ్స్ మినహాయించిన తర్వాత నికర జిఎస్‌టి ఆదాయం రూ. 1.67 లక్షల కోట్లుగా ఉందని, ఇది గత ఏడాదితో పోలిస్తే 10.7 శాతం వృద్ధిని సూచిస్తోందని ప్రభుత్వం తెలిపింది.

ఈ సానుకూల పరిణామాల నేపథ్యంలో జిఎస్‌టి మండలి త్వరలో సమావేశం కానుంది. ఈ సమావేశంలో పన్నుల హేతుబద్ధీకరణపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. చాలా వస్తువులపై 5 శాతం, 18 శాతం చొప్పున రెండు శ్లాబులను ప్రవేశపెట్టడం, సిగరెట్లు, పొగాకు, చక్కెర పానీయాల వంటి 'సిన్ గూడ్స్'పై 40 శాతం ప్రత్యేక పన్ను విధించడం వంటి ప్రతిపాదనలపై చర్చించనున్నారు. ఇదే సమయంలో, ప్రముఖ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ భారత ఆర్థిక వ్యవస్థపై తన అంచనాలను మరింత మెరుగు పరిచింది. ఏప్రిల్‌జూన్ త్రైమాసికంలో దేశ జిఎస్‌టి 7.8 శాతం వృద్ధిని నమోదు చేయడంతో, 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను భారత వృద్ధి రేటు అంచనాను గతంలోని 6.2 శాతం నుంచి 6.7 శాతానికి పెంచుతున్నట్లు తన నివేదికలో పేర్కొంది. రాబోయే పండుగల సీజన్, జిఎస్‌టి పన్నుల్లో కోతల అంచనాలు దేశీయ డిమాండ్‌కు ఊతమిస్తాయని, ఇది ఎగుమతుల్లో తగ్గుదలను భర్తీ చేస్తుందని మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది. జిఎస్‌టి రేట్ల తగ్గింపు వల్ల వృద్ధి రేటుకు సుమారు 50 బేసిస్ పాయింట్ల (0.5%) మేర ప్రయోజనం చేకూరుతుందని అంచనా వేసింది.

# రూ2వేల కోట్లు దాటిన యుపిఐ లావాదేవీలు!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** భారతదేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ అంటే యూపీఐ చారిత్రక మైలురాయిని అధిగమించింది. చరిత్రలో తొలిసారిగా ఒకే నెలలో 20 బిలియన్ల అంటే భారతీయ కరెన్సీలో రూ.2 వేల కోట్లు లావాదేవీల మార్కును దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ఆగస్టు నెలకు సంబంధించిన గణాంకాలను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) సోమవారం విడుదల చేసింది. ఎన్‌పిసిఐ గణాంకాల ప్రకారం, ఆగస్టులో మొత్తం 20.01 బిలియన్ల యూపీఐ లావాదేవీలు జరిగాయి. జులై నెలలో నమోదైన 19.47 బిలియన్ల లావాదేవీలతో పోలిస్తే ఇది 2.8 శాతం అధికం. వార్షిక ప్రాతిపదికన చూస్తే ఈ వృద్ధి 34 శాతంగా ఉంది. ఇక లావాదేవీల విలువ పరంగా ఆగస్టులో రూ. 24.85 లక్షల కోట్లు నమోదైంది. గత ఏడాదితో పోలిస్తే ఇది 24 శాతం పెరుగుదల కావడం విశేషం. సగటున రోజుకు 645 మిలియన్ల లావాదేవీలు జరిగాయని ఎన్‌పిసిఐ తెలిపింది. గత కొన్ని నెలలుగా యూపీఐ లావాదేవీలు స్థిరంగా పెరుగుతున్నాయి. ఈ ఏడాది జూన్‌లో 18.40 బిలియన్ల లావాదేవీలు వాటి విలువ రూ. 24.04 లక్షల కోట్లు నమోదు కాగా, జులైలో అది 19.47 బిలియన్లకు అంటే వాటి విలువ రూ. 25.08 లక్షల కోట్లకు చేరింది. ఇదే ఊపును కొనసాగిస్తూ ఆగస్టు 2న ఒకే రోజు 700 మిలియన్ల లావాదేవీలతో మరో రికార్డును కూడా యూపీఐ సాధించింది. ఇటీవల ఎస్బీఐ రీసెర్చ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, డిజిటల్ చెల్లింపుల్లో మహారాష్ట్ర అగ్రస్థానంలో నిలిచింది. జులై నెలలో మొత్తం లావాదేవీల్లో మహారాష్ట్ర వాటా 9.8 శాతంగా ఉండగా, కర్ణాటక 5.5 శాతం, ఉత్తరప్రదేశ్ 5.3 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ముఖ్యంగా వినియోగదారుల నుంచి వ్యాపారులకు చేసే పీ2ఎం చెల్లింపులు గణనీయంగా పెరిగాయని ఈ నివేదిక వెల్లడించింది. 2020 జూన్ లో మొత్తం లావాదేవీల్లో వీటి వాటా కేవలం 39 శాతంగా ఉండగా, ఈ ఏడాది జులై నాటికి అది 64 శాతానికి పెరిగింది. దేశంలో చలామణిలో ఉన్న నగదు (సిఐసి) వృద్ధి కంటే యూపీఐ లావాదేవీల వృద్ధి చాలా వేగంగా ఉందని,



# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, సెప్టెంబరు 1:** నష్టాలబాటలో గతవారం మొత్తం కొనసాగిన స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాలతో మెరిసాయి. జిఎస్‌టి సంస్కరణలు, అంచనాలకు మించిన జిడిపి గణాంకాలువంటి అంశాలు మార్కెట్ సెంటిమెంట్‌కు మద్దతిచ్చాయి. దీనితో సెన్సెక్స్,నిఫ్టీసూచీలు లాభాల్లోనే ముగిసాయి. సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా లాభపడితే నిఫ్టీ 24,600కిపైగా దూసుకుపోయింది. ఉదయం 79,828.99 పాయింట్లవద్ద ప్రారంభం అయిన సెన్సెక్స్ తొలుత కొంత హెచ్చుతగ్గులకు లోనయింది. తర్వాత కీలక రంగాల షేర్లలో కొనుగోళ్లు మార్కెట్‌ను ముందుకు లాగాయి. దీనితో ఇంట్రాడేలో 80,406 పాయింట్ల గరిష్టానికి చేరిన సూచీ చివరకు 554.84 పాయింట్లు లాభపడి 80,364.49 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ 198.20 పాయింట్లు పెరిగి 24,625.05 వద్దస్తిరపడింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8శాతం జిడిపి వృద్ధినమోద యింది. షాంగై సహకార సదస్సులో ప్రధానిమోడీ పాల్గొనడం, ట్రంప్ టారిఫ్‌లు, రాజకీయ భౌగోళిక ఉద్రిక్తతల తరుణంలో ఈ పరిణామాలు ఆసక్తిగా మారాయి. ట్రంప్ ట్యారిఫ్‌లు చట్టవిరుద్ధం అంటూ అమె రికా కోర్టు ఇచ్చిన తీర్పుకూడా మార్కెట్లను ప్రభావితంచేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14